

వియత్నాం వింత
12-6-62
30 నపై



"వివాహబంధం" లో భానుమతి


Roopkala
హాస్య సంగీత కుటుంబ కథా ప్రధానమైన కళాఖండ చిత్రం!
ఎన్.టి. రామారావు
ఎస్.వి. రంగారావు
రేలంగి
రాజనాల
రమణారెడ్డి
జమున
ఎల్. విజయలక్ష్మి
గిరిజ
శాంతకుమారి
సూర్యకాంతం
హేమలత
మున్నగువారు నటించిన...
సురేష్ ప్రొడక్షన్స్...
రాముడు
భీముడు
తప్పక చూడండి
ఆంధ్ర. సీడెడ్. విజయా.. నైజాం:
దర్శకత్వం: చాణక్య.. నిర్మాత: D. రామానాయుడు.. అసోసియేట్ ప్రొడ్యూసర్: జె. సుబ్బారావు.
VIJAYA PUBLICITIES


ఆడంబరాలను విడనాడండి
దేశసంపదను వృథా కానీయకండి



చంద్ర కాంత సౌందర్య రహస్యం

'నాచర్మసౌందర్యానికి లక్స్‌యందే నాకునమ్మకం'

మనోహరమైన సినీమాతార చంద్రకాంత ఇలా అంటున్నది:
"కోమలమైన సౌందర్య సాధనలందు శుద్ధమైన, సౌమ్యమగు లక్స్‌ను మించినది నేను చూడలేదు. దాని సమృద్ధయిన నురగ మీగడ వంటిది. దాని పరిమళం నాకెంతో ప్రీతి! అతిమనోహరంగా వుండుటకు నావలెనే రోజూ లక్స్ వాడండి."



లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినీమాతారలకు సౌందర్యమునిచ్చే సబ్బు

తెలుపులోను, నాలుగు వానవెల్లి రంగులలోను వున్నది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS. 182-140 TL

నెహ్రూగారికి జోహార్లు

దైవ మొక్కటి మూగవోయిందా !
దివ్యజ్యోతి ఆరిపోయిందా !
కటకటా ! గుండె కలగుండువడి
చెల్లాచెదరాయె చిన్నాభిన్నమై.
నీ తేజః కిరణాలు మాకు
నిత్య కాంతి కలిగించెను,
శాంతిదూతవు నీవు
శాంతి దీపికను దేశాల వెలిగించినావు.
అందరి హృదయాలలో నిల్చు
ఆ చంద్రార్కము నీ కీర్తి;
నవభారతావని మహా నాయకా,
మా జోహార్లినే అందుకొనుము !

ఎం. మాధవరావ్ (తెనాలి)

* * *

భారతావని కోల్పోయెను
నవభారత నిర్మాతను
శాంతిదేవత విలపించెను
తన అనుంగు పుత్రుని నిష్క్రమణకై
భారతీయుల జీవన నౌకకు
చుక్కాని విరిగి పోయెను.
ప్రపంచ ప్రజల మన్ననలను పొందిన
జవహర్‌లాల్ నెహ్రూ !
నీదు నామము ఆచంద్రార్కము నిలుచునోహో!

ఎ. కృష్ణయ్య (తిరుపతి)

* * *

సీ. నీ వాక్కు బలముచే నిలచె హిందుస్థాను
ప్రజా బాహుళ్యంబు బలము మీర
నీచేతి వ్రాతల నిర్దయ శస్త్రంబు
పొంగె శత్రుల బలము భంగపడియె
నీ పాదమును మోపి నిలచినంతనె చాలు
కలవరపడు గుండె కలతదీరె
నీ దివ్య పాలనా నేమ తత్వంబున
భరతాంబ హృదయంబు పరవశించ
యేలితివి మమ్ము జవహరు నెహ్రూ చాచ !
నేల వీడియు సురలోక మేని యేగినావు
చాల మామది దుఃఖసంద్రాన మునిగి
పోలె నినుబాసి కాల సంకెళ్లయందు.

బి. ఎస్. ఎస్. రాజు (మహబూబ్‌నగర్)

* * *

మన భారత ప్రధాని నెహ్రూగారి మరణవార్త విని మేము చాలా దుఃఖించాము, మన దేశం ఒక గొప్ప వ్యక్తిని పోగొట్టుకొనింది, ఇదే వారికి మా తుది అభివాదనలు.

పి. ఎల్. వెంకటరమణరావు (తిరుమల)

కథలు

22—5—64 సచిత్ర వారపత్రికలో 'వర్షం' కథ చలా బాగుంది. అయినా అందులో 'అసిస్టెంట్ లెక్చరర్'గా సెలెక్టు అయిన మూర్తి తన జీవిత భీమాశాఖ డెవెలెప్‌మెంటు ఆఫీసరైన భీమారావు అగుపించగానే ముక్కు మొహం తెలియని ఒకరి [illegible] ఇంటిలోకి పరిగెత్తడం అసహజముగా ఉన్నట్లుంది.

బాలనాగిరెడ్డి వే. (తిరుపతి)

* * *

ఉత్తరాలు



కొత్త ప్రధానిగా ఎన్నిక కానున్న శ్రీ లాల్‌బహుదూర్ శాస్త్రికి మా శుభాకాంక్షలు.

ఈవారం (22—5—64) ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో మీరు ప్రచురించిన 'హుసేన్‌సాగర్'' అనే కథ కొంతవరకు 'పునర్జన్మ' చలనచిత్ర కథను జ్ఞప్తికి తెచ్చినా ముగింపు సహజంగా ఉండటం చేత కథ బాగుంది.

కుమారి లక్ష్మీప్రభ (మద్రాసు)

* * *

ఆంధ్రసచిత్ర వారపత్రికలోని ''తీగలు ముట్టుకుంటే శిక్షార్హ''న్న బోర్డు ఎక్కడా ఉండదు. 'అపాయము' అని ఉంటుంది. కార్టూనుకోసం లేనిది సృష్టించడం అసమంజసం.

నాగేశ్వరి (హైదరాబాదు)

ఈ సంచిక తయారవుతూ ఉండగా ప్రధానమంత్రి అస్తమించినట్లు వార్త వెలువడింది. కొన్ని మార్పులు అవసరం అయ్యాయి. ప్రకటించిన శీర్షిక ఒకటి ఆపివేశాము.

'ఓడిపోయినమానవుడు' కథ నాగపూరు ఆంధ్ర విద్యార్థి సంఘం వారి పోటీలో రెండవ బహుమతిపొందినది.

మధ్య పేజీలలో బొమ్మ 'నేషనల్ హెరాల్డ్' పత్రిక 'సిల్వర్ జుబ్లీ'సందర్భంలో తీసినది వారికి మా కృతజ్ఞతలు. సం॥

"ఎండమావులు"

నా నవల ''ఎండమావులు'' చదివి సహ అభిప్రాయాలూ, విమర్శలూ, ఆంధ్ర వారపత్రిక ద్వారా తెలిసికొన్నాను. నవలకు విధానమూ, భావ ప్రకటన, పాత్రపోషణ, వేశములు ప్రధానమైనవి. ఈ నాలుగు విషయములూ దృష్టిలో ఉంచుకొని కథావస్తు ఏదైనా ఉంచుకుని నవలా రచన చేయుట రచయితలకు వెన్నతో పెట్టిన విద్యలా ఈ నవలలో సాంఘిక అచార, దురాచారము పాత్రలద్వారా చెప్పించబడిన మాటల్లోని ప్రాయాలూ, భావ ప్రకటనా, పాత్రోచిత జాతులవారికీ, వ్యక్తులకూ మాత్రమే పరిమి ఉండేవిగా మాత్రం అర్థం చేసుకో కూ ఆ రకమైన వ్యక్తిగత సంఘటనలుగా ఎవ భావించరాదని నా మనవి.

1963 మార్చి నెలలో ఆంధ్ర సచిత్ర పత్రిక అధిపతులు నవలల పోటీ విషయం టించినపుడు సన్నివేశంలో నా ఇష్టదైవము కుర్రవానితో ఆవేశించి పోల్గొను విషయ ఒక ప్రశ్న వేసినాను. దానికి స్వామి నుండి ప్ర త్నించుమని ఆదేశము వచ్చినది. అప్పటి కప ఆ కుర్రవానిలో ఆవేశించిన స్వామివారు వ్రాయబోయే నవలకు ''ఎండమావులు'' నామకరణం చేసినారు. అదే పేరుతో లో ఇతరులు వ్రాసిన రెండు నవలలు వెలువడి టికీ స్వామి ఆజ్ఞ ప్రకారం ఆ పేరే ఉ నిశ్చయించినారు.

ఆవిధముగా స్వామి ఆజ్ఞ ప్రకారము ఈ న వ్రాయుట ప్రారంభించి రెండు మాసమ వ్యవధిలో పూర్తిచేయుట జరిగినది.

ఈనాటి సాంఘిక జీవనములో కుల తత లకూ, నిత్య జీవితంలో పాటించే ఆచార వ్యవ రాలకూ, స్వస్తిచెప్పి సర్వ మానవ సౌభ్ర తృత్వంతో పురోగతిని సాధిద్దామని ఆశించి తమ జీవితాలను ఆ రకమైన మలుపుకు తిప్పుకుం మని ప్రయత్నించినా కొంతమంది జీవితా గగనకుసుమాలై, కదిలి, వాడిపోతయ్యనే తీర్పు చెప్పటమే ఈ నవల ధ్యేయము.


ఈ నవల ఒక పుష్పమాల అనుకుంటే అంద లోని మల్లెలు, సన్న జాజులూ, స్వాతి, జ్యోతి అనుకోవాలి. మాధీ, దారమూ, జానకిరాం, కృష్ణమూర్తులు. మిగతావారంతా ఆ పుష్ప మాలను కట్టటానికి సంధ్యాకారులు మాత్రమే.

ఈ నవలా రచనకు పురికొల్పిన, నా శ్రేయోభి లాషులూ, పూజ్యులు అయిన వారణాసి శ్రీని వాసులుగారికీ, సహృదయతతో స్వీకరించి ప్రచు రించిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అధిపతులకూ, నా నమోవాకములు. విమర్శకులూ, రసజ్ఞులూ అయిన పాఠకు లందరికీ నా మనఃపూర్వక అభి వందనలు.

ఈ పుష్పమాల ఆ స్వామికే అంకితము.

''హరికిషన్''
(రచయిత) విజయవాడ 3.

దేశమే తను - తనే దేశం జవహర్!



రాజ్‌ఘాట్‌కు శ్రీజవహర్‌లాల్ అంతిమయాత్ర. చివరిసారి దర్శనార్థం తహతహ లాడుతున్న జనసమూహం

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శుక్రవారం. 12—6—'64
క్రోధినామ సం॥ శుద్ధ తదియ
సంపుటము 56 సంచిక. 41
స్థాపితము :
1908

మనలో మాట

బుధవారం (మే 27) ఉదయం 6.20 కి ప్రధానమంత్రికి గుండెపోటు వచ్చింది. స్పృహతప్పిన మనిషికి మళ్లీ తెలివి రాలేదు. ప్రధానమంత్రి సుమారు 2.00 గంటలకి అస్తమించారు. లోకాన్ని దుఃఖంలో ముంచేశారు. రోజంతా జరగవలసినవన్నీ క్రమంగా జరిగిపోయాయి. గురువారం మధ్యాహ్నం 1.00 గంటకి ప్రధానమంత్రి దేహాన్ని తీసుకువెళ్లే వాహనం ఇంటి ముందునించి కదిలింది. లక్షలాది జనంతోబాటు 4.15 కి రాజ్ ఘాట్ చేరింది. వేదఘోషలో ప్రధానమంత్రి మనుమడు సంజయ్



4.37 గంటలకి చితికి నిప్పంటించారు. "చాచా నెహ్రూ అమర్ హో!" అనే నినాదాలు ఆకాశాన్ని నింపాయి.

జవహర్‌లాల్ నెహ్రూ ఎల్లకాలం అందరి హృదయాలలోనూ జీవిస్తూనే ఉంటాడు ....

చైతన్యం చెరిగిపోయిన, సంచలనం ఆగిపోయిన, భారత ప్రజల గుండెల్లో నెత్తురు పూడుకుపోయిన దుర్దినం మే 27 బుధవారం.

కదిలివచ్చే కాంతిపుంజంలా కను చెదిరే మెరుపు తీగెలా— వేదికమీద కెక్కి ప్రజల హృదయాల్లోకి దూసుకుపోయే భారత ప్రధాని జవహర్‌లాల్ భౌతిక రూప దర్శనం, మహోన్నత కంఠం—ఆ రెండూ మనకి మరి లేవు ....

ప్రపంచం, 'భారత ప్రజల గుండెల్లోనించి, వాళ్ల దైనందిన జీవన పంథా నించి లొక్కుందామనుకున్న చైతన్యమూర్తి నెహ్రూజీ'—తాను ఎప్పుడూ భారత్ ప్రజల వాడే అయ్యాడు

'నే నింకా అప్పుడే చనిపోను' అంటూ చెప్పి డెహ్రాడూన్ వెళ్లి యింకా నాలుగు రోజులులేనా కాలేదు—కాని, చీకటి బుధవారం వచ్చింది—

దగా చేశా డాయన

తల్లి తన బిడ్డలను చేసే దగా తానుకూడా చేశాడు!

ఆ దినం ఉదయం ఆ సూర్యుడికి గుండెపోటు వచ్చింది—ఆ కబురు తెలిసిన పదకొండు గంటలవేళకి (దేశానికి) నెత్తు రాగిపోయింది—సంచలనం చెరిగిపోయింది—చేతు లాడలేదు—బుద్ధి పారలేదు—

విషయానుక్రమణిక



'జైహింద్!'

'జోర్ జోర్‌సే బోలియే జైహింద్!' అనేశక్తి—తాను రగిలి, ప్రజలను రగిలించే అమోఘశక్తి ఆగిపోడం ఎవ్వరికీ యిష్టంలేదు .... కాని ఆఫీసుల్లో, ఇళ్లల్లో, బస్సుల్లో, బళ్లల్లో, ప్రతి మనిషి గుండెల్లో—నల్లని త్రాచులా, దారుణ శాపంలా, చిక్కని చిమ్మని చీకటిలా మధ్యాహ్నానికి—ఆ జ్యోతి సన్నగిల్లిపోతున్న—ఆ శక్తి ఉడిగిపోతున్న—వార్త ప్రాకింది—

"వీల్లేదు "—'ఉహూ'—"వద్దు వద్దు" "ఎలా?" "భగవంతుడా ?"—"మై గాడ్"

ఎవరికీ చేతు లాడలేదు—

ఎక్కడా ఎక్కడా ఉత్సాహం లేదు పత్రికల ఆఫీసులో ఫోను "ఆర్తనాదం" లా మ్రోగింది. "అబద్ధమని చెప్పండి—నెహ్రూజీకి ఆరోగ్యంగా ఉంది కదూ ?" అని అడుగుతూనే ఉంది

"పుకారా ? నిజమా ?"

కంఠాలప్పుడే రుద్ధమయి పోయాయి గుండెలు పూడుకుపోతున్నాయి కాలానికి పక్షవాతం వస్తోంది.

"వద్దు దేవుడా ! వద్దు"

"ఔను ! అబద్ధమే . ఇది నిజంకాదు .... అబ్బే .. జరగదు ఆయన ఉంటాడని చెప్పాడు" అని ఒకరి కొకరు పత్రికల ఆఫీసుల్లో, కళావిహీనమైన కార్యాలయాల్లో, ఆందోళనతో ఉడికిపోతున్న మిట్ట మధ్యాహ్నంలో ధైర్యం కూడ బలుక్కుంటూనే ఉన్నారు . ..

అంతలో సూర్యు డాగిపోయాడు ఆవార్త అందర్నీ కాటేసింది!

"కాంతి ఆరిపోయింది ! .."

గడియారాల విలువ, కాలానికి కదలిక ఆగిపోయింది . . కన్నీ రాగలేదు— కలం సాగలేదు—శూన్యం .. శూన్యమైపోయింది అంతా— ప్రజల గుండెలంతా శూన్యమైపోయింది. జగతి గుండె బాదుకుని శోధించింది.

ఆరిపోయిన దీపాల్లా పాలిపోయిన మొహాలు—ఉత్సాహం చెరిగిపోయిన ప్రజలు—

అటూ .... యిటూ .... ఎటు చూసినా దిక్కులేని చూపులు—అన్నీ విరిచిపోయాయి—అందరూ ఆగిపోయారు—

'చైనా అయినా పాకిస్తానైనా ఇంట్లో కలతలే అయినా, వెలుపలి ఉపద్రవాలే రానీ "నేను" న్నానని పలికే "మాతృమూర్తి"—ప్రియతమ నాయకుడు—అందర్నీ దిక్కులేని వాళ్లనుగా చేసి—అంతిమ సందేశంగా 'ఏభై సంవత్సరాల దేశసేవను — తన చైతన్యగాధను తప్ప, జాతికి ఒక్కమాట — ఒక్కమాట అనకుండా— కోట్లకొలది సామాన్య ప్రజను—భౌతికంగా వదలిపోయాడు! అకస్మాత్తుగా కనుమూసి మరి తెరవలేదు. నగరంలో, దేశంలో, అంతటా "రామధున్" వినా మరో కదలిక లేదు

బస్సులు—బళ్లు—పనులు—పనివాళ్లు—పిల్లలు పెద్దలు అన్నీ అందరూ దిగాలుగా, బరువైన గుండెలతో— నిర్జీవ, మహానగర వీధుల్లో— 'ఇంటికా?' 'ఎక్కడికా' 'ఎక్కడికో ఎక్కడికో' — 'మైళ్ల దూరమా'— "నడిచా ?" ఏమో వెళ్తున్నారు అంతా ఖాళీ—ఖాళీ—ఓదార్చేవాళ్లెవరున్నారు?

పదహారేళ్ల క్రితం యిలాంటి దుర్దినాన మహాత్ము డస్తమించిన రోజున నెహ్రూజీ ప్రపంచాన్ని ఓదార్చాడు.

"లేదు—ఆరిపోలేదు—ఆ కాంతి యీ దేశాన్ని యిన్నేళ్లుగా వెలిగించిన ఆ కాంతి సామాన్యమైంది కాదు .... ఆ కాంతి ఇంకా ఎన్నో ఏళ్లు .... దేశాన్ని వెలిగిస్తూనే ఉంటుంది. వెయ్యేళ్ల తర్వాత కూడా అది ఇంకా ఉంటుంది—ప్రపంచం దాన్ని చూస్తుంది—అది అసంఖ్యాక హృదయాల నాదరిస్తుంది ఓదారుస్తుంది." అవి—ఆ అవసరానికి ఎదిగి తానే ఆ వెలుగై పలికిన ఆ నెహ్రూజీలోనే 'జ్యోతి' ని చూసుకున్న కోట్లకొలది ప్రజ ఓదారింది—పదహారేళ్ల స్వతంత్రం సురక్షితంగా పంచుకుంది—

కాని .... యివాళ యిప్పుడా సూర్యు డాగిపోయాడు చందమామలన్నీ మాడిపోయాయి .. దేశం చచ్చిపోయింది .... రుచి మాసిపోయింది.

ఒకటి కాదని ఒకటి పత్రికలను లాక్కుని—ఏదేనా పత్రికలో యీ వార్త అబద్ధమని ఉంటుందేమోనని ఎగబడి చూసే ప్రజలందరిదీ ఒక్కటే హృదయం— అందులో నెహ్రూ అనే మహత్తరశక్తి కొక్కదానికే ఆలయం—అతను ఆఖరిశ్వాస వదలిన ఢిల్లీకేసే మనసు—

ఒక శకం ముగిసింది !

ప్రపంచానికో పెద్ద దిక్కు అస్తమించాడు !—ఎవరన్నా, ఎవరు కుమిలిపోయినా అదే బాధ !

కాని, ప్రజల కతని భౌతిక రూపమే దూరమైంది గాంధీజీ అస్తమించిన నాడా మహనీయుడన్న పలుకులను ఎవరికి వారు సామాన్య ప్రజ యివాళ చెప్పుకోవాల్సి ఉంది—

"ఆ కాంతి ఆరలేదేమో ?"

"ఔను ! ఆ కాంతి సామాన్యమైనది కాదు ఆ చైతన్యం ఆగిపోయేదికాదు . . . యివాళ రేపు ఎప్పుడూ అది ఉంటుంది .... ప్రపంచం దాన్ని చూస్తుంది"

నెహ్రూజీ శకం ముగియలేదు గాంధీజీ స్వాతంత్ర్యాన్ని చేశాడు. ప్రజల స్వశక్తి మీద అప్పటి కింకా నమ్మకంలేని మహాత్ముడు నెహ్రూను వారసునిగా, భావి భారత నిర్మాతగా ప్రకటించాడు —

ఆ బాధ్యత తుది క్షణం వరకూ ఆఖరి శ్వాస దాకా నిర్వహించి మానవాళి మనుగడకి ఎనలేని మేలు చేసిన నెహ్రూజీ నేడు బాధ్యతను (బహుశా) ప్రజలకే అప్పజెప్పాడు.

ప్రజయే తానై—తానే దేశమై—సేవయే ధర్మమై—ధర్మమే తానై విశ్వశాంతికి మార్గదర్శిగా కను మూశాడు—'విశ్రాంతి' కావా లన్నాడు

రాజ్ ఘాట్‌లో మహాత్మునికి దగ్గరగా అతని భౌతికకాయం పంచభూతాల్లో కలిసిన మలి ఉదయం కదిలిన దేశం ఆ సత్యం గ్రహించిం దనిపించింది. నెహ్రూజీ యిప్పుడు వాళ్ల గుండెల్లో వెలుగై—వాళ్ల **పదహారు సంవత్సరాల స్వతంత్ర భుజస్కంధాలపై బాధ్యత ని ఉదయించినట్లు స్ఫురిస్తున్నాడు—**

"దేశం అతని చేతుల్లో సురక్షితంగా ఉంటుంది" మహాత్మాగాంధీ

"బహుశ అతనే మనని ఈ భయం అనే చీకటి నుంచి సంతోషకరమయిన రోజుల్లోకి తీసుకు వెళ్ళగలడేమో!" ...

—బెర్‌ట్రాండ్ రస్సెల్ .(1959)

ఆ చైతన్యమూర్తి శకం ముగిసిందని—ఆ 'శక్తి' ఉనికి చెరిగిందని—ఎలా నమ్మడం ?

ఆ వెలుగు భారత్ ప్రపంచాని కిచ్చిన 'కానుక'—ఆ వెలుగు యివాళా రేపూ—శతాబ్దాల తర్వాతా కూడా మాతృమూర్తి మమతలా తియ్యగా ఉండే మార్గదర్శకం !

"జైహింద్ ! జోర్ జోర్‌సే బోలియే జైహింద్!" అంటూనే ఉన్నాడాయన

ఆయన మనల్ని, మనం ఆయన్ని ప్రేమిస్తున్నాం—ఇది యిప్పుడూ ఎప్పుడూ కూడా చరిత్ర రాసే నిజం—అలా దేవుడు చెయ్యాలి !

మహావ్యక్తి జీవితంలో మైలురాళ్లు

1889—నవంబర్ 14వ తేదీన మోతీలాల్ స్వరూప్‌రాణీనెహ్రూలకు జన్మించారు.

1905—ఇంగ్లండ్‌కి ప్రయాణం.

1912—హారో కేంబ్రిడ్జి, ఇన్నర్ టెంపుల్‌లలో విద్య పూర్తి అయిన తర్వాత భారత దేశానికి తిరిగి రావటం

1916—కమలా కౌల్‌తో ఫిబ్రవరి 8వ తేదీన వివాహం జవహర్‌లాల్ నెహ్రూ డిశంబర్ లక్నో కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీని కలుసుకున్నారు.

1917—కుమార్తె ఇందిర జననం.

1921—డిశంబర్ 6వ తేదీన అరెస్టు.

1926—యూరప్ పర్యటన వివిధ అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొనటం . .

1929—అక్టోబర్ 1వ తేదీ లాహోర్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక

1930—14 ఏప్రిల్ నాడు అరెస్టు.

1931—జనవరి 26వ తేదీ విడుదల ఫిబ్రవరి 6వ తేదీ తండ్రి మోతీలాల్ మరణం. 26 డిశంబర్‌న తిరిగి అరెస్టు.

1936—ఫిబ్రవరి 28వ తేదీన కమలానెహ్రూ మరణం ఏప్రిల్‌లో స్వీయ చరిత్ర ప్రచురణ

1938—తల్లి స్వరూప్‌రాణి మరణం. యూరప్ ప్రయాణం.

1939—చైనా పర్యటన.

1940—31 అక్టోబరున అరెస్టు. (ఎనిమిదవ కారాగార శిక్ష)

1942—ఆగస్టు 7వ తేదీ 'క్విట్ ఇండియా' ఉద్యమం తరపున తీర్మానం మర్నాడు అరెస్టు

1945—కారాగృహంలో టైఫాయిడ్ జ్వరం ఐ. ఎన్ ఏ తరపున న్యాయవాది వృత్తి తిరిగి కొంతకాలం చేశారు శ్రీ నెహ్రూ

1946—ఆగస్టు 12వ తేదీ 'ఇంటెరిమ్' ప్రభుత్వ నిర్మాణం ఉపాధ్యక్షుడుగా శ్రీ నెహ్రూ

1947—భారత ప్రధానిగా శ్రీ నెహ్రూ.

1949—జూలైలో నెహ్రూ కలకత్తా సందర్శించినప్పుడు ఆయన సభని కమ్యూనిస్టులు 'బాయికాట్' చేస్తామన్నారు కాని పది లక్షల పైగా జనం వచ్చారు ఎవరో బాంబువేశారు కాని శ్రీ నెహ్రూకి అపాయం కలుగలేదు.

అక్టోబరులో అమెరికా పర్యటన

1950—జనవరి 20వ తేదీన భారతదేశం 'రిపబ్లిక్' అయింది ప్లానింగ్ కమిషన్ నిర్మాణం, అధ్యక్షులు–నెహ్రూగారి ఎన్నిక

1955—జవహర్‌లాల్ నెహ్రూ రష్యా పర్యటన (జూన్‌లో)

1957—26 ఫిబ్రవరిన శ్రీ నెహ్రూ ప్రయాణం చేస్తున్న విమానం 'మేఘదూత్' మంగళూర్— రాయిపూర్‌ల మధ్య ప్రమాదానికి గురిఅయి రాయిపూర్‌వద్ద 'ఎమర్జన్సీ లాండింగ్' చేసింది కాని ప్రధాన మంత్రికి అపాయం కలుగలేదు

1962—చైనా భారతదేశం మీద దాడి జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం క్రింద భారత దేశం రక్షణ సన్నాహాలు పెద్ద పెట్టున ప్రారంభం

1964—భువనేశ్వర్ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా అనారోగ్యం.


1964—మే 27వ తేదీ 6—20కి గుండెపోటుతో స్పృహ కోల్పోయి, 2—00 గంటలకి అస్తమయం.


"–ఇటువంటి మనిషి ఎప్పుడో కాని ... ఈ భూమి మీద నడవడు. ... తన పాత్రని ఉదాత్తంగా, ఉత్తమంగా ధరించాడు"

–రాజేంద్రప్రసాద్

"పిల్లలకి అంకుల్ నెహ్రూ. స్త్రీలకి ప్రిన్స్ చార్మింగ్. మేధావులలో రచయిత. కళాకారులలో కళాకారుడు... వేదాంతులలో వేదాంతి. భారత దేశాన్ని మళ్ళీ కనుక్కున్నాడు.."

–ఆచార్య కృపలానీ





సూ ర్యు డా గి పో యా డా...

సూర్యుడెక్కడ? సూర్యుడెక్కడ?...
సూర్యుడారిపోయాడా?
సూర్యుడాగిపోయాడా?
హే భగవాన్! ఏమిటీ విపరీతం?
దిక్కుల్లో తూర్పు దిక్కునే చెరిపేస్తావా?...
మా పెద్ద దిక్కుల్లో
మా "అమ్మ" లాంటివాళ్ళే లాక్కుంటావా?
నువ్వింత కసాయి వాడి వనుకోలేదు
ఇన్ని గుండెలు ఇంత కక్కుర్తిగా తీస్తావనుకోలేదు...
శాంతి పథ ధ్రువ నక్షత్రాన్ని
మా క్రాంతి పథ
రథసారథ్యాన్నే లాక్కున్నావా?...
హే భగవాన్!
నీకు తెలీక పెట్టామయ్యా దండాలు!
నీకు తెలీక కట్టామయ్యా దేవాలయాలు!
మూర్ఖులం! ఇల్లు చక్కబెట్టుకోకుండానే
మా జాతి దీపం లాక్కున్నావా?

సూర్యుడెక్కడ ?...

సూర్యుడెక్కడ హే భగవాన్ ! ఆరిపోయాడా?

ఇక ఏ చందమామలు ప్రకాశిస్తా ఇక్కడ ?

ఇక ఏ ఆశలు ఆశయాలౌతా ఇక్కడ ?

హే! అల్లాహ్! గాడ్! భగవాంన్!! వేర్ ఆర్యూ ?

వేరార్యూ ?


[పి రా శి]



జాతీయ అంతర్జాతీయ రంగాలలో అసమాన తేజోమూర్తి శ్రీ జవహర్ !



స్వర్గీయ రాజేంద్రప్రసాద్‌తో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.



సర్దార్ పటేల్ పండిట్ పంత్ ఆచార్య కృపలానీలతో సమాలోచనలలోనున్న నెహ్రూ.

చైనా దురాక్రమణ ఎదురుగా మనకున్న అత్యంత శక్తికల అస్త్రం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూయే...


—సంజీవరెడ్డి.

మనకున్న రాజకీయ వేత్తలలో శ్రీ నెహ్రూ అత్యుత్తముడు


—కృశ్చేవ్


నేను ప్రధానమంత్రి నెహ్రూని మించిన నాయకుడు **లేడు.** ఆయన తటస్థ విధానం మన నమ్మకాలకీ, పరిస్థితులకీ సరి పోయినది.

—మొరార్జి దేశాయి.



చివరి బ్రిటిష్ గవర్నర్ జనరల్; ఆప్తమిత్రుడూ అయిన మౌంట్ బాటన్ తో...


నెహ్రూ
వివిధ కోణాల నుంచి
అజేయుడు
14 సంవత్సరాల
కారాగార
జీవితం
శాంతిదూత
రచయితల
లోమహా
రచయిత
తానే
దేశం
ప్రపంచానికే
మార్గదర్శకుడు
ప్రపంచం
ఆయన
అమరజీవి



అలసట పోయి
హుషారు కలగాలంటే...

మీరూ అంగీకరిస్తారు

టాటా-ఫిన్లే

టీ

సాటిలేని టీ!

టాటా-ఫిన్లే టీ కంటె తృప్తికరమైన దేముంది! ఇందుకు కారణాలు:—

తాజా టీ

తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.


పరిమళమైన టీ

అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

ఉత్తమ టీ

టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు కనుకనే ఈ టీ చిక్కగా రుచికరంగా వుంటుంది.

టాటా-ఫిన్లే టీ త్రాగండి; ఆనందము అందుకోండి!



ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్స్‌లోను
టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది -
ప్రెస్టిజ్ డార్జిలింగ్—సుందరమైన టిన్
లలిత్—బంగారు రంగు ప్యాకెట్
మిలాప్—వెండి రంగు ప్యాకెట్
బహదూర్—నారింజ రంగు ప్యాకెట్
షాన్—నీలి రంగు ప్యాకెట్



వనితాలోకం 'ప్రత్యేకవ్యాసావళి' లో నాలుగవ వ్యాసం



స్త్రీల వస్త్రధారణలో వైవిధ్యం

—●—

ఎమ్. సుగుణ



స్త్రీల వస్త్రధారణ విషయమై వ్యాసం వ్రాయమని అడిగినప్పుడు కాస్త సంధిగ్ధంలో పడ్డమాట వాస్తవం.

"పురుషులలో రకరకాల దుస్తులు వస్తున్నాయి" అని కూడా అన్నారు కదా! మన స్త్రీల వస్త్ర ధారణలో వైవిధ్యం తక్కువనీ, స్త్రీల విషయంలో మార్పు అసంభవమా? అని కూడా ప్రశ్నించారు. అసంభవ మన్నది లేదు ఎందుకంటారా? వస్త్రాలంకరణ అన్నది, వ్యక్తిగత విషయం ఎవరికి నచ్చిన వస్త్రాలు వారు వేసుకోవచ్చును. కాని వారికి కావలసిన ధైర్యం, మనోనిబ్బరం ఉండాలి ఉదా: సరదా కొద్దీ పంజాబీ దుస్తులు వేసుకున్నా మనుకోండి. అవి వేసుకుని బజారుకో, కాలేజీకో వెళితే వెనక నుంచి వచ్చే సూటిపోటీ మాటలు, వేళాకోళాలు, పరిహాసాలు అన్నీ సహించగల ధైర్యం ఉన్నప్పుడే వేసుకోవాలి. ఇందులో ఒక సంఘటన చేరుస్తానూ?.... పంజాబ్‌లో మేమున్న వూళ్ళో మేమొక్కరమే తెలుగు వారము. వెళ్ళిన క్రొత్తలో మా చెల్లెలు పావడా, వోణీ వేసుకుని రిక్షాలో స్కూల్‌కి వెళ్తోంది. ఇంక దాన్ని చూసి ఒకటే కేకలు, సినిమా స్టార్‌లా వేషం అంటూ (వాళ్ళ ఉద్దేశ్యంలో సినీమాతారలే పావడా వోణీ వేసుకుంటారని) అప్పట్నుంచి ఇంట్లో తప్ప, పావడా, వోణీతో మరి బయటికి వెళ్ళలేదు బయటికి వెళ్తే చీర, చోళీ, లేక పంజాబీ దుస్తులు. ఇంక దాని ప్రక్కే చూడటం మానేశారు. ఇలాటి పరిస్థితులలో మనం మారాలి.

ఇంక వస్త్ర ధారణబట్టే, ఫలానా ప్రాంతం వాడని, నిర్ణయిస్తాం. ప్రతి భాష, ప్రాంతం వారికీ కట్టూ బొట్టూలో తేడా ఉంటుంది. గుజరాతీలు, ఉత్తర హిందూస్థాన్ వారు, జైన్ మతస్థులు చీరకట్టి ముందుకి పమిట వేసుకుంటారు. శిరస్సున కొంగు కప్పుకుంటారు. (ఇప్పుడంత లేదనుకోండి) ఇలాగే మహారాష్ట్రపు వనితలు చక్కగా చీరని గోచీ పోసి కట్టుకుంటారు. ఈ కట్టు మంచి ఒడ్డూ, పొడుగు ఉన్నవారికి అందంగా, హుందాగా అమరుతుంది. బెంగాలీలు, ఒరిస్సా వనితలు కూడా ప్రత్యేకమైన కట్టు. ముందుకి చీరకుచ్చెలు లేకుండా చుట్టబెట్టినట్టు కట్టుకుని తలపై ముసుగు వేసుకుని ఆ కొంగునే భుజం మీదికి వేసుకుంటారు అలాగే పంజాబీలు సల్వార్, కమీజు వేసుకుని పైన దుప్పట్టా కప్పుకుంటారు కదా! ఇంక తమిళ వనితలకి తొమ్మిది గజాల చీరా కావాలి వీరు చీరని బాగా చుట్టుకుని ఒక ప్రక్కకి కుచ్చెనలు వచ్చినట్లు అడ్డ కచ్చ పోసి కట్టారు కొంకణీ వారు మనలాగా కాకుండా చీర కొంగుని ముందు చేతుల క్రింద నుండి తీసి వెనుక భుజంపై నుండి పమిట తీసి ముందుకి ముడివేస్తారు చూసేందుకు తమాషాగా కనిపిస్తుంది. ప్రతి ప్రాంతం వారికీ ప్రాంతీయ కట్టూ, బొట్టూ ఉన్నా, చాలా మంది నాగరికత వల్లనైతేనేం, ఆర్థికంగానైతేనేం ఆరు గజాల చీరెలు, గూడ కట్టు కడుతున్నారు. మన ఆంధ్ర దేశంలో ఈ కట్టే అందరికీ వాడుకలో ఉన్నది. అంటే అన్ని ప్రాంతాల వారికీ ఈ కట్టు నచ్చిందనుకుంటాను మన ఆంధ్ర దేశంలో కూడా చీరె కట్టినా రకరకాల కట్లు కట్టుంటారు. బ్రాహ్మణులంతా పూజా పునస్కారాలకి మన పెద్దవారు కట్టినట్లుగా కచ్చపోసి కట్టవలసిందే కదా! అంటే ఆ కట్టే ఆచార మన్న మాటకదా! బ్రాహ్మణులలోనే ద్రావిళ్ళు తొమ్మిది గజాల చీరకుడి ప్రక్క పమిట వేసి, వేరే విధంగా కట్టుకుంటారు. ఇంక మన పల్లెల ప్రాంతాలలో వివిధ రకాలు. అంటే దేశమంతా స్త్రీల వస్త్రధారణలో వివిధ రకాల కట్టడం ఉంది కదా! ఇంకా దేశం మొత్తం మీద చీరలే ఎక్కువ చలామణిలో ఉన్నాయి ఎన్ని రకాల కట్టున్నా ఆ చీరనే కట్టున్నాము.

ఇదే పురుషుల విషయం తీసుకోండి పేంటు, షర్టు, బుష్‌షర్టు. ఈ రెండు రకాల షర్టుల్లో కూడా మన వోణీల మాదిరి, "వినెక్", "రౌండ్ నెక్", "కాలర్‌లెస్", "ఆఫ్ స్లీవ్స్" "స్క్వేర్ నెక్" మొదలగు ఫేషన్లలాగే. ముందుకి అంతా ఓపెనయిన బుష్‌షర్టు, కొంచెం ఓపెనయినవి, ఫుల్ హేండ్సువి, "టీ షర్ట్సు" అని రకరకాలు వస్తున్నారు ఇంక వీటికి మన జాకెట్టు బట్టలు కూడా కుట్టించేసుకుంటున్నారు. ఇదే కాదు ఫుల్‌హేండ్స్ షర్టు (దండగ) వేసుకుని చేతులు సగానికి పైగా మడిచివేసుకుంటారు. ఈ వస్త్రాలు మటుకు ప్రపంచమంతా ఏ కొద్ది మార్పుతోనో ఇవే వాడుక. ఇందులోనే పేంట్ల ఆకారం (అదే ఫేషను) కొన్నాళ్ళ వదులుగా ఉంటే కొన్నాళ్ళు కాళ్ళకి బంధాలు మాదిరి ఫిట్‌గా ఉంటాయి. ఈ ఫేషన్లన్నీ సినీమాల ద్వారా మారుతుంటాయి. ఇంక కాలేజీ విద్యార్థులు వేసే వస్త్రాలు ఎన్ని రకాలో చెప్పలేము విద్యార్థులు, అధ్యాపకులు, మటుకు, పేంటు షర్టు, లేక టి. షర్టు (బుష్ షర్టు) మటుకే వేస్తారు వయసులో పెద్దవారయితే పంచ కట్టారు విద్యార్థినులలో? చీరెలు ... రకరకాల చోళీలు, స్కర్ట్స్, బ్లౌజు, పావడా, వోణీలు, పంజాబీ దుస్తులు, ఫిట్‌గా దేహమంతా కదిపిస్తున్నట్టు పేంట్లు (వీటికి జీన్సు అని కూడా అంటారట) షర్టు ఇవి కాక ఎంత పెద్ద వారయినా గౌన్లు వేసుకుంటారు. ఇవన్నీ ఇప్పటి నవనాగరికంగా



1937 వ సంవత్సరంలో శ్రీకాకుళంలో ఇంజనీరుగారింట పుట్టిన వ్యాసరచయిత్రికి వివాహం 1958 లో 'జియాలోజిస్ట్'తో అయింది ఐదేండ్ల పాపాయికి తల్లి. భర్త ఉద్యోగ రీత్యా యీమెకు బెంగాల్, కచ్, రాజస్థాన్, తమిళనాడు మొదలైన రాష్ట్రాలు చూచే అవకాశం లభించింది. మా పత్రికకు సుపరిచితురాలయిన రచయిత్రికి "ఊళ్లు తిరిగి వింతలు విశేషాలు చూడాలనీ, పుస్తకాలు చదవాలని" సరదా ఎక్కువ!

ఉండేవారు వేసుకుంటూనే ఉన్నారు ఎన్ని రకాల వస్త్రాలంకరణ అనాకరించి వేసుకున్నా మనలో ప్రతీ స్త్రీ ఒక వయసు వచ్చేసరికి చీరె ఎన్నుకుంటుంది. మన సోదరీమణులలో నూటికి తొంభై ఎనిమిది మందికి రకరకాల చీరెల మీదే అత్యంత మోజు స్త్రీల వస్త్ర ధారణలో మటుకు చాలా రకాలున్నాయి ఎబ్బెట్టుగా ఉండకుండా ఉన్నవి ఎవరు వేసుకున్నా తప్పులేదని నా అభిప్రాయం

మన స్త్రీల కెన్ని రకాల కట్లున్నాయో పురుషులకీ ప్రాంతీయ ఆచారానికి తగ్గట్టు, పంచ, లుంగీ, పైజామా, చూడీదార్ పైజామా (చూడీ అంటే చేతి గాజులు గాజులా కాళక్లి చుట్టుకుని ఉంటుంది కనుక ఆ పేరొచ్చిందను కుంటా) లాల్చీ ఇలా ఎన్నో ఉన్నాయి

స్త్రీలకి ఉద్యోగరీత్యా కొన్ని నియమిత వస్త్రాలున్నాయి, నర్సులకీ, సైన్యంలో చేరిన వారికి, విమానంలో హోస్టెస్‌గా పని చేసే వారికీ ఇలా ఎన్నో ? వారందరూ తమ డ్యూటీ అవగానే తమ ప్రాంతీయ వస్త్రాలే ధరిస్తారు.

అన్ని వస్త్రాలలోకీ ఉత్తమ, ఉన్నతమైనదీ స్త్రీల అందాన్ని పెంపొందించేదీ అందమైన చీర, చోళీ ! రకరకాల చీరెలూ, చోళీలూ వేసుకునేందుకు ఇష్ట పడినట్లు మరే రకమైన వస్త్రాలంకరణకీ ఇష్టపడదు మన ఆంధ్ర వనిత (రకరకాలుగా అలంకరించుకుందికి ముందుకి వస్తారు కాని మన స్త్రీలు వస్త్రాలంకరణలో మార్పు కోరరని నా అభిప్రాయం) చిన్నప్పుడు రకరకాల వస్త్రాలు ధరించినా స్త్రీగా రూపొందిన తరువాత ఇష్టంగా చీరే కోరుకుంటుంది నా అభిప్రాయంతో సోదరీమణులు ఏకీభవిస్తారని ఆశిస్తాను మనలో చాలా మంది సోదరీమణులు దూరంగా విదేశాల్లో ఉన్నవారూ వెళ్లివచ్చిన వారూ ఉన్నారు. వాళ్లంతా పాశ్చాత్య దేశం వెళ్లినా మన కట్టూ బొట్టూ మార్చుకోలేదని నా నమ్మకం

ఇంక ఇతర ప్రాంతాల నుంచీ, దేశాల నుంచీ నేర్చుకోవలసినవి ఎన్నో ఉంటాయి ఒకరి ఆచార వ్యవహారాలను నిరసనగా చూడకూడదు. మనః నచ్చకపోతే మౌనం మంచిది ఒకరిలో ఉన్న మంః మర్యాద, మాట పొందిక చూసి మనం కూడా ఆ రణలో పెట్టేందుకు ప్రయత్నించాలి ఏ దేశ వెళ్లినా స్నేహాన్ని పెంపొందించుకుంటే పై దేశ వచ్చే మన్న బాధుండదు విదేశాలు వెళ్లిన వనితః అక్కడి ఆచార వ్యవహారాలను పిల్లల పెంపకం అన్నీ వ్యాసరూపంలో మన పత్రిక ద్వారా అందిస్తూ ఉన్నారు అవన్నీ చదివి వూరుకునే కంటే ?. ఆ చదివిన వాటిలో మనకెన్ని అందుబాటులో ఉన్నాయి ? ఎన్ని సాధించగలం ? అనుకుని ఆచ రణలో పెట్టేందుకు ప్రయత్నించినప్పుడే ఆ వ్యాసానికి ప్రాధాన్యత ఇచ్చిన వారమవుతాము మన వనితల చర్చలకీ, అభిప్రాయాలకీ తగిన ప్రోత్సాహం అవకాశం ఇచ్చిన పత్రికా సంపాదకులకి నా హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఇంతటితో ముగిస్తున్నాను

వనితా వాణి

గోడలకి ....

'విశాఖ'గారు వ్రాసిన ఈ వ్యాసం కొంతవరకు బాగానే ఉంది. కాని వారు వారి స్నేహితుల ఇంటికి వెళ్లి వాళ్ల ఇంటి గోడల అలంకరణ బాగా లేదని వారికి సలహా ఇవ్వక, దానిని గురించి వ్యాసం వ్రాయడము అంత బాగాలేదు ఎవరి అభిరుచులు వారివి అయినప్పటికీ రచయిత్రిగారు చెప్పినట్లు గది అలంకరణ పూర్తిగా అతిగా చేయక కనులకింపుగా చేస్తేనే బాగుంటుంది

ఇ ఉషాహేమచందర్ (హనుమకొండ)

ఉత్తరాది ఆంధ్రులు

ఉత్తరాదిలో ఆంధ్రులు అనే వ్యాసం, 'పొరుగింటి పుల్లకూర రుచి' అనే సామెతకు ఒక చక్కని నిదర్శనం ఈ వ్యాసంలో పేర్కొన్న లోపాలు ఒక్క ఆంధ్రులలోనే కాదు, ఇతర రాష్ట్రాల వాళ్లలో కూడ ఉన్నాయి. మన లోపాలు మనకు అర్థమయినట్లు, ఇతర్ల లోపాలు మనకు తొందరగా అర్థం కావు. ఆ మేడి పండ్లలోని మేలిమిని అవగాహన చేసుకోవాలంటే పొట్ట విప్పి చూడాలిగా మరి!

రాంచీ ఆంధ్రసమితి నిర్వహించిన కార్యక్రమాలను, ఇతర భాషీయులు ప్రసంశించటమేగాక, వాళ్లలో మనకున్న కలసికట్టు లేదని చెప్పుకోవటం స్వయంగా విన్నాను ఈ మధ్య దుర్గాపూర్‌లో జరిగిన వివిధ భాషా పోటీలలో, ఆంధ్రులకు ద్వితీయ స్థానం లభించిన సంగతి 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' చదివిన వారందరికీ విదితమే వీటిని నిదర్శనంగా తీసుకుని, ఈ ప్రాంతాలలోని ఆంధ్రులంతా వైరాభిప్రాయంతో, ఒక తాడు మీద నడుస్తున్నారని అనను లోగుట్లు అనేకం ఉండొచ్చు. అవన్నీ పెరుమాళ్లకే ఎరుక పరిస్థితులు ఏ విధంగా ఉన్నా ప్రవాసాంధ్ర సంఘాలు ఇతర రాష్ట్రీయుల సంఘాలకు ఏ విధంగానూ తీసిపోవని చెప్పవచ్చు.

అహంభావం గర్వం, వైషమ్యం, ఈర్ష్య, మానవజాతిలో యుగయుగాలుగా జీర్ణించుకుపోయిన బలహీనతలు వీటికి జాతి, మత, కుల, భాష, ప్రదేశ భేదాలు లేవు— ఒక్క ఆంధ్రులలోనే ఉన్నాయనుకోవటం అవివేకం

—ఎం సుగుణా ఈశ్వరరావు, (రాంచీ)

* * *

క్రితం వారం సంచికలో విశాఖగారు వ్రాసిన వ్యాసం చదివే సరికి నాకు చాలా కోపం వచ్చింది. నాకే కాదు చాలా మందికి వచ్చి వుంటుంది ఈ కోపం. గోడలకి క్యాలండర్లు, ఫోటోలు తగిలించడం వల్ల ఎంత అందం వస్తుందో ప్రతి వారికి తెలిసినదే ఐతే విశాఖగారు అనుకున్నట్లుగా గోడలకు తగిలించిన వాటికి క్రిమికీటకాదులు చేరవచ్చు కాని మనది భారతదేశం మనం భారతీయులం అన్నమాట మనం మరచిపోరాదు మనకు సంవత్సరం పొడుగునా ఏవో పండుగలు, శుభకార్యాలు వస్తూనే ఉంటాయి. అటువంటప్పుడు ప్రతిసారి మనం వాటిని శుభ్రం చేసుకొంటాం అలాంటప్పుడు క్రిమి కీటకాదులు చేరటానికి ఆస్కారం లేదుగా ? విశాఖగారు వ్రాసిన రెండవది ఏమిటంటే గోడలనుంచి అవి తీసేటప్పుడు, మళ్ళా తగిలించేటప్పుడు ఇంటి ఇల్లాలు చాలా చాలా కష్టపడి పోతుందని వ్రాశారు సాధారణంగా కుటుంబములో నలుగురు కన్నా తక్కువ ఉండరు వారిలో ఫోటోలు, క్యాలండర్లయందు ఆసక్తి ఉన్నవారే వాటిని సంపాదిస్తారు వాటికి తగ్గట్టుగా వారే అలంకరిస్తారు శుభ్రం చేసేటప్పుడు వారే తీసి శుభ్రం చేస్తారు ఇటువంటి వారిని చాలామందిని చూశాను నేను. ఐతే ఆ ఇంటి ఇల్లాలు పడిపోయే కష్టం ఏమీ లేదుగా ? ఒకవేళ ఇటువంటి ఆసక్తి లేని వారికి ఏ గొడవా లేదు. పూర్వకాలం నుంచీ ఉన్న ఏదో పాత ఫోటో ఒక మూల తగిలించుకు కూచుంటారు. ఇటువంటివారు చాలా అరుదు అందుచేత గోడలకు అందం, గదికి శోభా రావాలంటే తప్పకుండా క్యాలండర్లు, ఫోటోలు ఎక్కువగానే ఉండాలని నా అభిప్రాయం

షమ్మీసాహు (బిక్కవోలు) ★



ఆనందమైన ఆటసమయం — వుడ్‌వార్డ్స్ వల్లనే

కడుపునొప్పి. పుల్లదనం, కడుపు ఉబ్బరం. పళ్లుచేయునపుడు కలిగే జబ్బులకు. వాడేది

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్

తెలివైన తల్లులు 100 ఏళ్ల నుంచి వాడుచున్నారు.



Aiyars ATC-486-TE

డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి

Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY




క్లియరెన్సు అమ్మకం



ఆకర్షణీయమైన రంగులలో మిక్కిలి అందమైన నవీన డిజైనులలో చేనేత చీరలు ఒక్కొక్కటి ధర రు 7/50. 2 చీరలు రు 14 3 చీరలు రు 20 డీలక్సురకం ఒక చీర రు. 11. 2 చీరలు రు 21 3 చీరలు రు. 30 స్పెషల్ రకం చీరలు 1కి రు. 15. 2 చీరలు రు. 28/—. 3 చీరలు రు. 39/— అన్నిటికిపోస్టేజి ప్యాకింగు ఉచితం 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్, 3 చీరలు కొనువారికి ఒక బ్యాగ్స్, ఒక జత ఇయర్‌టాప్స్, ఉచితముగా పంపబడును. కొద్ది స్టాకుగలదు మీ ఆర్డరును వెంటనే పంపండి మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

THE ROYAL STORES (APM2)
Post Box No. 1774. Delhi 6.



ముప్పాళ్ల రంగనాయకమ్మ

జ రి గి న క థ

మధు, స్నేహితురాలు శారదకు తన బాల్య గాథను చెప్పగా, ఆమె దాన్నంతా నవలగా చిత్రీక రిస్తుంది ... చిన్ననాటనే తల్లిని కోల్పోయిన మధు, తండ్రికికూడా దూరమవుతాడ. తాతగా రింట్లోనే అన్నయ్య సూర్యం, చెల్లెలితోను వుంటూవుండగా, జమీందారుగారి ఇరువుర కూతుళ్ల స్నేహం లభిస్తుంది. తాతగారి మర ణంతో మధు తాతగారి సొంతవూరు చేర్తాడు అక్కడి పరిస్థితులు మధుకు బాధాకరంగా ఉంటాయి

6

మధుని ఎదుర్కొంటున్న ప్రశ్న ఒక్కటే — " సూర్యం నీలాగే వుంటున్నాడా ? " అంటారు అంతా. నిజమే అన్నయ్య తనలాగ ఎవ్వరితోనూ దెబ్బ లాడడు మామయ్యచేత దెబ్బలు తినడు ఎవరేం చేస్తున్నా పట్టనట్టు వూరుకుంటాడు సూర్యం అలా ఎందుకు వుంటాడో మధుకి అర్థం కాదు.

సహన శౌశీల్యాలకు సూర్యానికి సూర్యమే సాటి ! ఎవరు చేసిన అన్యాయాన్నీ విమర్శించడు ఇంట్లో ఎన్ని పనులు చెప్పినా మారు మాట్లాడకుండా చేసే స్తాడు చెల్లెల్ని దగ్గిర కూర్చోబెట్టుకొని చదువు కోవటం సూర్యం దినచర్యల్లో ఒకటి తమ్ముడు దెబ్బలు తింటూంటే విలవిల్లాడిపోతాడు మధుకి దూరంగా తీసుకుపోయి వోదార్చుతూ తనకూడా ఏడవటంకన్నా ఏమీ చెయ్యలేడు తాతగారు వున్న రోజుల్లోనే ఫస్టుఫారంలో చేరిన సూర్యం శ్రద్ధగా చదువుతూ థర్డు ఫారంలోకి వచ్చాడు ఎక్కడ వుంటాడో తెలీని సూర్యానికి — ఎక్కడ పడితే అక్కడే వుండే మధుకీ పోలికెక్కడ ?

* * *

పార్వతి తరఫు చుట్టాల పిల్లలిద్దరు చదువుల నిమిత్తం ఆ ఇంట్లో ప్రవేశించటంతో మరికొన్ని చికాకులు తల ఎత్తాయి ఆ పిల్లలలో ఒకడు పార్వతి స్వయంగా అక్క కొడుకు. పేరు వీరవెంకట వర ప్రసాద సత్యసాయి నారాయణరావో, ఏదో ఒక మైలు న్నర పొడుగు వుంటుంది. చూడటానికి సన్నగా తెల్లగా పొగలాగ ముద్దు వస్తూ వుంటాడు వయస్సుకు తగ్గట్టుగాలేక కొంత నాసిగానే కన్పిస్తాడు చదువు సంధ్యలలో మాత్రం మంచి తెలివి తేటలు కలవాడు వూరునుంచి వచ్చిన సాయంత్రమే సంచిలోంచి పుస్తకా లన్నీ బయట వేసుకు కూర్చున్నాడు నేను చదువుకో టానికే వచ్చాను సుమా ! — అన్నట్టు

ఇక రెండోవాడు పార్వతికి వదినగారి చెల్లెలి ఆడ బిడ్డ తోటికోడలు బామ్మరిది . . . మొత్తానికి దగ్గిరి సంబంధమె మరి వాడి పేరు మాత్రం చక్క టిది మదనగోపాల్ — గోపాలుడు గోపాలుడిలాగే చెట్లూ చేమలూ పట్టుకు గెంతుతున్నాడనీ, వాడికి బొత్తిగా చదువుసంధ్యలు ఎంటబట్టటం లేదనీ — విశ్వనాథం అల్లరి వెధవల్ని భయభక్తుల్లో వుంచగల డనే నమ్మకంతో మదన గోపాలుడి బామ్మ వాణ్ణి పార్వతి దగ్గిరకు పంపింది దృఢంగా పొడుగ్గా చలా కీగా వుండే మదనుడికి వీధులట్టుకు తిరగటమంటే మహా సరదా ! కొంతవరకూ ఇష్టాలు ఏకమవ్వటంతో మధుకీ మదనుడికీ తొందరగా స్నేహం కలిసి పోయింది

మధు తెలివితేటలు విశిష్టమైనవి ఏదీ ఎక్కువ సేపు చదవ నక్కర్లేదు మేష్టారు పాఠాలు చెప్తోంటే శ్రద్ధగా కుతూహలంగా వింటాడు తన మనసుకి వచ్చినప్పుడు ఇంటి దగ్గిర మరోసారి చదువుకుంటాడు అంతే పుస్తకాల దుకాణం సర్దేసి వీధిలోకి పరుగు తీస్తాడు — అందుకనే మధూ మదనుడూ ఎప్పుడూ ఆడుకొంటూనే కన్పిస్తారు వాళ్లని చూస్తోంటే సత్యన్నారాయణకి ఏడుపొచ్చినంత పని అవుతుంది బుద్ధిగా కూర్చుని చదువుకోవాలనీ అల్లరి పిల్లలతో ఆడితే పాడైపోతారనీ పార్వతి పిన్ని చేసిన బోధ ధిక్క రించే సాహసం లేదు వాడికి ఒక్కోసారి వాడి సరసన కృష్ణుణ్ణి కూడా బలవంతంగా రెండు అంటించి మరీ కూర్చోబెడుతుంది సావిత్రి అదే సత్యన్నారాయణకి కొండంత తృప్తి.

ఒకసారి . . .

" సత్యన్నారాయణా ! ఆడుకోటానికి పిల్లలంతా వచ్చేశారు నువ్వు కూడా రావూ ? "స్నేహంగా పిల్చాడు మధు సత్యన్నారాయణ తల అడ్డంగా తిప్పుతూ అన్నాడు — " నేను చదువుకోవాలి. మా పిన్ని తిడుతుంది."

" రాత్రికి చదువుకుంటాంగా ? "

" ఏమో ! అస్తమానూ చదువుకుంటే ఎక్కువ చదువు వస్తుందట "

సర్దాగా ఆటలకి పిలిస్తే సత్యన్నారాయణ ఎప్పుడూ రాడని మధుకి కోపం వచ్చింది — "ఓహో ! చదువుకో బాగా చదువుకో. ఒరేయ్ ! మదనా ! సత్తిగాడు చూడరా ! బోలెడు చదివేసుకుంటున్నాడు " పోలికేక పెట్టాడు మదన గోపాలం పరిగెత్తుకు వస్తూ — రావేంరా మధూ ? అందర్నీ పిల్చుకురావాలని నువ్వేగా అన్నావ్ ? ఎంతకీ రావేం ? — " అన్నాడు.

" సత్తిగాడు రానంటున్నాడురా ! "

"ఏడెప్పుడూ ఇంతే ఎంత చదివినా చాలదు." సత్యన్నారాయణకి వుక్రోషం వచ్చింది — కోపంగా అన్నాడు — " నాపేరేం సత్తిగాడు కాదు వీర వెంకట వరప్రసాద సత్యసాయి నారాయణరావు. తెలుసా ? "

" రావే లేవోయ్ ! రావు అందుకేనా ఎప్పుడూ ఆడుకోటానికి రావు ?" ఫక్కుమన్నాడు మధూ మదనుడి కేసిచూస్తూ — అయినా వీణ్ణి సత్తిగాడంటేనే బాగుంది కదురా ? " అన్నాడు వెటకారంగా.

" నిజమే చాలా బావుంది " వంత పాడాడు మదన్. " నన్నేం అలా పిలవవద్దు" ఖచ్చితంగా అన్నాడు సత్యన్నారాయణ

" మా ఇష్టం అలాగే పిలుస్తాం నువ్వెవడివోయ్ సత్తిగా మాకు చెప్పటానికి ? కదురా మదనా ? " సత్యన్నారాయణకి ఏడుపే వచ్చేసింది బింకంగా అన్నాడు — "నేను పలకను "

" నువ్వు పలకవా ? ఓహో ! " మధు పగలబడి నవ్వాడు — " ఒరేయ్ ! మదనా ! వీడు పలకరా ! నీ దగ్గిర బలపం వుంది కదూ ? ఎంచక్కా వీడి వీపు మీద రాసుకో లెక్కలవీ చేసుకో. తెల్లగా కూడా వున్నాళ్లే. కలం అయినా రాస్తుంది "

" నిజమేరోయ్ ! నా దగ్గిర ఎర్రసుద్దవుంది "

మధూ మదనుడూ పగలబడి నవ్వుకొంటూంటె. సత్యన్నారాయణ ఏడుస్తూ ఇంట్లోకి వెళ్లిపోయాడు

నవ్వటం ఆపుజేసి మదనుడన్నాడు — "ఒరేయ్ మధూ ! పార్వతి పెద్దమ్మ వస్తుందేమోరా ! పారి పోదాం "

" వస్తే రానీరా ! ఇప్పుడు మనమేం చేశాం ? " మదనుడు మధూ చెవి మీదికి ఒంగి గుసగుస లాడ

యాన్నట్టు భయంగా అన్నాడు — " వాణ్ణి ఏడి పించాం కదరా ? "

" ఓస్ ! వాణ్ణి మనమేం ఏడిపించాం ? " నిర్భయంగా అన్నాడు మధూ — " వాడే ఏడ్చా డుగా ? "

మదనగోపాల్‌కి దేవ రహస్యం బోధపడింది. అనుకున్నట్టుగానే పార్వతి సత్యన్నారాయణని వెంట బెట్టుకొని కోపంగా వచ్చింది. మదనుడు కాస్త దూరంగా వెళ్లి నిలబడ్డాడు. మధు మాత్రం చీడీలమీదే కూర్చున్నాడు నిర్భయంగా. వస్తూనే అంది పార్వతి మధూని వుద్దేశించి — " ఏం అబ్బాయ్ ? రోజు రోజుకీ పేట్రేగి పోతు న్నావ్. వీణ్ణి ఏడిపించావుట దేనికి ?"

"అదేమిటత్తా ? నేనెలా ఏడిస్తాను వాణ్ణి ? వాడూ నా అంత వున్నాడుగా ? "

" ఆ ఉన్నాడు. తిండికే నీమీద తిరగబడ టానికి కాదు వాణ్ణి పట్టుకుని హాస్యాలు చేస్తే ఏడవడూ ? "

"నన్ను ఎంతమంది హాస్యం చేసినా నేను ఏడవను."

" అందరూ నీవంటి మొండివాళ్లే అయితే ఇక అఘోరించినట్టే అసలు సత్తిగాడని వెక్కిరించా వుట దేనికి ? "

" వాడి పేరు అదేగా అత్తా ? నువ్వు అలాగే పిలవ్వూ ? "

" నేనేదో ముద్దుగా పిల్చుకొంటూంటే "

" పాపం నాకూ సత్తిగాడంటే ఎంతో ముద్దే అత్తా ! "

పార్వతికి ఒంటికి కారం రాసుకున్నట్టు అయింది. ఒక వైపున తను మందలిస్తూ వుండగానే మళ్లా సత్తిగాడని పిలవటం ఎంత అవమానం పార్వతికి! పార్వతి ఒళ్లు మండిపోయింది — " బావుంది నాయనా వరస దిక్కులేని వాడని చేరదీస్తే పెంచిన పేరు నిలబెట్టేలాగే వున్నావ్ . ఏం రా గోపాలం? నువ్వూ ఆకతాయిగా తిరుగుతున్నావు కదూ ? " పార్వతి కోపం మదన గోపాలం మీదకి మళ్లింది. " నువ్వు చదువు కోసం వచ్చావా ? ఆటల కోసం వచ్చావా ? వెధవ గింతులూ నువ్వూను "

మదనుడు కొంచెం భయ పడ్డాడు — "కాదు పెద్దమ్మా ! అసలు నేను చదువు కొంటూంటే మధూయే నన్ను . "

" పిలిస్తే పరిగెత్తుకు వెళ్లిపోవాలా ? రాని



చెప్పలేవూ ? — " మధుసుడు మాట్లాడలేదు.

మధు గర్వంగా అన్నాడు — " ఠకపోతే నాకేం భయమా ? పెద్ద తోటలో జమీందారుగారి అమ్మాయిలతోనే ఎన్నో ఆటలు ఆడుకున్నాను తెలుసా ? "

" అయ్యో ! సంబరం ! ఆడుక్కుతినే బ్రతుక్కి కూడా అహంకారమే " చేతులు తిప్పుకుంటూ విసురుగా వెనక్కి తిరిగిన పార్వతి అత్తగార్ని చూసి గతుక్కుమంది

సుందరమ్మగారు కోడల్ని పన్నెత్తి పల్కరించలేదు సరాసరి మనవడి దగ్గరికి వెళ్ళి వాణ్ణి జుట్టు పట్టుకు ఒంగదీసి వీపుమీద ఛెళ్ళు ఛెళ్ళున తగలనిచ్చింది — " సెంకి వెధవా ! నీకు ఎన్నిసార్లు గడ్డి పెట్టాను ? అడుక్కు తినే వెధవ్వి అణిగి మణిగి పడి వుండక ఎదురు తిరిగి వాదం పెట్టుకుంటావా ? ఎప్పుడురా నీకు బుద్ధి వస్తుంది ? " అంటూ ఇంకా ఇంకా అంటించింది పార్వతి రుసరుసలాడుతూ అంది — " ఇప్పుడు ఎవరేమన్నారని అలా బాదుకుంటారు ? ఎవరి మీద కోపం వుంటే వాళ్ళమీదే తీర్చుకో కూడదూ ? "

"ఎవరి మీద తీర్చుకుంటే ఎవరు వూరుకుంటారు తల్లీ ? ఎటొచ్చీ వాడేగా అందరికీ లోకువ ? అడగటానికి అమ్మా లేదు అయ్యా లేడు "

ఏన్నడూ అమ్మమ్మ కోపం ఎరుగని మధు ఆశ్చర్యంతో ఏడవటం కూడా మర్చిపోయాడు ఏడుపు రాబోయినా పత్తిగాణ్ణి పెద్దత్తని చూసి దెబ్బల ధాటికి వీపు అప్పగించి భరించుకున్నాడు

సుందరమ్మగారు మనవణ్ణి దూరంగా లాక్కుపోయి దగ్గరికి తీసుకునేసరికి మధు అమ్మమ్మ ఒడులో తలదాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు.

* * *

కూలిన గోడలు కూలినట్లే వుండవంటారు వక్రించిన జానకి అదృష్ట రేఖ తిరిగి బాగుపడే శుభ సమయం ఆసన్నమైంది—జానకి భర్త వేంకట్రావు విశ్వనాధానికి పంపిన కబురు ఆ ఇంట్లో ఎవరికీ విధిగా తోచే నేరం మొత్తానికి అందరికీ ఎంతో క్షమే కలిగించింది.

" దాని కష్టాలు గట్టెక్కాయి భగవంతుడా ! " అనుకొంది సుందరమ్మగారు చెమ్మగిల్లిన కళ్ళు ఒత్తుకొంటూ — ఆడపిల్ల కాపురం బాగుపడితే ఇక అంత బాధ లేదు మరో నాలుగేళ్ళు వోర్చుకుంటే మగ పిల్లలు గాలికో ధూళికో పెరిగి పెద్ద వాళ్ళవుతారు. — సుందరమ్మగారికి గుండెల మీది కుంపటి దిగి చల్లారి పోయింది — జానకి భర్త వేంకట్రావు విషయంలో ...

పెరుగుట విరుగుట కొరకే కాదా ?

జానకి అత్తగారు చావు బ్రతుకుల్లో మంచానపడి గతమంతా తలపోసుకొంది. గుణవంతురాలైన కోడలిపట్ల ఆవిడ అమానుషమైన ప్రవర్తనకు సిగ్గుపడి బాధతో కుమిలిపోయింది పిల్లల్ని గన్న తల్లై వుండి కూడా ఆవిడ ఘోరంగా కొడుక్కి కోడలికీ కాకుండా చేసింగి అసలే అంతంత మాత్రంగా వున్న కొడుకు పూర్తిగా వేశ్యా లోలుడై ఇల్లూ వాకిలీ పట్టకుండా తిరిగాడు. ఆస్తి పాస్తులన్నీ హరించి పోతోంటే కొడుకు అనారోగ్యాల పాలై తిరగటం తల్లికి కనువిప్పు కల్గించింది. — కాని పరిస్థితి ఆవిడ చెయ్యి జారిపోయింది ఏనాడో.

తల్లిని ధిక్కరించి తన సర్వస్వం ఒక దేవతకు ధారాదత్తం చేశాడు కొడుకు పాపం పండిపోయింది దుఃఖపూరితమైన జానకి నిట్టూర్పు ఏ ఇలవేల్పుకో సెగలై పొగలై ఆగిపోయింది జామచెట్టు క్రింద జానకి కన్నీటిబొట్లు రాలినచోట వచ్చని బంగారు గడ్డి మొలిచింది వేంకట్రావు ఆరాధించే దేవతకు దారుణమైన వూహ వచ్చింది. ఆదమరచి నిద్రపోతూన్న ప్రియుడి సమీపంలో కమ్మని పాలగ్లాసు వుంచి వెళ్ళిపోయింది. — కళ్ళు మూసుకుని పాలు తాగిన పిల్లి ఆ కళ్ళు తెరవకుండానే క్రింద పడింది పాలగ్లాసు భళ్ళున బద్దలైంది. త్రుళ్ళిపడి లేచిన వేంకట్రావు ఎదురుగా కళ్లకు కన్పిస్తూన్న దృశ్యానికి విభ్రాంతి పడ్డాడు దాని అంతరార్థమేదో గ్రహించిన వాడిలా పొలికేకలు పెట్టాడు తన దేవత నిజస్వరూపం తెలుసుకో గలిగిన వేంకట్రావు ప్రళయరుద్రుడై లేచాడు వెంకట్రావుని చంపి అతని ఆస్తిపాస్తులన్నీ వెంటనే స్వాధీనం చేసుకోటానికి ఎత్తుగడ వేసిన పుంభుడుగత్తె ప్రాణభయంతో ఆ రాత్రికి రాత్రే పారిపోయింది వెంకట్రావులో మానవత్వం మిగిలే వుంది — ఆ సంఘటన అతనిపై తీవ్రంగా పని చేసింది — ఫలితం జానకి ప్రార్థన ఫలించింది

నిండు హృదయంతో అత్త వారింటికి ప్రయాణ

ప్రాసిక్యూటర్ : ఏమయ్యా! నువ్వు డబ్బుపెట్టె జూదమాడా వుట నిజమేనా ?

ముద్దాయి : డబ్బుపెట్టె ఆకశలోనే అది జూదమెలా అవుతుందీ ?

జూషక్ (తెనాలి)

మైంది జానకి. జానకి వెళ్ళేరోజు సుందరమ్మగారికి మహా పర్వదినం. మధు స్నేహితుల ఇళ్ళ నుంచి రకరకాల పువ్వులు తెచ్చి పెద్దదండ కట్టి జానకికి ఇచ్చాడు.

జానకి అతి ఆప్యాయంగా మధు నుదురు ముద్దు పెట్టుకొంది కంఠం విప్పి మాట్లాడలేక కళ్ళతోనే ఎన్నో బోధలు చేసింది. — కొత్తగా బయల్దేరుతూన్న జానకి వెంట సుశీలను పంపటానికి సుందరమ్మగారికి నచ్చలేదు కన్నీళ్ళతో కూతుర్ని గుండెల హత్తుకొని అన్నలకూ వదినలకూ పేరు పేరునా చెప్పి తల్లికి మనసులోనే నమస్కరించి మేనా ఎక్కింది జానకి కొన్ని సంవత్సరాల తదనంతరం సిగ్గుల పెళ్ళికూతురై తలదించుకొంది.

* * *

ఇంట్లో అప్పనంగా తిని తిరుగుతూన్న పిల్లలందర్నీ చూస్తున్నకొద్దీ విశ్వనాధానికి ఏదో వూహ పుట్టుకొచ్చింది. తండ్రి హయాంలో ఒక వెలుగు వెలిగి మోడై పోయిన పెరటి తోటను పునరుద్ధరించమని సీతాపతిని పురమాయించాడు.— "కాస్త 'పొద్దు'టే లేచి పిల్లలందర్నీ తీసికెళ్ళి తోట పని చేయించు. ఆ పెరడంతా అలా అనవసరంగా పోవటం ఎందుకూ ?" అన్నాడు.

సీతాపతి మారుమాట్లాడకుండా తలవూపాడు.

కీర్తిశేషులైన రాజయ్యగారికి మొక్కల పెంపకంతో విశేషమైన ఆసక్తి ఉండేది వళ్ళచెట్లు— కూరపాదులూ— పూలమొక్కలూ, అన్నిటినీ సమానాభిమానంతోనూ చూసేవారాయన. తోట పెంపకానికి కావలసిన మంచి విత్తనాలు— ఆరోగ్యకరమైన ఎరువులూ జమీందారు సంస్థానంలో ఉచితంగా లభిస్తూ ఉండేవి. వూళ్ళో కావలసిన వస్తు పాయాలకు మంచి పలుకుబడీ ఉండేది.

రాజయ్యగారి తోటలో నాటిన ఏ విత్తూ మొలకెత్తకుండా మట్టిలో కలిసి పోలేదు. ఫలితం— వది మందికీ పంచిపెట్టకుండా తమ స్వంతానికి వాడుకోలేదు కూరపొదుకు కరివేపాకు దగ్గర్నుంచి ఏనుగు తలకాయలంతేసి మామిడికాయల వరకూ బంధువులేకాదు— స్నేహితులుకాదు వూళ్ళో జనమంతా ఏదోవిధంగా అనుభవించినవాళ్ళే

ఖర్మవశాత్తూ రాజయ్యగారు మనోవేదనతో పాలై తోట పెంపకాన్ని నిర్లక్ష్యం చేయటంతో తోట పెత్తనం ప్రత్యక్షంగా కొడుకుల చేతికీ, పరోక్షంగా కోడళ్ళ అధికారంలోకి వచ్చేసింది. కమ్మటి కరివేపాకు దూసిపొయ్యటం సావిత్రికి నచ్చలేదు. అపురూపంగా ఎదిగే మామిడికాయలు పంచి పెట్టటం పార్వతికి గిట్టలేదు — తోటలోనుంచి ఏదీ అడగటానికి రావద్దని తోటి కోడల్లిద్దరూ ఆ వచ్చే వాళ్ళతో ఖచ్చితంగా చెప్పేశారు.— "ఇదేం ధర్మ సత్రము కాదు నాయనా! మేము కాస్త కుటుంబీకులమే. మాకున్నదంతా గొప్పలకు పోయి మీకు పంచిపెట్టుకుంటే రేపు మమ్మల్ని పలకరించే వాడైనా కనిపించడు. వూళ్ళోనుంచి మాకేమనుకునా వస్తుపడుతోందా? ఎందుకలా చీటికీ మాటికీ అభిమానాలు లేకుండా అడుక్కుంటారు ?"—సావిత్రి సణుగుడు పూర్తి అయ్యేసరికి ఆ వచ్చిన వ్యక్తి మరి కనిపించేవాడు కాదు

తల్లితండ్రుల ధ్యాస మళ్ళించటానికి పిల్లల్ని తీసుకు సంస్థానానికి వెళ్ళిన రాజయ్యగారూ— సుందరమ్మగారూ— స్వగ్రామం నుంచి జానకి వ్రాసిన ఉత్తరం—"సుశీల బొత్తిగా పిచ్చిదానిలా ఉంది మూగదై పోతుందేమోనని నాకు భయంగా ఉందమ్మా!" అన్న విషయం చదువుకుని మతి పోయిన వాళ్ళలా బయల్దేరి వచ్చారు ఒకసారి అక్కడ ఉన్న నాలుగు రోజుల్లోనూ అత్తా కోడళ్ళ కొత్తగా తోట విషయంలో మాటలనుకోవటం జరిగింది. ఎవరో నిమ్మకాయ కావాలని వచ్చి సుందరమ్మగార్ని అడిగారు ఆవిడ ఎప్పటిలాగే పాలేర్ని పిలిచి "వాళ్ళకెవరికో నిమ్మకాయలు కావాలట. మంచివి చూసి ఒకటి కోసి యిచ్చిరా!" అంది వాడేదో నసుగుతూంటే— "వెళ్ళవేంరా ?" అంటూ కసిరి మరీ పంపించింది. అంతా వింటూన్న పార్వతి వెళ్తూన్న పాలేర్ని వెనక్కి పిలిచి అత్తగారితో అంది "ఇప్పుడు తోటలోవి ఏవీ ఎవరికీ ఇవ్వటం లేదు. ఆ వచ్చిన మనిషి నెవర్నో వెళ్ళమని చెప్పమనండి " సుందరమ్మగారు విస్తుపోయింది —"ఎవరికీ ఇవ్వటంలేదూ అదేమిటి ?"

"అంత ఆశ్చర్యం దేనికి? ఇక పిల్లల తరబడి ఇలా దానధర్మాలు చేసుకుంటూ కూర్చోటమేనా ?"

సుందరమ్మగారికి ఏమీ అర్థం కాలేదు— "దాని

43 వ పేజీ చూడండి

12-6-1964 శుక్రవారము మొదలు
18-6-1964 గురువారము వరకు

మీ	మే	వృ	మి
	గు	ర కు బు	శు రా చం
శ	వారఫలం మహేష్		
కే			

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

గ్రహబలం అనుకూలంగా ఉంది ఇంతవరకు ప్రయత్నం చేసి నిరాశ చెందిన వ్యవహారాలు కూడా వారం మధ్యలో నెరవేరగల సూచనలు ఉన్నాయి విశేషమైన ప్రయత్నం లేకుండా కొంత డబ్బు చేతికి రావడంవలన వ్యాపారం చురుకుగా సాగి లాభిస్తుంది నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి మంచిసమయం వృత్తి ఉద్యోగాల్లో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు ఈ వారం చేయడం మంచిది. ఆరోగ్యం ఇదివరకటికంటే బాగా ఉన్నా జీర్ణ సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును కుటుంబ వ్యవహారాల్లో కొన్ని మార్పులు వస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సాంఘిక కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా)

ఈవారం కూడా అంత ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పడానికి అవకాశంలేదు వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి భాగ స్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి వ్యాపారంలో భారీ ఎత్తున మార్పులు చేయడానికి సమయంకాదు అధికారులవలన జరుగవలసిన పనులు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి వృత్తిలో సాటివారితో పోటీ పెరిగినా ఆదాయం కూడా పెరగగల సూచనలు ఉన్నాయి ఉద్యోగంలో పెద్ద మార్పులేమీ రావు కోర్టు వ్యవహారాల్లో ఇంతవరకు ఉన్న వ్యతిరేకత తగ్గవచ్చును ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. మిత్రుల కార్యాలను సాధిస్తారు ఆర్థికంగా యిబ్బంది ఉండదు

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉన్నా అశ్రద్ధ కూడదు. కుటుంబ కార్యక్రమాల్లో కొన్ని మార్పులు వస్తాయి. విలువైన వస్తువులు కొంటారు.

మిథునం :

(మృగశిర 3, 4 పా ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా)

ఈ వారం సామాన్యంగా ఉంటుంది కొన్ని హఠాత్పరిణామాల వలన మీ వ్యూహాలు తలక్రిందులు కావడం వలన మీరు దిగ్భ్రాంతులు కాగలరు గాని, మీ ఆత్మ విశ్వాసమే మిమ్మలను కాపాడుతుంది సాహసముతో కూడిన యే వ్యవహారమూ తల పెట్టడం మంచిదికాదు భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును కాని, వాటివల్ల ఏ కార్యక్రమమూ ఆగిపోదు. వృత్తి ఉద్యోగాల్లో చెప్పతగిన మార్పులు రావు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది ఉష్ణాధిక్యత వలన అనారోగ్యం చేస్తుంది. రాజకీయాల్లో వ్యయప్రయాసలమీద విజయాన్ని సాధిస్తారు. ప్రయాణ సూచనలు ఉన్నాయి

స్త్రీలకు—వార ప్రారంభంలో ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

వారం ప్రారంభంలో పూర్తిగా అనుకూలంగా ఉన్నా వారాంతానికి కొన్ని చికాకులు కలిగే సూచనలు ఉన్నాయి వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలించడం వలన ఆదాయం పెరుగుతుంది ఆదాయంతోపాటు వ్యయం కూడా పెరగడం వలన మీరు సాధించిన అభివృద్ధి సంతృప్తిని కలిగించదు వృత్తిలో పోటీ చాలావరకు తగ్గుతుంది ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది మీ అభిప్రాయాలకు అధికారుల ఆమోదం లభిస్తుంది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాహిత్యరంగంలో మీ కృషి సాగుతుంది పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు అధిక వ్యయం చేస్తారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

యోగవంతమైన కాలం ప్రయత్నించిన ప్రతి పనీ కష్టంలేకుండా నెరవేరి లాభిస్తుంది ఇంత వరకు ఆందోళన కలిగిస్తున్న వ్యవహారాలు కూడా మీకు అనుకూలంగా పరిష్కారం కావచ్చును వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అంత బాగా ఉండవు. వృత్తి ఉద్యోగాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ఆదాయం కూడా పెరుగుతుంది. ఉద్యోగరీత్యా చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వారాంతంలో చేయడం మంచిది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది రాజకీయాల్లో ప్రోత్సాహం ఉంటుంది. ప్రతి పక్షాల్లో చీలికలు రావడం వలన మీకు మార్గం నిష్కంటకం అవుతుంది.

స్త్రీలకు—వారం మధ్య నుంచి ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో కొన్ని భేదాభిప్రాయాలు రావచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

అన్ని వ్యవహారాల్లోను అనుకూల వాతావరణం కన్పిస్తున్నప్పటికీ ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా నష్టం తప్పదు వృత్తి వ్యాపారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి మీరు ఇదివరకు ప్రయత్నము చేసిన పనులు ఇప్పుడు ఒక స్నేహితుని మూలంగా నెరవేరగల సూచనలు ఉన్నాయి వృత్తి ఉద్యోగాల్లో ఉన్న చికాకులు క్రమంగా తగ్గుతాయి అనుకోని ఖర్చులు చేయడంవలన ఆర్థికంగా కొంత ఇబ్బంది రావచ్చును ఆరోగ్యం బాగానే ఉంటుంది కొంతమంది బంధువులు కాళ్లమీద పడి వేళ్లు కొరికే విధంగా ప్రవర్తించడంవలన కొన్ని చికాకులు వస్తాయి విద్యారంగంలో మీ కృషికి ఆటంకాలు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా బలహీనత కన్పిస్తుంది ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాల)

ఈ వారం విశేషమైన ప్రయోజనం ఏమీ కలగకపోయినా గడచిన కొద్ది వారాల కంటే బాగా ఉంటుంది. వ్యాపారంలో మామూలుగా జరిగే వ్యవహారాలకు కూడా కొన్ని ఆటంకాలు రావడం వలన అవసరమైన వ్యయం చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును వృత్తిలో పోటీ పెరిగే సూచనలు ఉన్నాయి ఉద్యోగంలో మార్పుల కోసం ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు ఉన్నదానితో తృప్తి పొందడమే ప్రస్తుతానికి మంచిది కోర్టు వ్యవహారాల్లో కొంచెం అనుకూలత లభిస్తుంది ఆరోగ్యం బాగా ఉన్నా అశ్రద్ధ చేయకూడదు వారం మధ్యలో స్వల్ప ధనలాభం కలుగుతుంది బంధుమిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువుల కార్యాల్లో విజయాన్ని సాధిస్తారు. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ప్రతి వ్యవహారమూ ఆదర్శప్రాయంగా నెరవేర్చాలి. అని ప్రయత్నించడంవలన మీరు కొం

—ఈ వారము ధరలు—

ధాన్యం ధరలో పెద్ద మార్పులు రావు అపరాల ధరలు కొంచెం పెరిగే సూచనలు ఉన్నాయి బెల్లం ధర వారం ఆఖరున కొంచెం తగ్గవచ్చును నూనె, నువ్వుల ధరలు తగ్గుతాయి అలంకార వస్తువుల ధరలు తగ్గుతాయి

అదనంగా శ్రమ పొందవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో మీకు ఇంతవరకు పోటీగా ఉన్నవారు ఏవో కారణాలచేత బలహీనపడడంవలన మీ భవిష్య దభివృద్ధికి మార్గం నిరాటంకం అవుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో స్వల్ప ధన లాభం రాగల సూచనలు ఉన్నాయి వృత్తి ఉద్యోగాల్లో ఆర్థికంగా ప్రయోజనం లేకపోయినా పలుకుబడి మాత్రం పెరుగుతుంది ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది వారం ప్రారంభంలో అనవసరమైన ఆందోళన కలగవచ్చును. ప్రేమ వ్యవహారాల్లో అనుకూలత ఉంటుంది

స్త్రీలకు—ఆరోగ్యం అంత బాగా ఉండదు కుటుంబ వ్యవహారాల్లో కొన్ని చిక్కులు, వాటి వలన ఆందోళన పొందుతారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వారం మధ్యలో కొద్ది చికాకులు ఏర్పడినా మొత్తంమీద ఈ వారం బాగా ఉంటుంది వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి భారీ ఎత్తున చేసే వ్యాపారాలు లాభిస్తాయి. భాగ స్వాములతో కలసి చేసే వ్యాపారాలు కూడా బాగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాల్లో అనుకూలత, ఆదా యము రెండూ పెరుగుతాయి ఇంతవరకు మీరు రాదనుకొన్న డబ్బు కూడా అందగల సూచన లున్నాయి వారం ప్రారంభంలోనే కొంచెం అనా రోగ్యం చేస్తుంది రాజకీయాల్లో ఎదురుచూడని ప్రోత్సాహం లభిస్తుంది సాహిత్యరంగంలో మీ కృషి ఫలించవచ్చును అన్ని వ్యవహారాల్లోను ధైర్యంగా వ్యవహరించవలసిన సమయం. సత్పురు షుల సహవాసం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సాంఘిక వ్యవహారాల్లో గౌరవాన్ని పొందుతారు సంతోషం సౌఖ్యం లభిస్తాయి.

మకరం :

(ఉషా 2 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

సాహసించి ఏపనీ చేయడానికి వీలులేని సమ యము వృత్తి వ్యాపారాలు, అగ్నిపర్వతాలవలె పైకి ప్రశాంతంగా కన్పిస్తాయి కాని, ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కష్ట నష్టాలకు లోను కాక తప్పదు డబ్బు యిచ్చి పుచ్చుకోవడాల్లో తగా దాలు వచ్చే సూచనలు ఉన్నాయి భాగస్వాములతో భేదాభిప్రాయాలు రావడంవలన కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు నిలిచిపోవచ్చును వృత్తి ఉద్యోగాలు కూడా సంతృప్తికరంగా ఉండవు నిష్కారణంగా పై అధికారుల మందలింపులకు గురికావలసి వస్తుంది ఆరోగ్యం బాగా ఉన్నా వారం మధ్యలో మానసికాందోళన కలుగుతుంది కుటుంబ కార్య క్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి రాజ కీయాల్లో ప్రతిపక్షాల బలం పెరుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం గతవారం కంటే బాగా ఉన్నా అశ్రద్ధ చేయకూడదు కుటుంబ కార్య క్రమాలు మామూలుగా జరుగుతాయి.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1,2,3 పా.)

ఈ వారం బాగానే ఉంటుంది. వృత్తి ఉద్యో గాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. వ్యాపారంలో పనులు అనుకొన్న దానికంటె చురుకుగా సాగడం వలన ఆదాయం కూడా పెరగవచ్చును. వ్యాపా రంలో మీ అభిప్రాయాలను అమలుపర్చడం కంటే భాగస్వాముల సలహాలను పాటించడం మంచిది వృత్తి ఉద్యోగాల్లో మార్పులు రావు ఉద్యోగంలో హోదా పెరగగల సూచనలు ఉన్నాయి వారాం తంలో అనారోగ్యం చేయవచ్చును సాంఘిక వ్యవహా రాల్లో మీకు అనుకూలంగా మార్పులు వస్తాయి బాధ్యతతో కూడిన కార్యక్రమాలను నిర్వహించ వలసి వస్తుంది. సత్పురుషుల సహవాసం లభి స్తుంది వృత్తిరీత్యా ప్రయాణ సూచన లున్నాయి. వారాంతంలో మానసికాందోళన కూడా కలగ వచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అనవసర వ్యయం జరుగుతుంది. సాంఘిక కార్య క్రమాలు వాయిదా వేయడం మంచిది.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

మీకు సహాయం చేసేవారికి కొన్ని యిబ్బం దులు రావడం వలన మీరు కూడా కొన్ని చికాకు లకు గురి కాగలరు వృత్తి వ్యాపారాల్లో పరిస్థితి అనుకూలంగా ఉన్నా మీరు పొందవలసిన ప్రయో జనాన్ని పొందలేరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఆదాయం పెరగగల సూచనలు ఉన్నాయి వృత్తి ఉద్యోగాల్లో ఇతరులు చేసిన పొర బాటు వలన మీరు కూడా కొంత బాధ పొందు తారు వృత్తిరీత్యా అధికులతో పరిచయం లభి స్తుంది. కోర్టు వ్యవహారాల్లో క్రమంగా అను కూలమైన మార్పులు రావచ్చును ఆరోగ్యం సామా న్యంగా ఉంటుంది కుటుంబ కార్యక్రమాలు కొద్ది మార్పులతో జరుగుతాయి వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధుమిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

జన్మదినఫలం

జూన్-12

మీ జీవితంలో ముఖ్యమైన సంవత్సరాల్లో ఇది ఒకటి ఇంతవరకు ఆశయాలుగా మీ వూహా లోకంలో ఉన్న విషయాలు కార్యరూపాన్ని ధరించే సమయం సంవత్సర ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రాను రాను పూర్తిగా అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీకు అనుకూలమైన మార్పులు వాటంతట అవే వస్తాయి వ్యాపారంలో మీరు వూహించినదానికంటే బాగా లాభించుటకు అవకాశం ఉన్నది. వృత్తిలో పూర్తిగా అనుకూల వాతావరణం ఏర్పడి ఆదాయం పెరుగుతుంది ఉద్యోగస్థులకు ఉన్నత స్థానము లభించుటకు మంచి అవకాశము ఉంది కేవలం ఆదాయమే కాకుండా విజయాన్ని సాధించామనే సంతృప్తికూడా కలుగుతుంది ఆరోగ్యం బాగా ఉంటుంది బంధువులకు సంబం ధించిన వ్యవహారాల్లో చికాకులు వస్తాయి కుటుంబ వ్యవహారాలుకూడా అంత బాగా ఉండవు. విద్యార్థు లకు క్లాసు రావచ్చును.

జూన్-13

అప్పుడప్పుడు కొద్ది చికాకులు కలిగినా మొత్తం మీద ఈ సంవత్సరం బాగా ఉంటుందని చెప్ప వచ్చును వృత్తివ్యాపారాల్లో స్వల్పంగా ఆదాయం పెరగవచ్చును గాని దాని నిమిత్తం మీరు పొందవలసిన ప్రయాస చాలా ఉంది భారీ ఎత్తున చేసే వ్యాపారాలు కొద్దికాలంపాటు వాయిదా వేయటడం మంచిది వృత్తిలో ఆదాయం పెరగకపోయినా అనుకూలత బాగా ఉంటుంది ఉద్యోగంలో విశేష మైన ప్రోత్సాహాన్ని ఆశించడానికి సమయంకాదు కాని చిన్న చిన్న మార్పులు అనుకూలంగా కలగ వచ్చును. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు అందుతూ ఉండడం వలన ఆర్థికంగా ఇబ్బంది లేకుండా గడచిపోతుంది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాలు నిరాటంకంగా నెరవేరతాయి శుభకార్య ప్రయత్నాల్లో అభివృద్ధి ఉంటుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతా ర్థులు కాగలరు. నటీనటులకు వడ్డీ వ్యాపారస్థులకు మంచిసమయం

జూన్-14

ఈ సంవత్సరం అంత బాగా ఉంటుందని చెప్ప డానికి అవకాశంలేదు వృత్తివ్యాపారాల్లో ఏర్పడే చికాకులను సవరించుకొనడంలోనే మీ శక్తిసామర్థ్యాలు వినియోగింపబడుచుండడంవలన, చెప్పదగిన అభివృద్ధిని సాధించలేరు. స్వంత వ్యవహారాలకంటే భాగ స్వాము లతో కలసిచేసే వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి వృత్తిలో పెద్ద మార్పులు రావు. ఉద్యోగంలో స్థాన చలనమునకు అవకాశం ఉన్నది. ఇంతవరకు మీకు వ్యతిరేకంగా ఉన్నా స్థిరాస్థి వ్యవ హారాల్లో అనుకూలమైన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి అప్పుడప్పుడు రక్త సంబంధ మైన అనారోగ్యం చేసు ంది కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. దూర ప్రయా ణాలుచేస్తారు రాజకీయాల్లో వెంటనే ప్రయోజనం లేకపోయినా ప్రతిపక్షాలు బలహీనపడడంవల్ల మీకు ముందుముందు మంచిఅవకాశం ఉంటుంది. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

జూన్-15

ఈ సంవత్సరం గత సంవత్సరంకంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ శ్రమకు

జన్మదినఫలం

తగిన ఫలితం లభిస్తుంది. నూతన వ్యాపారాలు అనుకూలాలంగా ఉంటాయి. భాగస్వాములతో కొన్ని భేదాభిప్రాయాలు రావచ్చును. వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన విద్యతో నిపుణులు కాగలరు. పై అధికారులతో పరిచయం తద్వారా లాభం కలుగుతుంది. మీరు ఎంత పొదుపుగా ఉందామని అనుకున్నా అనవసర వ్యయం చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. కోర్టు వ్యవహారాల్లో ఉన్న చికాకులు ఇంకా తొలగే సూచనలు లేవు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కొంచెం అభివృద్ధి ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో పలుకుబడి లభిస్తుంది. సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి పరిగణన లభిస్తుంది విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు జనవరి ఫిబ్రవరి నెలల్లో అధికాదాయం స్వల్ప అనారోగ్యం

జూన్-16

అన్నివిధాలా అనుకూలంగా ఉండే సమయం సంవత్సర ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు తద్వార ధనలాభం కలుగుతాయి. అధికారులవలన జరుగవలసిన పనులు సులభంగా నెరవేరుతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలుచేయడానికి మంచిసమయం వృత్తిఉద్యోగాల్లో ఆదాయమూ, పలుకుబడికూడా పెరుగుతాయి. ఉద్యోగులకు ఉన్నత స్థానము లభించవచ్చును. ముఖ్యమైన వ్యవహారాలు పరిష్కరించడానికి తగిన కాలం. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలతలభిస్తుంది రాజకీయాల్లో శత్రుప్రాబల్యం పెరుగుతుంది కాని మీ కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగిపోతాయి. బాధ్యతగల పదవికి ఎన్నుకోబడే సూచనలు ఉన్నాయి. ఇటువంటి అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేస్తే తరువాత విచారించక తప్పదు విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.


జూన్-17

ఈ సంవత్సరం మీ ఓర్పుకు, నేర్పుకు పరీక్షా సమయం ప్రయత్నించిన పనులు కొంత శ్రమ మీద నెరవేరతాయి కాని సంవత్సరం అంతటా ఏదో ఒకవిధంగా ఆందోళన కలిగించే పరిస్థితి ఉంటుంది వృత్తివ్యాపారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు వ్యాపారంలో మీరు వూహించని చిక్కులు హఠాత్తుగా రావడం వలన కొన్ని వ్యవహారాలు నిలచిపోవచ్చును. సాహసముతో కూడినవ్యవహారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో సామాన్యవిషయాలకుకూడా ఏవో ఆటంకాలువస్తాయి. ఆకారణంగా అధికారుల ఆగ్రహానికి గురి కాగలరు ఉన్నత స్థానంకోసం ప్రయత్నించేయడానికి ఇది సమయం కాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు శ్రమమీద నెరవేరుతాయి. విద్యార్థులు మొదటునుంచీ శ్రద్ధగా చదవడం మంచిది.

జూన్-18

ఈ సంవత్సరం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అంతగా ప్రోత్సాహం ఉండదు. కాని, నష్టం కలిగే సూచనలుకూడా లేవు. నూతన వ్యాపారాల్లో స్వల్ప లాభం రాగలదు. రాబోయే సహాయాన్నినమ్మి ఏ వ్యవహారమూ ప్రారంభించుట మంచిది కాదు వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సాధారణంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాల్లో సంవత్సర ప్రారంభంలో మామూలుగా ఉన్నా సంవత్సరాంతానికి అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది స్థిరాస్థి వ్యవహారాల్లో ఆకస్మికంగా కొన్ని చిక్కులు రావచ్చును. అప్పుడప్పుడు అనారోగ్యం చేస్తుంది బంధువుల వ్యవహారాల్లో జోక్యం చేసుకుని శ్రమపడినా నిష్ఠూరం తప్పక పోవచ్చును రాజకీయాల్లో ప్రతిఘటనఉన్నా మీ స్థానాన్ని నిలబెట్టుకొంటారు. మీకు సంబంధించిన వ్యక్తులే మీ వస్తువులను దొంగలించే ప్రమాదం ఉంది. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు అనుకూలంగా ఉంటాయి. ★

ఫిలిప్స్ అసలు
మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
కుటుంబమునకంతటికి
ఆదర్శప్రాయమైన
పిత్తరస విరేచనకారి



లక్షలాది ప్రజలు ఈ నమ్మకమైన పద్ధతిలో ఉపశమనము పొందుచున్నారు.

నమ్మకమైన పిత్తరస విరేచన ఔషధముగా ప్రపంచమందంతటా లక్షలాది ప్రజలచే గుర్తించబడినది. అసలైన మిల్క్ ఆఫ్ మెగ్నీషియా ఒక్కటే.

మలబద్ధము, దాని ననుసరించి కలిగే అనేక అనారోగ్య బాధలకు సురక్షితమైన, సంపూర్ణ ఉపశమనము కల్గించుటకు మిల్క్ ఆఫ్ మెగ్నీషియాని మించిన సాధనము మరియొకటి లేదు. కుటుంబమున కంతటికి సుఖ విరేచనకారి. ఫిలిప్స్.



రిజిస్టర్డు వాడుకదారునిచే తయారుచేయబడినది.
దేవ్ మెడికల్ స్టోర్స్ (మాన్యుఫాక్చరింగ్)
ప్రైవేట్ లిమిటెడ్.

ప్యూర్టోరికో - డొమినికన్ కథ



జువాన్ బోబో

వ్యురీ మొద్దాబ్బాయని, అతన్నందరూ జువాన్ బోబో అని పిలిచేవారు.

వాళ్లమ్మతో ఊరి పొలిమేర దగ్గర, కొండచరియ మీద ఉండేవాడు. ఒకరోజున వాళ్లమ్మ అతన్ని ఊళ్లోకి వెళ్లి కొంచెం మాంసం, కొన్ని సూదులూ, కొంత 'మొలాసెస్'(గట్టి చెఱకు పానకం), కొనుక్కురమ్మని పంపింది. జువాన్ బోబో గాడిదమీద బుట్టలుకట్టి ఊళ్లోకి వెళ్లాడు. అక్కడ వింతలూ, విశేషాలూ చూస్తూ చివరికి కొన్న సామానంత గాడిద బుట్టల్లో పెట్టటానికి సిద్ధమయ్యాడు. ముందు మాంసం పొట్లం విప్పి ఒక బుట్టలో ఉంచాడు. మొలాసెస్‌ని దాని మీద పోశాడు. సూదుల్ని రెండో బుట్టలో ఉంచి గాడిదెక్కి ఇంటికి బయలుదేరాడు.

ఎండ బాగా కాస్తోంది. చెరుకు పానకం వాసన తగిలిన ఈగలు బుట్టలమీద, బోబోమీద ముసురుకున్నాయి. చిరాకు పుట్టిన జువాన్ వాటిని దులుపుకోలేక విసిగిపోయాడు. ఎలాగయితేనేం, ఇల్లు చేరుకుని మాంసం తల్లి చేతికి అందించాడు.

"సూదులూ, మొలాసెసూ ఏవి?" అని అడిగిందావిడ.

"బుట్టలో" అన్నాడు బోబో.

కాని ఆవిడ ఎంత చూసినా అవి కనిపించనే లేదు. ఎందుకంటారా? ఎండ వేడికి, కరిగి కారిపోయాయి మొలాసెస్; బుట్ట సందుల్లోంచి జారిపోయాయి. సూదులు!

"ఛీ, మొద్దూ!" అని కోప్పడింది తల్లి.

బోబో ఆలోచించాడు. ఈగ

భారీయెత్తున దేశరక్షణకు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి


కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!



వంతుకంటె! ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుచుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనం ఫలితముగా నిరూపించబడినది. ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని వివేకవమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోయిన ఆహారపు తునకలను తీసివేస్తుంది. పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు ఇష్టపడతారు ఎందుకంటె దాని తీపి ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి.

మీకు పొడి కావాలంటే, మీ ఆకారమునిచ్చిన మీరు కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు...ఒక తళ్కు తెలుపు వస్తుంది.

కాల్గేట్‌తో క్రమంతప్పకుండా పళ్లు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును



కోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ ఇతర పళ్ల తోముకొనే క్రీమ్ కన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

DD.8.38 TEL.

జువాన్ బోబో

...తో యుద్ధం చేసిన సంగతి జ్ఞాపకం వచ్చింది. "అమ్మా! కంగారు పడకు! నేను రేపు జడ్జిగారి దగ్గర కెళ్ళి దొంగల్ని శిక్షించమని చెప్తాలే!" అన్నాడు.

మర్నాడు జడ్జిగారి దగ్గర కెళ్ళి మొరపెట్టుకున్నాడు. దారిలో కొందరు నల్ల ముసుగులు వేసుకున్న ఆడవాళ్లు తన మొలాసెస్ నంతా పూర్తి చేశారని ఫిర్యాదు చేశాడు. వారిని శిక్షించాలన్నాడు.

"నల్లముసుగులున్న ఆడవాళ్లా" అని అడిగాడు జడ్జిగారు. "ఎవరు వాళ్లు? ఎక్కడ్నుంచొచ్చారు?" జువాన్ బోబో సంగతి తెలుసు కాబట్టి నవ్వడం మొదలు పెట్టాడు. బోబో చుట్టూ చూచాడు. అప్పుడే బల్లల మీద వాలుతున్న రెండు ఈగలు కనిపించాయి.

"అవిగో రెండు! నా వెంట వచ్చేసుంటాయి!" అన్నాడు.

జడ్జిగారు అన్ని వైపులా చూశాడు. ఇద్దరు మనుషుల బదులు రెండు ఈగలుకనిపించాయి,నవ్వాగ లేదు, ఆయనకి కళ్లలో నీరుకూడా నిలిచింది.

"బోబో!" అన్నాడు చివరికి ఆయాసపడుతూ, "శిక్ష నువ్వే విధించు. వెంటనే సీ కర్రతో వాటిని ఒక్క దెబ్బ కొట్టు. ఇప్పుడయినా సరే, లేక ఇక అవి ఎక్కడ వాలినా సరే!"

"అలాగే ప్రభువుగారూ!" అన్నాడు జువాన్ బోబో - అన్న తడవగా కర్ర ఎత్తి జడ్జిగారి నెత్తి మీద ఒక్క దెబ్బ వేశాడు - రెండు (ఇద్దరా?) నల్లముసుగులు వేసుకున్న ఆడవాళ్లు అప్పుడే జడ్జిగారి బట్టతలమీద వాలాయి మరి! ★



జరిగిన కథ

అదృష్టం వున్నా, ఆనందానికి నోచుకొని వృద్ధ వ్యాపారి సుబ్బయ్య బదిలీ అయిన వ్యవసాయ డెమాన్‌స్ట్రేటర్ రామారావుకు వాళ్ళయింట్లో గది అద్దెకు దొరుకుతుంది


2

రామనగరంలో రైల్వే స్టేషను, ఆ చిన్న పల్లెటూరుకు తగ్గట్టుగానే చిన్నది ఆ స్టేషనులో ఒక చిన్న హోటలుంది. ఆ హోటలు నడిపే ఆసామి పేరు దుర్గయ్య ఇడ్లీ పప్పు రుబ్బడంలో కండలు తిరిగిన శరీరంతో, నలభై అయిదంగుళాల ఛాతీతో నల్లగా తుమ్మ మొద్దులా ఉండే దుర్గయ్య, పైకి ఎంత భీకరంగా కన్పిస్తాడో, అంత మంచి హృదయం కలవాడని చెప్పడానికి చాలా నిదర్శనాలున్నాయి స్నేహం, పరోపకారం అనేగుణాలు అతనిలో నిండుగా, దండిగా ఉన్నాయి స్నేహితులెవరో వచ్చి అతని హోటల్లో ఏం తినిపోయినా డబ్బడగడు ఎవరైనా ఆపదలలో ఉన్నారంటే, వారి నెలాగైనా ఆదుకోకుండా ఉండలేడు ప్రస్తుతం, అతని గదిలో నిద్రిస్తున్న ప్రసాద్ అనే ఇరవై రెండేళ్ళ యువకుడు సుమారు నెల రోజుల క్రితం రామనగరం స్టేషనులో, విపరీత పరిస్థితులలో అతనికి తారసపడితే, అతనికి రెండురోజులనుండి భోజనంలేదని గ్రహించి, వెంటనే భోజనం పెట్టించి తన రూముకు తీసుకు వెళ్ళి ఆదరించి అతని మంచి చెడ్డలు కనుక్కున్నాడు. ప్రసాద్ తను ఏకాకని, బి ఏ పాసయి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నాననీ, ఎక్కడా ఉద్యోగం దొరకలేదనీ, తల వద్దనున్న డబ్బు అయిపోవడం వల్ల ఇబ్బందులలో చిక్కుకున్నాననీ చెప్పాడు కాని ప్రసాద్ యొక్క ఖరీదైన బట్టలూ, రిస్టువాచీ, గోల్డు ఫ్లేకు సిగరెట్లు తాగే అలవాటూ చూసి, దుర్గయ్య అతను పెద్ద కుటుంబంలోంచి వచ్చిన కుర్రాడని గ్రహించి ప్రసాద్‌కు ఉద్యోగం దొరికే దాకా తనవద్ద ఉండమనీ, అతనికి కావలసినది తననడిగి తీసుకోవచ్చుననీ, ప్రసాద్‌కు ఉద్యోగం దొరికాక తనకు తిరిగి ఇచ్చెయ్యవచ్చునని ఏర్పాటు చేశాడు. రోజూ ప్రసాద్ దుర్గయ్య తెచ్చి యిచ్చే న్యూస్‌పేపర్లో 'కావలెను' లన్న ప్రకటనలు చూస్తూ కాలంగడుపుతున్నాడు కాని, ఆ ఉద్యోగాల ప్రకటనల్లో ఒక్కటీ ప్రసాద్‌కిగాని దుర్గయ్యకుగానీ నచ్చక పోవటంవలన ఈ నెల రోజులనుండీ ప్రసాద్ ఒక్క దరఖాస్తైనా పడెయ్యలేదు

దుర్గయ్య గది, దుర్గయ్య హోటలుకి వెనుకగా ఉంది. ఆ గది, పేరుకు దుర్గయ్యది కాని, దానిలో దుర్గయ్య ఉండే కాలం తక్కువేనూ. అది తరచూ దుర్గయ్య మిత్రులు పేకాట ఆడే చోటు. ఒక్కొక్కప్పుడు 'రిహార్సల్సు' రూము, ఎందుకంటే దుర్గయ్య ముఖ్య స్నేహితుడు గిరిబాబు గొప్ప 'యాక్టరు'. అతన్ని 'నటుడు', అని తెలుగులో చెప్పక పోవడానికి

మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుక్తమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి సాటదగినది. నివియా... ఇప్పుడే!

నివియా—వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Aiyars C-248-TEL

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

జగదాంబగారు కొళాయివద్ద మరచెంబులో నీళ్లు పట్టుకుంటూ కమలకూ, విమలకు, కలకత్తా మహిళాసభ చేస్తున్న కార్యకలాపాలమీద చిన్న లెక్చరిచ్చింది ఆమెకు లెక్చర్లివ్వడం పుట్టుకతో వచ్చిన కళ లెక్చరు మొదలెట్టిందంటే ఆమె తన పరిసరాలు మర్చిపోతుంది ఆమె లెక్చరులో ఎంత ఆకర్షణ ఉందంటే, అది విన్నవారు కూడా తమ పరిసరాల్ని మర్చిపోతారు. అలాగే ఈ ముగ్గురూ, కొద్ది నిముషాలు వైమరచిన స్థితిలో ఉన్నప్పుడు, వారికి గంటకొట్టడం, రైలు కుయ్యడం, గార్డు విజిల్ వెయ్యడంలాటి విషయాలు అసలు పట్టలేదు.

రైలు కదిలింది అది కదలడం విమల చూసి, "అయ్యో ! రైలు !" అంది తక్కినవా రిద్దరూ కూడా చూశారు వీరు గార్డు పెట్టెకు అవతలగా ఉండడంవల్ల గార్డు వీరిని చూడలేదు పైగా అప్పటికి జండా వూపడం అయిపోయి లోపలికి వెళ్లిపోయాడు రైలు సెకన్నమీద వేగం అందుకుంటోంది. మరొక సమయంలో అయితే జగదాంబగారు రైలు వెళ్లిపోయినా ఖంగారుపడవలసిన వ్యక్తి కాదు. ఆమె కలకత్తా మహిళాసభ కార్యదర్శి ఎలాటి క్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కొగల సాహసి ! కాని, ఆ వెళ్లిపోతున్న రైలులో ఆమె బిడ్డలున్నారు ఆమెలోని మాతృస్వరూపం బిడ్డల కోసం కొట్టుకుపోయింది ఆమె తొందరగా పరిగెత్తింది కాని, రైలు కదుల్తూనే మంచి వేగం అందుకోవడంవల్ల రైలు అందే అవకాశంలేదు "అయ్యో ! పిల్లలుండిపోయారు" అని అరిచింది ప్లాటుఫారముమీద వాళ్లంతా ఆమెవైపు చూసి, ఆమె పడుతున్న ఖంగారూ, వణుకూ చూశారు పరిస్థితి గ్రహించారు ఆమె "స్టేషనుమాష్టరుగారూ రైలాపండి !" అని పెద్ద కేకవేసి, తెలివి తప్పి పడబోయింది కమలా, విమలా ఏడ్చెయ్యబోతున్నారు.

ఆ సమయంలో కొద్ది దూరంలో పచారు చేస్తున్న ప్రసాద్ వీరి ఖంగారు చూసాడు ఇక రెండు సెకన్లలో రైలు ఫ్లాటుఫారము దాటిపోతుందనగా ప్రసాద్ పరిగెట్టాడు అరవైమైళ్ల వేగంలో పరిగెట్టి, మధ్యలో అడ్డంవచ్చిన మనుష్యులమీద ఒక 'లాంగ్ జంప్', రెండు 'హై జంప్' లు చేసి తారాజువ్వలా ఎగిరి గార్డుపెట్టె తలుపు పట్టుకున్నాడు మరుక్షణంలో లోపలికి దూకి గొలుసు లాగాడు వెంటనే రైలాగింది


గార్డుతో ఒక ఫస్టుక్లాసు ప్రయాణీకురాలు ఫ్లాటుఫాగముమీద ఉందని చెప్పి, నేలమీదకు దూకి జగదాంబగారి వద్దకు పరిగెత్తాడు

అప్పటికి ముగ్గురూ కండ్లవెంట నీళ్లు కార్చేస్తున్నారు "పిల్లలుండిపోయారు" అని గోల పెట్టుతున్న జగదాంబగారి, ప్రసాద్ వచ్చి, "రైలాగింది మీరు వచ్చి ఎక్కండి" అని చెప్పడంతో ప్రాణం లేచివచ్చింది కమలా, విమలా అతనివైపు విప్పారిన మొహాల్తో చూశారు ప్రసాద్ వారు ముగ్గురూ ప్లాటుఫారంకు కొద్ది దూరంలో ఉన్న రైలు వద్దకు వెళ్లారు జగదాంబగారు ప్రసాద్‌కు ఎన్నో కృతజ్ఞతాభివందనలు సమర్పించి, తన కంపార్టుమెంటు ఎక్కింది ఆమె ద్వారం వద్ద నుల్చుని, "నిజంగా ఇవాళ గండం గడిచింది. వస్తానమ్మా " అని అక్కచెల్లెళ్లతో చెప్పి "మీరు రైలాపించకపోతే నాపని ఏమయ్యేదో భగవంతుడికే తెలుసు" అని ప్రసాద్‌తో అని, ఇంత గొడవ జరిగినా లేవకుండా నిద్రపోతున్న తన పిల్లలకేసి సంతృప్తిగా చూసింది

గార్డు విజిల్‌వేసి, జండా వూపసాగాడు రైలు కూత కూసి కదిలింది. అప్పుడు జగదాంబగారికి చటుక్కున ఒక విషయం స్ఫురించింది. ప్రసాద్ వైపు చూస్తూ "నువ్వు మీనాక్షిగారి అబ్బాయివి కదూ !" అని రైలు వెళ్ళిపోయన్న హడావిడిలో కొన్ని మాటలు గాలిలో కలిసిపోతుంటే ఆమె అనడం, ఆ మాటలకు ప్రసాద్ చిన్న చిరునవ్వు

ఋజువైన పామొలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి





పామొలివ్ పెర్‌ఫ్యూమ్డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది నిడుపైన, ఒత్తుగావున్న జుత్తు పామొలివ్‌తో సహజంగా అమరుతుంది. మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబి, లవెండర్, మల్లె.



పామొలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది దీనిని ఉపయోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూడుతుంది. పామొలివ్ యొక్క అపారమైన పరిపోషక నురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామొలివ్ ఎంచుకొంటారు

PLH-50.1 TEL.




పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1.25న పై. లకు మాత్రము వి. పి గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A W P)
P B 86 JULLUNDUR CITY

నాణ్యత మరియు పొదుపు కుటుంబం అంతటికి



కాల్గేట్
బహుళ విధోపయోగ టాల్క్
అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది!

మనసున మల్లెలు

నవ్వుకోడం, కమలా, విమలా ఆమెకు నమస్కరించి, చేతులూపుతుంటే రైలు పూర్తిగా వెళ్ళిపోవడం జరిగింది మిగిలింది వీళ్ళు ముగ్గురేనూ, దిగి రాగానే వారు

"భలేపని జరిగింది! ఈయన సాహసించకపోతే రైలు తప్పిపోయి ఆవిడ నానా అవస్థలూ పడేది" అంది కమల

"అవును పాపం! మీరు దేవుడిలా వచ్చి రైలాపించారు" అంది విమల, తమతో నడుస్తున్న ప్రసాద్‌తో.

"అబ్బే! ఇందులో పెద్ద విశేష మేముంది లెండి" అన్నాడు ప్రసాద్ కమలను ఓరకంట చూస్తూ ఆమెకూడ తనవైపు, చక్కని నీలాల దృక్కులను బరువుతూ రెండడం గమనించాడు

కొద్ది నిముషాలు కమలా, విమలా, ప్రసాద్ సాహసాన్ని పొగడుతూంటే, ప్రసాద్ అదేమీ ఘనకార్యం కాదని, తనకు చిన్నప్పటినుంచి రైళ్ళాపడం అంటే చాలా సరదా అని, ఆరోజు కూడా తనేమీ కష్టపడలేదనీ, ఇకముందెప్పుడైనా రైలాపవలసి వస్తే తన చెవిని వేస్తే చాలునని వచ్చి ఆపేస్తానని అన్నాడు ముగ్గురూ విడిపోబోతున్న సమయంలో కమలా, విమలా కూడా ఒక్కసారి, "అరె! ఫ్లాస్కు!" అని, "రైలులో ఉండిపోయింది!" అనుకుని "చాలా పొరపాటయిపోయిందండీ, మీ ఫ్లాస్కు రైలులో ఉండిపోయింది" అన్నారు ప్రసాదుతో, డిగాలుపడ్డ మొహాలతో

"ఉండనివ్వండి ఏమీ ఫరవాలేదు నా దగ్గిరింకొకటి ఉంది నిజంగా ఆ ఫ్లాస్కులో కాఫీ ఆమె త్రాగి, ఈ ఖంగారంతా మర్చిపోతారు. ప్రయాణంలో కాఫీలాంటి పానీయం అత్యవసరం" అన్నాడు ప్రసాద్, మనసులో—ఫ్లాస్కు రైల్లో ప్రయాణం చేస్తోందని తెలిసినప్పుడు—గిరిబాబు మొహం ఎలా ఉంటుందో వూహించుకుంటూ

కమలా, విమలా కూడా తమ పొరపాటుకి చాలా సిగ్గుపడ్డారు ప్రసాద్ మంచితనాన్ని తాము అతిగా వినియోగించుకుంటున్నామనుకున్నారు ఆ ముగ్గురికీ అంత తొందరగా విడిపోవడం, మనస్సులలో ఇష్టంలేకపోయినా, ప్లాటుఫారము మీదకు వచ్చాక, ఇక విడిపోక తప్పదని విడిపోయారు. ప్రసాద్ వాళ్ళు వెళ్ళిన దిక్కు చూస్తూ, దుర్గయ్య హొటల్లోకి ప్రవేశించాడు తేలిపోతున్న అడుగులతో కొద్ది దూరం వెళ్ళాక, కమల వెనక్కి తిరిగి ఒకసారి తనను చూసి, మళ్ళీ ముఖం తిప్పేసుకోవడం గమనించిన ప్రసాద్, "ఒక కప్పు కాఫీ!" అని హొటలు పైకప్పు ఎగిరేటట్టు అరిచి, ప్రక్కనున్న బెంచీమీద కూర్చున్నాడు అతని మనస్సు చాలాకాలం తరువాత, గొప్ప ఉత్సాహాన్ని పొందింది, ఆరోజు (సశేషం)



ప్యారగాన్

బట్టలు అనేక రకాలలో ఇప్పటికీ సర్వోత్తమం ఎందుచేత?


- శ్రేష్ఠతలో అసమానం-ఇక్కడ గాని లేక విదేశములందుగాని
- లక్షలాది గజములు ఎగుమతి చేయబడినవి మరియు చేయబడును
- అనేక ఉతుకుల తరువాత సహితం కొత్త వాటివలనే వుంటాయి
- మన్నికైనవి మరియు ఖర్చు తక్కువ
- ఇంట్లో సులువుగా ఉతుక్కోవచ్చును!

"టెరిలీన్" సూటింగులు, షర్టింగులు
రేయాన్, నైలాన్ చీరలు, మరియు షర్టింగులు.

ప్యారగాన్ టెక్స్‌టైల్ మిల్స్,
బొంబాయి-13.

PTM. 1045 TEL-EVEREST

తలనొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి ఎందుకనగా అది మందుల కూర్పిక—అచ్చంగ వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగ సంపూర్ణ నివారణ గలిగిస్తుంది

1. అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూర్పిక గలదు
2. అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును వదలించును
3. అనాసిన్ జ్వరమును తగ్గించును.
4. అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును

అనాసిన్


చాలా మంచిది ఎందుకనగా అది
4-విధాల పనిచేస్తుంది

Registered Users GEOFFREY MANNERS & CO LTD

8 బిళ్లలు 18 న.పై. మాత్రమే

రామ చరిత మానస్

తులసీదాసు



తెలుగు ముంగర శంకరరాజు

35

లవకుశకాండ

(పరిశిష్టము)

అట్లు పుణ్యుడు-పునీతుడు పరమ భక్తుడగు శ్రీ కాకభుశుండి జగన్మంగళకరమగు జానకీనాధుని దివ్యచరిత్ర సాంతముగ గరుత్మంతునికి వినిపించెను.

"శ్రీ భుశుండికేసుని వచన
దేఖి రామ పద ప్రీతి
హుయి ప్రసన్నబోలేగరుడ
వాణి పరమపునీత."

పరమ ప్రసన్నుడైన వినతాసుతుడు అప్పుడు వినయ వినమితాంగుడై పరిశుద్ధ వాక్కుల వాయ పోత్తము నిట్లు ప్రార్థించెను—

"ఓ పుణ్యశ్లోకుడా ! సకల విధ శాస్త్ర తత్వార్థ మెరిగిన ఓ భాగవతోత్తమా ! మీ శ్రీముఖము నుండి వెలువడిన సాకేత వాసుని సచ్చరిత్ర సాంతముగ ఆలకించినందున నా సందేహము లన్నియు అంతరించెను నేను పూర్ణ కాముడనైతిని, నా జీవనము ధన్యమయ్యెను, భవదనుగ్రముచే నా చిత్తమిప్పుడు రాగరోగ రహితమై రామభక్తిచే రంజిల్లెను, నా మానసమును మలిన రహితమై భాగీరథీ పుణ్యోదకమువలె పునీత మాయెను

ఓ సాధూత్తమా ! సకల దేశముల సరితా—స్రవంతులు వచ్చి కలసినను సాగరమునకు సంతృప్తి కలుగదు అటులనే నా మనస్సున కింకనూ సాకేతవాసుని సత్కథ మరీ మరీ వినవలెనను ఉత్సాహము అంతకంతకు అతిశయించుచున్నది కనుక నా మనవి మన్నించి,— ఆపై జరిగిన కథ, అనగా వైదేహి వాల్మీకి ఆశ్రమమునకు వేంచేసిన విధము, అవధేశుడు అశ్వమేధయాగము చేసిన తీరు, లవకుశ కుమారుల లావణ్య తేజములు, తదనంతరము స్వామి సాకేత వాసులతో సదేహుడై వైకుంఠ ధామమునకు విజయము చేసిన శుభ వృత్తాంతము విశ్రుత పరచి నన్ననుగ్రహింప వేడుచున్నాను " అని వచించెను

మధురము— మనోహరము— భక్తిసమ్మిళిత మైన పక్షీంద్రుని ప్రార్థనకు కాకభుశుండి గాత్రము ప్రేమానుభూతితో పులకరించెను నిమేష మాత్ర మతడు నిమీలతలోచనుడై ఇంచుక మవునము వహించి, పిమ్మట పరమ ప్రసన్న భావముతో ఇట్లు ప్రసంగించెను—

"వైనతేయా ! రామకథా శ్రవణ కుతూహలముతో నీవు పలికిన పలుకులు నిక్కముగా శ్లాఘింపదగినవి భక్తాగ్రణీ ! నీవు అడిగినట్లు ఆపై జరిగిన సీతారాముల సుందర గాథ సవిస్తరముగ తెలియ జేయుచున్నాను, యథామతి ఆలకించవలసినది

ఖగేంద్రా ! అజుడు, అవినాశి, అకళంకుడు, అద్వితీయుడు అగు ఆ పరబ్రహ్మ అట్లు అయోధ్యలో రామ రూపముతో తొమ్మిది నూరేండ్లు తక్కువగా తొమ్మిది వేల సంవత్సరములు రాజ్యము చేసెను భువన మోహనముగ భూమండలము పాలించుచూ మానవ చర్యలు ప్రకటించుచుండుతరి, బ్రహ్మదేవుడు స్వామికి నారదుని ద్వారా అవతార సమాప్తికి సమయ మాసన్నమైనదని సూచింప జేసెను గరుడా ! ఈ విషయము అతి రహస్యముగా ఇతరులకు తెలియకుండునట్లు దాచబడెను

కోసలేశుని కాశీగమనము

ఇంతలో సూర్య భగవానుడు మకరరాశిలో ప్రవేశించు శుభకాలము సమీపించెను ఆ సందర్భమున స్వామి సోదర సచివసమేతముగా గురువులను దర్శించి— "మహాత్మా ! సూర్యుడు మకరరాశి రాబోవుచున్నాడు, ఈ పర్వకాలము కాశీ క్షేత్రములో గడపి రావలెనని సంకల్పించితిని, క్షేత్ర యాత్రకు ఆశీర్వదించి అనుమతించ వలసిందిʼʼ అని గురువును అర్థించెను

అందుకు మునివరుడు హర్షించి— నాయనా రామచంద్రా ! సత్పురుషులకు క్షేత్ర దర్శనము సదా వాంఛనీయమైనది నీవు నిజ బృందముతో వెళ్లి కాశీశ్వరుని సేవించి రాదలచడము మరీ సంతోషకరము రామా ! ప్రసిద్ధమగు కాశీ పుణ్య తీర్థము సేవించి, మంగళ కరముగ మరలి రమ్ము —అని దీవించి వసిష్ఠుడు కోసలేశుని కాశీ యాత్రను ఆశీర్వదించెను

అవ్విధముగా గురువు అనుమతించిన అనతి కాలమునకే రామనృపాలుడు— రాజ పరివారముతో యాత్ర చేయుటకు సన్నద్ధుడై ముహూర్తము నిర్ణయించెను రథ గజతురగ భట చతుర్విధ సేనాంగములు, రాజసేవకులు, మంత్రులు, పురోహితులు, దేవేరులు, రాజాంతఃపుర స్త్రీలు, పరిజన బంధుజనము యధార్హ రాజలాంఛనములతో తన్ననుసరింప, రఘుకులమణి రామప్రభువు ఒక శుభ ముహూర్తమున తీర్థాటనకై ప్రస్థానము చేసెను

దారిలో వారు అనేక చారిత్రక స్థలములు దర్శించుకొనుచూ, పుణ్య నదులందు గ్రుంకు లిడుచూ, తీర్థములను సేవించుచూ కాశీ నగరము సమీపించిరి ప్రప్రథమున రామాదులు పురమునకు ప్రణమిల్లి— జాహ్నవికి జయము పలికి —నగరములో ప్రవేశించిరి అక్కడ అయోధ్యాధీశుడు అనుజామాత్య స్వజన సమేతముగా భక్తి ప్రతుడై శివధామ మందలి గంగా తీరమున కతి పయ దినములు క్షేత్రా వాసము చేసెను.

సీతానాధుడు సాక్షాత్ ధర్మ స్వరూపుడు అతడు పరమపావని పాపనాశని అగు గంగలో నిత్యము స్నానాదులు చేయుచూ, అఖిలేశ్వరుడగు కాశీ విశ్వేశ్వరుని సేవించుచూ, భక్తి సమాజము లందు పాల్గొనుచూ, యతులను తాపసులను సన్యాసులను వటులను పరివ్రాజకులను దర్శించు కొనుచూ, పురాణ పఠనము చేయుచూ, బ్రాహ్మణులకు సంతర్పణలు చేయుచూ, యాచక కోటికి దానములు చేయుచూ బహు దినములు వారణాసిలో వసించెను అటు పిమ్మట దాశరధి కాశిని వదలి నిజబృందముతో పునః అయోధ్యకు వచ్చి ఆనందించెను

వైనతేయా! అట్లు కాశీయాత్ర ముగించుకొని అయోధ్యకు విజయము చేసిన భానుకుల భూషణుడు— ప్రజానురంజకముగ, ధర్మ సమ్మతముగ, లోక కల్యాణ కరముగ రాజ్యము చేయుచుండెను ఆ రామ రాజ్యములో సకల ప్రాణి కోటి జరా మరణ శత్రు భయములు లేక నిశ్చింతగా సుఖ జీవనము చేసెను ప్రజలు నిత్యము వేదధ్యయన పరాయణులై, ధర్మ సమ్మతముగ సామాజిక వర్తనులై, శుభ కార్యములు నిర్వర్తించుచుండిరి సత్సంకల్పులు శుభ చరిత్రులు శ్రీమంతులు శీలసంపన్నులగు రామ రాజ్యములోని స్త్రీ పురుషులను చూచి సురలోక వాసులు సిగ్గుపడుచుం

డిరి. సకాల వర్షములతో సమృద్ధిగ పంటలు పండి భూతలము నిత్యము సస్య శోభితమై యుండెను. నాగరికులు సజ్జనమైత్రి రాజభక్తి, దైవ భక్తితో ప్రకాశించి ఆధి వ్యాధులు లేక తేజో సంపన్నులై రాణించిరి. పశు పక్ష్యాదులు తమ సహజ వైరభావమును విడనాడి క్షేమముతో సుఖ జీవనము సాగించెను.

గరుడా! కోసలేశుని గుణ గణములను, వారి ప్రజల శీల సంపత్సుఖములను వర్ణింప ఎవరికి సాధ్యము! కాటుక కొండ పొడితో సాగరమును సిరాగా మార్చి, కల్ప తరువును లేఖినిగా చేసి, ఆది శేషుడు— వాణి— బ్రహ్మ— మహేశ్వరులు ఈ భూపత్రముపై సప్త ద్వీప పర్యంతము లిఖించి నను రామరాజ్యము యొక్క వైభవ ప్రాభవములు వర్ణింప జాలరు" అని భుశుండి పలికెను.

శంబూకుని వధ

గరుత్మంతా! రఘుకులమణి రామనృపాలుడు తన ప్రజల నెట్లు న్యాయముగా పాలించెనో అందుకు ఉదాహరణముగ కొన్ని సంఘటనలు వివరించెద. ఆకర్ణింప వలసినది.

"రాజత రామ సభా సహభాయీ
తహా ఆయే ఇహ ద్విజబిల ఖాయీ
పరుష వచన ముఖ కహత పుకారా
హే ఐస బంస బూడ్యో సంసారా"

ఒక దినము అయోధ్యాధీశుడు అనుజులతో అమాత్యులతో ఆత్మీయులతో అధికార బృందముతో రాజ్య సభ నలంకరించి యుండెను. అప్పుడొక వృద్ధ బ్రాహ్మణుడు చచ్చిన తన బిడ్డ శవమును తీసుకొని సభా సమ్ముఖమునకు వచ్చి, దుస్సహ శోక వ్యాకులితుడై రోదించుచూ కాకుత్స్థ కుల గీసకుని— కటు వచనము లాడెను. అతడు తన కుమారుని శవము క్రింద బెట్టి, సభా సదులు వినుచుండగ నెత్తి బాదుకొనుచూ ఇట్లు మొరపెట్టెను—

"అయ్యో బిడ్డా! నీకీ బాల్యమునకే మృత్యువు ప్రాప్తించెనా! మా కడుపు పంటను మా నోముల ఫలమును అకాల మృత్యువు నోట బెట్టుకొనెను. ఇదెక్కడి ఘోరము! రఘుడు దిలీపుడు నహుష మహా రాజులు పాలించిన ఈ పుణ్య భూమిలో ఇట్టి వైపరీత్యమున కేమి హేతువు? వర్ణాశ్రమ ధర్మములకు రక్షలేని ప్రభువు పాలనలో ప్రజలు అపమృత్యువు పాలబడి ఆధి వ్యాధులతో పీడింపబడుదురని పెద్దలు చెప్పుచుందురు. అట్లయిన ఇది రఘుకులజుల రాజ్యము కాదా! ఇక్ష్వాకులు అంతరించిరా! లేకుండిన ఒక భూసుర బాలకుడు మరణించుట, తండ్రి తనయునికి ఉత్తర క్రియలు చేయవలసి వచ్చుట అపూర్వము! వైపరీత్యము!" అని ఆ విప్రుడు పుత్ర శోకాతురుడై ఆక్రందించెను.

ఆ భూసురుని దీనస్థితికి సభికులు కలత చెందిరి, అవధేశుని ఆత్మ క్షోభించెను. ఇంతలో సర్వులకు వినబడునట్లు పై నుండి అశరీరవాణి ఇట్లు పలికెను.

"హే, రామప్రభూ! ఒక శూద్రుడు బొందితో అసురలోకము చేరదలచి వింధ్యాటవిలో తీవ్రముగా తపస్సు చేయుచున్నాడు. ఈ బ్రాహ్మణ బాలకుడు మరణించుటకు ఆ శూద్రుని తపస్సే కారణము. వానిని వధించినచో ఈ చిన్న వాడు జీవించగలడు"

అశరీరవాణి పలుకు లాలించిన పిమ్మట గురు పురోహితులతో చర్చించి, వారి సమ్మతి ప్రకారము ఆ తాపసుని సంహరించుటకు రాముడు నిశ్చయించెను.

శీఘ్రమే రఘువీరుడు ఆయుధపాణియై రథ మారోహించి ధర్మ రక్షణార్థము బయలు దేరెను. నదులు అడవులు గిరి ప్రాంతములు అతిక్రమించి అనతి కాలమునకే వింధ్యాద్రి చేరుకొనెను. లక్కడ నిరాహారముచే కృశించి, జటలు దాల్చి, తేజో విలసితుడై ఒక గుహలో ఉగ్రముగా తపస్సు చేయుచున్న శంబూక శూద్రుని చూచెను. తక్షణమే దాశరథి ధర్మ రక్షణార్థమై వాని తల తెగ గొట్టెను. కానీ, పరమ భక్తుడగు ఆ తాపసికి భక్త చందనుడగు రామచంద్రుడు పరమ పదము ప్రసాదించి ప్రసన్ను డాయెను. అక్కడ— శూద్రుడు నిహతుడయిన మరుక్షణమే ఇక్కడ ద్విజబాలునికి పోయిన ప్రాణములు తిరిగి వచ్చి అతడు సజీవుడయ్యెను.

అనంతరము రఘుపతి నదీనదములు వన విశేషములు మున్యాశ్రమములు దర్శించుకొనుచూ కతిపయ దినములకు అయోధ్య చేరుకొనెను."

శునకము చెప్పిన తీర్పు

"వైనతేయా! సాకేతపతి పాలన కాలమందు జరిగిన మరొక సంఘటన గురించి చెప్పుచున్నాను ఆకర్ణింతువుగాక.

ఒకప్పుడు దశరథాత్మజుడు ధర్మ సింహాసన మలంకరించి ఠీవిగా ఆసీనుడై యుండెను. అప్పుడు కుక్క తల మీద తగిలిన దెబ్బకు రక్తము కార్చుకొనుచూ సభాస్థలికి వచ్చెను. ఆ జంతువు హృదయము ద్రవించునట్లు ఘోరుగ యేడ్చి దీన స్వరమున పృథ్వీపతి నవలోకించి—

"మహారాజా! నేను ఒక బ్రాహ్మణ భిక్షుకుని దురాగ్రహముతో నిష్కారణముగా నా తల పగుల కొట్టెను, ఇప్పటికినీ నెత్తురు కారుచున్నది. ధర్మ ప్రభువులు న్యాయము విచారించ కోరుచున్నాను—" అని మొర పెట్టుకొనెను.

రామనృపాలుడు తక్షణమే రాజ భటులను నియోగించి, ఆ బ్రాహ్మణభిక్షుకుని సభాస్థలికి తెప్పించి— "విప్రుడా! నిరపరాధి అగు కుక్కను యెందుకు కొట్టితివి?" అని ప్రశ్న చేసెను.

అంతట ఆ భిక్షుకుడు— "మహారాజా! ఈ శునకమును నేను కొట్టినది యథార్థమే. అందుకు పెద్ద కారణము కూడ లేదు. నేను ఆకలితో అలసియుంటిని, ఇది నా దారికి అడ్డు వచ్చెను, నేను దుడ్డు కర్రతో తలపై బాదితిని" అని సమాధాన మిచ్చెను.

ఆ పైన ధరణీశుడు సభా సదుల నవలోకించి— ఈ విప్రుని యే విధముగా దండింప వలసి యుండును— అని వారితో ఆలోచింప సాగెను. అప్పుడు శ్వానము ముందుకు వచ్చి— "ప్రభూ! ఈ బ్రాహ్మణుని ఒక దేవాలయమునకో లేక ఒక మఠమునకో అధికారిని చేసిన చాలు. అదియే వీనికి తగిన శిక్ష—" అని సూచించెను.

రఘునాథుడు వెంటనే భూషణాంబరధారు లచే భూసురుని సత్కరించి, వానిని ఒక భద్ర గజముపై కూర్చుండబెట్టి, ఒక పెద్ద మఠమునకు అధిపతిగా జేసి మర్యాదతో సాగనంపెను.

ప్రజలూ సభాసదులూ ఈ విచిత్ర న్యాయమునకు ఆశ్చర్యపడింది— "దేవరా! ఈ కుక్కను కొట్టిన కుటిల స్వభావుడగు భికారికి సుఖాధి పత్యమిచ్చి మర్యాదచేసి పంపితిరి! ఇదెక్కడి న్యాయము!" అని పృథ్వీనాథుని ప్రశ్నించిరి.

రఘుపతి వారి ప్రశ్నలకు రవంత మందహాసము చేసి— "ప్రజలారా! మీ సందేహములకు సారమేయమే సరియగు సమాధాన మియ్యగలదు"— అని పలికి కుక్కను ప్రశ్నార్థకముగ పరికించెను.

స్వామి సౌంజ్ఞ గ్రహించిన శ్వానము ప్రభువును సంబోధించి ఇట్లనెను— "ఓ, సార్వభౌమా! నేను పూర్వ జన్మలో ఒక బ్రాహ్మణుడను. నా కాలమున కాశిలో ఒక దేవాలయమునకు పూజారిగా నుండి దేవుని సొత్తు స్వేచ్ఛగా హరించి అనుభవించితిని. అందుకు ఫలితముగా ఇప్పుడు హీనమగు కుక్క జన్మమెత్తి ఆ పాప ఫలము అనుభవించుచున్నాను" అని పలికి, ప్రభువుకు వందనమిడి, కంట తడి బెట్టుకుని కుక్క పరితపించుచూ అక్కడ నుండి వెళ్లిపోయెను.


పౌరుల నిందలు

రామభూపాలుడు ఒక నాటి పగలంతయు ప్రజల విన్నపములు ఆలకించి, రాచ కార్యములు నిర్వహించి, మంత్రులతో మంతనములు చేసి, విద్వాంసులతో గోష్ఠి సలిపి, పురాణేతిహాసములపై పండితులతో కొంత తడవు చర్చించి సాయం సమయమగు నప్పటికి సభ చాలించెను. పిమ్మట సాయం సంధ్యార్చనానుష్ఠానములు ముగించుకొని చారులను పిలువనంపెను.

రాజులకు చార చక్షులుందురు. పౌరుల కష్ట సుఖములు, వారి సంచార స్వభావములు పరోక్షముగా చారుల వలన తెలుసుకొను చుండుట రాజ ధర్మము. ఆదినము సాయంకాలము ఏకాంతమందున్న రామ నృపాలుని యొద్దకు గుప్తచరులు ఒక్కొకరే వచ్చి— రాజ్యములో తాము చూచినది— విన్నది— గ్రహించినది— నివేదించి పోవు చుండిరి. ఆ సమయమున భద్రుడను చారుడు ఒకడు ప్రభువు సమ్ముఖమునకు వచ్చెను. వాడు దీన భావముతో చేతులు కట్టుకొని దుఃఖ స్వరముతో కోసలేశ్వరుని కిట్లు నివేదించుకొనెను.

"ప్రభూ! ఈ దినము నేను ఒక చాకలి గూడెమునకు పోతిని. అక్కడ ఒక చాకలివాడు తన భార్యతో కలహించెను. వాడు కోపముతో భార్యను ఇంటి నుండి బయటకు గెంటి— "ఇదిగో, ఇక మీదట నిన్ను నా గడప త్రొక్కనీయను. నేను శ్రీరాముడను కాను, లంకలో నున్న సీతను తెచ్చుకొని ఇంటిలో కాపురము చేయుటకు. ఇంతటితో నీకూ నాకు ఋణము తీరిపోయినది" అని ప్రభువులను పేర్కొని వాడు భార్యను నానా దుర్భాషలాడుట చూచితిని స్వామీ! అప్రియమైన ఈ అపవాదు వార్త నా సేవక ధర్మమనుసరించి తమకు నివేదించక తప్పినది కాదు దొరలు





రామచరిత మానస్

నన్ను మన్నింతురుగాక" అని తెలియజేసి చారుడు చింతించుచూ అక్కడ నుండి నిష్క్రమించెను

దూత పలుకులు సీతాపతి చెవులకు శూలముల వలె తగిలెను అవధేశుడు హత ప్రభుడై నిముస కాలము నిశ్చేష్టుడై యుండి, పిమ్మట గంభీర వదనముతో మవునము దాల్చి, అచ్చోటు వీడి, వికల భావముతో శయన మందిరమునకు పోయెను

రాజుకు రాత్రి నిద్ర దూరమయ్యెను జాగరణతో రాత్రంతయూ గడపెను ఆ నిశీధవేళ రాముడు ఏకాంతమున ఇట్లు చింతించెను— "నేను వచ్చి చాలా కాలమయ్యెను ఒక్క యుగము రాజ్యము చేసి ప్రజలను పాలించితిని ఇక నా నిర్గమనానికి వేయి వత్సరములు మాత్రము మిగిలి యున్నవి ఇక ధర్మపత్నిని త్యజించి వేదమార్గమును రక్షించెదను, ఆత్మశాంతికై యాగము చేసెదను" అని నిశ్చయించుకొని అవధేశుడు అచ్చట నుండి సీత దగ్గరకు వెళ్ళి— "సీతా ! ఇక నీవు నీ నిజధామమునకు వెళ్ళిపొమ్ము, ఇది సమయము" అని చెప్పెను ఆ శుభాంగి ఆత్మేశుని ఆంతర్యోద్దేశ్యము వెంటనే గుర్తించెను మరుక్షణమే మహాపుత్రి అంజలి బద్ధయై— ప్రాణేశుని పాద పద్మములకు ప్రణమిల్లెను. అనంతరము జానకి నుండి ఒక దివ్య తేజస్సు పైకి లేచిపోయెను అక్కడ సీత ఛాయారూపము మాత్రమే పిమ్మట నిలిచి యుండెను ఈ రహస్యము రాఘవునికి తప్ప ఇతరులకు తెలియదు

ఆ పైన మహారాజు పూర్వ వైఖరితో మందహాసము చేసి, మైథిలి వైపు చూచి— "రాణీ ! ప్రస్తుతము నీవు గర్భవతివి, ఇంతవరకు నీవు నన్నేమియూ అడుగలేదు నీ కోరిక ఏదియో తెలుపుము, ఆనందముతో అంగీకరింతును" అని అడిగెను

ప్రాణేశుని ప్రియ భాషణకు భూపుత్రి సంతుష్టయై, నాథుని క్రీగంట జూచి, మను సిగ్గుదోప, స్మితవదనయై— "ఆర్యా, సుందర గంగాతీర భూములను, ప్రశాంతమైన తాపసుల ఆశ్రమములను, సుచరిత్రులగు ముని పత్నులను దర్శించి— వారితో కొంత కాలము గడపి రావలెనని కోరికగా నున్నది" అని జనకజ పలికెను

ఆమె అభీప్సితమునకు అవధేశుడు హర్షించి— "వైదేహీ, నీవు కోరిన ప్రకారము రేపు ఉదయమే భాగీరథీ పుణ్య తీర్థములకు నిన్ను గొంపోవుటకు యేర్పాట్లు చేయించెదను ప్రయాణమునకు సిద్ధముగా ఉండుము" అని చెప్పి దాశరథి తన ఆలోచనా గృహమునకు పోయెను

అవధేశుని ఆదేశము

అన్నయ్య ఆలోచనా మందిరములో ఉన్నాడని తెలుసుకొని భరత— లక్ష్మణులు దిగులు పడి ఆ చోటుకు వచ్చిరి రాముడచ్చట యోచనా గ్రస్తుడై మవునముద్ర వహించి యుండెను. ముఖము వాడి, శరీరము నిస్తేజముతో కంపించుచుండెను అట్లు దీనత్వముతో విచారాధీనుడై గంభీర భావముతో కూర్చొని యున్న అగ్రజుని చూచి సోదరులు ముగ్గురు శంకాతురులై దిగులు పడిరి రామ భూపాలుని మనో వైకల్యతకు కారణమేమై యుండునో వూహించనేరక తమ్ములు కలత చెందిరి

రఘూద్వహుడు దీర్ఘముగా నిట్టూర్చి, దైన్య దృష్టితో తమ్ములను చూచి "ఓ సోదరులారా ! మీరు జానకిని తోడ్కొని పోయి సాంద్రారణ్యములలో వదలి పెట్టి రావలసినది — అని ముక్తసరిగా దృఢ స్వరముతో పలికెను

అనూహ్యము— శ్రవణ విదారకము అయిన ఈ దుర్వార్త విని భరతాది సోదరులు సంభ్రమాశ్చర్య మగ్నులైరి రాముని పలుకులు వారి చెవులకు ములుకులవలె నుండెను విచారాగ్ని విద్యుత్తువలె వారి హృదయ పటలముపై వ్యాపించెను దిగ్భ్రమతో వారి మనశ్శరీరములు క్షణ కాలము నిర్వ్యాపారత నొందెను అన్నయ్య తమతో నిజమాడెనా ! పరిహాసమునకు పలికెనా ! అని యోచించి నోట మాట రాని స్థితిలో సోదరులు చిత్తరువుల వలె నిలబడి పోయిరి శత్రుఘ్నుడు ఆ స్థితి నుండి రవంత తేరుకొని, చేతులు కట్టుకొని, సాశ్రులోచనముల అగ్రజుని అవలోకించి ఇట్లు ప్రసంగించెను

"పూజ్యుడా ! జానకి జగజ్జనని ముల్లోకములకూ మాతృస్వరూపిణి ఆ తల్లి చేసిన దోషమేమి ? జరిగిన అపరాధ మేమి ! మనో వాచా కర్మణా మీ పదసేవ చేయుచున్న సాధ్వీమణి వదినెగారిని యెందుకు పరిత్యజించుచున్నారు ? ఇందలి నిగూఢ భావమేమో మాకు బోధపడకున్నది"

ప్రార్థనా పూర్వకముగా పలికిన లఘు సోదరుని ప్రియ వచనములకు రాఘవుని హృదయము రవంత శాంతించెను దుస్సహ శోకానుభూతి అప్పుడా కమలలోచనుని కన్నుల నీరు గ్రమ్మెను. (పంకజ నయన నీరభరి ఆయె) పిమ్మట దాశరథి రుద్ధకంఠుడై ఆర్ద్ర వచనముల తమ్ములతో నిట్లనెను

"సహృదయులైన సోదరులారా ! భగవదేచ్ఛ బలీయమైనది నేను పరిహాసమున కట్లు ప్రసంగించ లేదు నిజముగానే వైదేహిని వనములకు పంప దలంచితిని మీరు రేపు ప్రాతఃకాలమే సీతను అడవులకు తీసుకొని పోవలసినది. తమ్ములూ ! మీరు నా అభిమతమును ఆదరించని యెడల నా బొందిలో ప్రాణములుండుట అసంభవమగును మీకు మంగళ మగుగాక !"

దుఃఖముతో దృఢముతో తుదిసారిగా వెలిబుచ్చిన రామాభిప్రాయమునకు భరతుడు భయాతురుడై ఇట్లు భాషించెను

"కుల దీపకుడవైన ఓ కోసలేంద్రా ! రఘువంశపు లోక ఖ్యాతి, దశరథ మహారాజు ధర్మాభిరతి, కౌసల్యాదేవి సచ్చరిత్ర జగద్విఖ్యాతమైనవి. అట్టి సద్వంశములో జన్మించిన జగత్స్వామి నీవు లోకములు నిన్ను ఎరుగును, నీవు లోకములను ఎరుగుచున్నావు నీకు తెలియని రహస్యమేమున్నది ! సర్వజ్ఞా ! జానకి జగన్మాత తుదకు ఒక్కమాట ఆలోచించుము ! ఆ పరమ శోభావతి నిన్ను వదలి జీవించ గలదా ! వర్షములేని పైరు వర్థిల్లునా ! నీటికి దూరమైన చేపకు జీవము నిలుచునా ! సీతామతల్లి మైనీడ సోకినంత మాత్రముచే స్త్రీలు పరమ పునీతలగుచున్నారు. ఆ పతివ్రత పతినిబాసి ప్రాణములతో మంద

గలదా ! సౌమ్యా ! శ్రీరామా ! నా అల్ప బుద్ధికి తోచినది పలికితిని ప్రసన్నుడవై ఒక మారు పున పర్యావలోకన చేసి చూడుము ''

''భరతా ! నీ పలుకులు యదార్థమైనవే నేను కాదనను కానీ ధరణీశులు ధర్మ సమ్మతముగ, నీతియుక్తముగ రాజ్య పాలన చేయవలెను. పౌరుల అభిమతము వారి అభిరుచులు గుర్తించి జనరంజకముగా నడచుకొనుట రాజధర్మము తమ్ములారా ! చారుల వలన తెలిసిన సమాచారము మీకు చెప్పుచున్నాను యథామతి వినవలసినది మన ప్రవర్తన గురించి జనులేమనుకొనుచున్నారో తెలియునా ! నేను రావణుడు తీసుకొని పోయిన సీతను తెచ్చుకొని నీతి బాహ్యముగా గార్హస్థ్యము నెరపుచున్నానట, నా ఆదర్శము మున్ముందుకు స్త్రీలు దుశ్చరిత్రులగుటకు తావిచ్చునట''

''సోదరులారా ! ఇది పామరుల ఆరోపించిన అపవాదుగా భావించి ఉపేక్షించుట తగదు నిష్కళంకమైన రఘు వంశమున కిది దారుణమైన కళంకము అనఘ చరిత్రులనేకులు ఉద్భవించిన అకళంక వంశమిది స్వాయంభువు, రఘువు, సగరుడు, భగీరథుడు, దశరథుడు మున్నగు మహనీయులతో దీప్తిగాంచిన ఇక్ష్వాకుల వంశమిది సత్య వ్రతులు— ధర్మాత్ములు— మాట దప్పని మానధనులు రాఘవులు అట్టి వారికి వారసులమైన మనము మచ్చతో సుఖించుట కంటే మరణించుట మేలుగదా !''

అని ఉద్బోధించుచున్న అవధేశుని— ప్రసంగమునకు మధ్యలో అడ్డుపడి భరతుడు ఉద్రేకములో ఇట్లు పలికెను— ''అన్నయ్యా ! ఇది ఘోరము ! వదినెకు వక్రత ఆరోపించడమా ! ఇది సహింపరానిది ఇప్పటికి ఎన్నిమార్లు ఎందరిచే ఆమె శీలము పరీక్షింప బడలేదు ! హరిహర బ్రహ్మాదులే ఆ పుణ్య చరిత్రకు ప్రణమిల్లుచున్నారు అగ్గిలో పడి నిగ్గుదేరిన పూత చరిత పృథ్వీతనయ ఆ పతివ్రతకు పాతిత్యము అంటగట్ట జూచు అధములు కోటి కల్పాంతముల వరకు రౌరవ నరకమనుభవించ గలరు ''

అట్లు భరతుడు పలు విధముల ప్రసంగించి —బోధించి— ప్రార్థించెను అంతట రఘువీరుడు రవంత విసుగుకొని రోషోద్దీపితుడై లక్ష్మణుని సంబోధించి—

''సౌమిత్రీ ! నీ వైననూ నా మాట మన్నించుము వృధా మూర్ఖించుటకు ప్రయత్నించవలదు లోకము నా చర్యను మంచిగా భావించినను చెడుగా గ్రహించిననూ నాకు చింతలేదు నీవు రేపు ఉదయమే మీ వదినెను గంగాతీర భూములకు గొనిపోయి అచ్చట నిర్జనారణ్యములలో ఆమెను వదలిపెట్టి రమ్ము, ఇది నా ఆదేశము, ఉపేక్షించిన నీవు జీవితాంతము పరితపించవలసి వచ్చును '' అని ఆదేశించి అయోధ్యానాథుడు వారి సమాధానమునకు యెదురు చూడక అచ్చోటు వీడివెళ్లెను

కౌసల్యాసుతుని కృత నిశ్చయమునకు తమ్ములు నిరుత్తరులైరి అవధేశుని ఆజ్ఞ ఆవశ్యము అనుసరణీయమైనది లక్ష్మణుడు యెదురు చెప్పలేక పోయెను వారు విధి నిర్ణయములకు తలవంచి దురపిల్లుచూ నిజ వాసనములకు నిష్క్రమించిరి లక్ష్మణుడు కలతతో కలవరింతలతో ఆ కాళ రాత్రి గడపెను

సౌమిత్రి వైదేహిని వనములలో వదలి వచ్చుట


మరుదినము సూర్యోదయాత్పూర్వమే లక్ష్మణుడు స్నాన సంధ్యలు ముగించుకొని ప్రయాణమునకు సిద్ధమాయెను రథము సిద్ధము చేసి రాజాజ్ఞ సీతారాణికి తెలియ జేసెను నిండు చూలాలైన ఆ ఇల్లాలు ఆనందముతో మణులు భూషణములు వస్త్రములు మునిపత్నులకు కానుకలుగా తిసుకొని సంబరముతో వచ్చి స్యందన మధిష్టించెను అప్పుడు సౌమిత్రి స్వామిని స్మరించుకొని, సీతా దేవికి సాష్టాంగ మొసర్చి, బయలు దేరమని సారథికి సంజ్ఞ చేసెను రథము రాజధాని వదలి విపిన ప్రదేశముల వైపుగా ప్రయాణించెను.

అవనిజ అమాయిక. ఆ మగువ నిజముగా మున్యాశ్రమములు చూడ బోవుచున్నానని మురిసి పోయెను జన పదములు, నదులు, కొండలు, కోనలు దాటుకొనుచూ రథాశ్వములు తీవ్ర గమనముతో ముందుకు పరుగిడు చుండెను సౌమిత్రి దిగులుతో దుఃఖముతో మవునముతో రథముపై కూర్చొని ఉండెను దురంత సంతాపకరమైన ఈ దారుణ కర్మకు తానే ఉపకరణము కావలసి వచ్చెను గదా యని చింతించుకొని రామానుజుడా సమయములో దగ్ధమానసుడై తపించి పోవుచుండెను ఆ వేదనతో అతని నాలుక తడి యారి, నోట మాట రాక, గుండెలు దడదడ కొట్టుకొనుచుండెను మలిన ముఖముతో మవునముద్రాంకితుడై దిగులుతో కూర్చొని ఉన్న మరదిని మాట్లాడించుటకు మైథిలి సాహసించలేక పోయెను అతని గంభీర ముఖ వైఖరి ఆమెకు యేదో అజ్ఞాత భయమును సూచింప జేసెను

ఇంతలో స్యందనము సఘనారణ్యములో ప్రవేశించెను జలజలా ప్రవహించుచున్న జాహ్నవి దృష్టికి గోచరించెను అది ఘోరారణ్యము. అక్కడ తాపసులు కానీ వారి ఆశ్రమవాసములు గానీ కానరావయ్యె క్రూర మృగా భీలమై ఉన్న ఆ కీకారణ్యములో రథము నిలచెను అంతట ధరణిజ దీనాస్యుడై దిగులుగొని యున్న దేవరను ఒకమారు, ఆ గహన కాంతారమును ఒకమారు పరికించి చూచి భయవ్యాకులిత ఆయెను అవనిజ ఆశంకితయై ఆత్మబంధువును లక్షించి— ''లక్ష్మణా ! నన్ను ఇక్కడ కెందుకు తెచ్చితివి ? ఇది కారడవి, ముని సంచారములేదు, నిర్మానుష్యమై భయంకర క్రూర జంతువులు విచ్చల విడిగా సంచరించుచున్నవి నాన్నా ! ఇక్కడ నన్నేమి చేయ దలంచితివి ? నీ విషాద వైఖరికి కారణమేమి ? నిజముచెప్పుము ''అని ప్రభు సోదరుని పృచ్ఛించెను.

దీనాతి దీనుడై యున్న లక్ష్మణుడు భూపుత్రి ప్రశ్నకు మరింత క్షోభ పడెను ఓ దేవతలారా! నాకీ పరిస్థితి యెందుకు కల్పించితిరి ! అని దుఃఖించెను ఆ తల్లికి యేమి చెప్పుటకు అతని నోట మాట రాలేక పోయెను దుస్సహమౌక బాధకు అతని కన్నులు చీకట్లు క్రమ్మి, తల తిరిగి, కంఠము రుద్ధమై, దేహము కంపించి, అచేతన స్థితిలో లక్షణమూర్తి రథము నుండి దొర్లుకొని క్రింద పడబోయి, కొంచెము నిలద్రొక్కుకొని —అబ్బా ! దాహము వేయుచున్నది—అని పలికెను.

(సశేషం)



'ఖంగు - ఖంగు' మని సుమిత్ర బాధగా దగ్గింది. ఆ దగ్గు రెండు నిముషాలసేపు అలాగే వుంది.

ఎడతెరిపిలేని తుఫానులా — పిచ్చివాడి నవ్వులా — మృత్యుదేవత వికటాట్టహాసంలా ధ్వనించింది సుందరానికి ఆ దగ్గు !

'సుమిత్రా !' గొంతు పీలికంది సుందరానికి పిలుస్తున్నప్పుడు

లోతుకు పోయిన ఆమె కండ్లు — అతను కూర్చున్న వైపు తిరిగి నిర్లిప్తంగా చూసాయి.

'నీవు బ్రతుకుతావు సుమిత్రా ! నాకా ఆశ వుంది' కండ్లలోంచి రెండు కన్నీటి బొట్లురాలి ఆమె పాలిపోయిన ముఖం మీద పడ్డాయి సుందరం ఆమెను గూర్చి మనసులో అనుకున్నప్పుడు — టప్ టప్‌న రాలిన భర్త కన్నీటి చుక్కలు ఆమెలో కొంచెం చలనాన్ని కలిగించాయి పేలవంగా నవ్వింది ఆమె !

సుందరం ఆమె పాలిపోయిన చెక్కిళ్లను నిమురుతూ 'నాకా ఆశ వుంది !' అని మనసులో అనుకుంటున్నట్లుగా గొణుక్కున్నాడు


— బయట భయంకరంగా చీకటి ! చీకటిలా అతని హృదయంలో పేరుకుపోయిన నిరాశ ! భగవంతుడ్ని మనసులో ధ్యానం చేసుకున్నాడు :

'హే ! భగవాన్ .... ఈమె ప్రాణాన్ని యిచ్చేయ్. కావాలంటే నాది తీసుకో !' అని కూడా అనుకున్నాడు భగవంతుడు విన్నాడో లేదోగానీ, పెద్దగా గాలి వచ్చి కిటికి రెక్కలు టపటపా కొట్టుకున్నాయి !

'టంగ్ .. టంగ్' మని గోడ గడియారం గంటలు కొట్టింది. లెక్క పెట్టాడు ! పది ! డాక్టర్ రావాల్సిన సమయం — ప్రతిరోజూ వేళ మించకుండా వచ్చే డాక్టరు ఈరోజు రాకుండా మానడు ! పొడిచి పొడిచి వున్న ఆమె శరీరంలోకి మళ్ళీ మందులను యింజక్షన్ ద్వారా గుప్పించకా మానడు !

ఓడిపోయిన మానవుడు

ఆర్. సీతారామారావు



కానీ ఎన్నాళ్లిలా ?

అతని గుండెల్లో వేయి మణుగుల బరువు — సుమిత్ర అతనికి తప్పించుకోరాని బరువు ! — ఆ బరువును ఆనందంగా మోద్దామనుకున్నాడు హృదయం నిండా ఆనందాన్ని నింపుకొని — అప్పుడు — ఆరోజును ఆహ్వానించాడు జీవితం అంతా వడ్డించిన విస్తరిలా కనబడింది ఎవరో కవి అన్నట్టు వడ్డించిన విస్తరికాదుకదా! పరిస్థితులనే కుక్కలు చింపిన విస్తరయింది బ్రతుకు మీద మోహం కలుగకముందే విరక్తి జనించింది ఇంక ఈ సముద్రాన్ని ఈదలేడు !

పూర్తిగా ఎదురు దెబ్బలు తిన్న తను ఈ కష్టాల కెరటాల ధాటికి తట్టుకోలేడు ! — ' నా బ్రతుకు ఇలా కావటానికి వీల్లేదు — వీల్లేదు ! ' అతను జుట్టులోకి రెండు చేతులనూ పోనిచ్చి దుఃఖంతో నిండిన కసితో అనుకున్నాడు

— ఆ మాట ఈ రెండు నెలల నుంచీ చాలాసార్లు అనుకున్నాడు

' సుమిత్రా ! ' జాలిగా పిల్చాడు.

'ఊఁ ! '

' ఇదిగో మందు ' ఔన్సు గ్లాసులో మందుపోసి ఆమెను పదిలంగా తన హృదయానికి అన్చుకొని మందు త్రాగించాడు

' డాక్టర్ రాలేదా ? ' నూతిలోంచి వచ్చిన శబ్దంలా కీచుగా ఆమె మాట

' లేదు వస్తాడులే, నీవు హాయిగా పండుకో '

' హాయి ' ఏదో చెప్పబోయి, దగ్గుతెర అడ్డం వచ్చి మాటరాక, చేతిని గాలిలోవూపింది

' నీకు మాట్లాడొద్దని ఎన్నిసార్లు చెప్పాను నామాట వినిపించుకోవుగా నీకు మొదట్నించి అదొక రోగం ' అతనికి కోపం అనుకోకుండా వచ్చి గబగబా అనేశాడు ఆ మాటలలో విసుగు, — అలసట — అసహాయత అన్నీ ధ్వనించాయి !

అతని మాటలకు ఎండిపోయిన ఆమె నేత్రాలలోకి నీరు ఉబికింది మెల్లగా కన్నీళ్ళు దిండును తడపనారంభించాయి ! బత్తాయి పండును వలిచి ఆమె చేతిలో పెట్టిన అతను ఆమె ఏడ్పును చూశాడు

' సుమీ ఏడుస్తున్నావా ? ' జాలిగా అడిగాడు తన క్షణికోద్రేకానికి తననే మనసులో తిట్టుకుంటూ!

' ఊహూ ! ' అంది ఆమె

బత్తాయి తొనలు ఆమె నోటికి అందించి, మెల్లగా చేతిని నిమురుతూ — ' నేను వట్టి తొందర మనిషిని — నీకు తెల్సుగా — నీవు ఏడ్చి నన్ను ఏడిపించబోకు నాకు ఇహ ఏడవటానికి గూడా వోపిక లేదు ' అన్నాడు

అంత వ్యాధిలోనూ, ఆమె కండ్లలో ఆమాటతో దీపాలు వెలిగాయి 'నా మీద మీకెంత ప్రేమ!' అన్నట్టుగా బలహీనంగా అతని చేతిని నొక్కింది — ఇప్పుడు ఆ చేతి స్పర్శలో ఇంతకు ముందు అతను అనుభవించిన ఆ సుఖం లేదు ఆ అనుభూతి లేదు !

' నాన్నా ! ' ప్రక్క గదిలోంచి — నిద్రలో పిల్చినట్టుగా కుర్రవాడి అరుపు ! నిద్ర పట్టించుకోటానికి ప్రయత్నం చేస్తున్న భార్య మూలుగు ! ' రాత్రి 'కి కావలా కాస్తున్న అతను లేచాడు — ' సుమీ బాబు లేచాడు అక్కడకు వెళ్లనా ? ' ఆమె దిండును సర్దుతూ చెవిలో నోరుంచి అడిగాడు

వెళ్లమన్నట్టుగా ఆమె సైగ !

ప్రక్క గదిలోకి వెళ్లి — మంచం పక్కమీద కూర్చుని నిద్రలో కలవరిస్తున్న ' బాబు ' జుట్టును నిమురుతూ — ' ఏమిటి బాబూ ? ' అన్నాడు. బాబు నిద్ర పోతున్నట్లుంది జవాబివ్వలేదు కొన్ని ఏండ్లనుంచి నిద్ర లేనట్లుగా అతని కండ్లు మండుతున్నాయి బరువుగా కనురెప్పలు మూతలు పడుతున్నాయి బాబును ప్రక్కకు జరిపి ముడుచుకుందామనుకున్నాడు

మత్తు — ప్రపంచంలో వున్న మత్తు అంతా తనను ఆవరించినట్లనిపించింది కానీ నిద్రపోతే ఎలాగా ? సుమిత్రకు పదిన్నరకు మళ్లీ మందివ్వాలి! పదకొండుకు ' క్యాప్సిల్స్ ' ఇవ్వాలి — ఆటు తరువాత ఒంటిగంటకు పండ్ల రసం —యాంత్రికంగా జీవితం నడుస్తున్నది యంత్రం అయినా అతిగా పని చేసినట్లు అనిపిస్తే మరి పని చేయనంటుందేమో . కానీ జీవితం ? శాశ్వతంగా మూలన పడేంతవరకూ యాంత్రికంగా నడవక తప్పదు

వస్తున్న నిద్రను ఆపుకోటానికి సుందరం ముఖాన్ని చల్లటి నీళ్లతో కడుక్కొని — ఫ్లాస్కులో వుంచుకున్న కాఫీ త్రాగాడు గడియారం వైపు చూసుకున్నాడు పది — అయిదు ! డాక్టర్‌కు ఇవ్వాళ ఎందుకనో ఆలస్యం అయివుంటుంది — అందుకనే టంచనుగా వచ్చే డాక్టరు రాలేదు

నిద్రను దూరం చేయటానికి సిగిరెట్టును ముట్టించాడు సిగిరెట్టు పొగలా దట్టంగా ఆలోచనలు ! ఆలోచనల్లాగా సిగిరెట్టు పొగ ఉంగరాలు తిరిగి కిటికీలోంచి బయటకు మాయమవుతున్నది

వెనుకటి సంఘటనలు పొగలాగ ఉంగరాలు తిరగసాగాయి !

గతం ముందుకు వచ్చింది !

నడుస్తున్న కాలచక్రం వెనక్కి తిరిగింది !

* * *

' సుమీ ! నీవెంత బాగున్నావో తెల్సా ? '

— ' ఇదిగో బాబూ ! మీరిలా పొగడటం మొదలెడ్తే నేను పారిపోతాను '

పారిపోయినా సరే — నిన్ను నా ప్రేమ పాశాలు వేసి లాక్కొని రానూ ? ' — గలగలమని ఆమె నవ్వు గుండెల్లో గంటలు మ్రోగినట్లుగా— హృదయంలో పన్నీరుజల్లు చల్లినట్లుగా

' సుమీ ! ' తన్మయత్వంతో అతను.

' ఊఁ ! ' మత్తుగా ఆమె

' నిన్ను గుండెల్లో దాచుకుంటాను — హృదయంలో పొదువుకుంటాను '

' ఇంతేనా ? '

' అంతేకాదు నిన్ను పెండ్లి చేసుకొని ఎల్లప్పుడూ నాదాన్నిగా చేసుకుంటాను '

' మీ నాన్న ఒప్పుకోరని నా భయం ' బాధగా ధ్వనించిన ఆమె కంఠం

' ఇదిగో అమ్మాయి ! పెద్దవాళ్లు మన పేర్ల కాంబినేషన్ చూస్తైనాసరే మనకు పెండ్లి చేయక తప్పదు సుమిత్రా సుందరం ''

ఆ సంఘటన చల్లని పిల్ల తెమ్మెర కమ్మని కల !

* * *

' ఏమండీ ? ' సుమిత్ర మూలిగింది

' సుఖం ' అనేది చాలాకొద్దిసేపు మాత్రమే లనుభవించటానికి వీలుగా వుండటం వల్ల కాబోలు — దాన్ని సుఖం అన్నారు భూతకాలంలోకి రెక్కలు గట్టుకొని ఎగిరిన అతను వర్తమానంలోకి ఆపిలుపుతో వచ్చాడు భవిష్యత్తు భయంకరంగా వెక్కిరిస్తుంటే!

' ఏమిటి ? ' అన్నాడు విసుగు ధ్వనించకుండా సాధ్యమైనంత వరకూ కంఠాన్ని అదుపులో పెట్టుకుంటూ

' ఇలా దగ్గరకు రండి ' నిస్సత్తువుగా ఆమె అన్నది

మెల్లగా లేచి ఆమె దగ్గరకు వెళ్లి ప్రక్కనే కూర్చున్నాడు

' ఇవ్వాళ కొంచెం దగ్గు తగ్గింది కదూ ? ' ఆశగా అడిగింది

'ఊఁ ! ' అన్నాడు నిర్జీవంగా సుందరం.

''పాపిష్టిదాన్ని మిమ్మల్ని కష్టపెడుతున్నాను .. ఈ రెండు నెలల్లో ఎంతగా చిక్కిపోయారు. బక్కచిక్కిన తన చేతిని అతని వీపుమీద వేసి నిమురుతూ అంది

' సుమీ ! నీవు మాట్లాడబోకు డాక్టరు మాట్లాడితే శరీరానికి అలసట కలుగుతుందని చెప్పలే ? '

'' రెండురోజుల్నుంచి కొంచెం బాగుంది వంట్లో.. దగ్గు అతిగా రావటం లేదు ''

' అబ్బబ్బ ! నీవు చెబుతే వినవ్ ! నాకు అనవసరంగా కోపం తెప్పిస్తావ్ అతిగా వాగి '' ఆమెతనను అదుపులో వుంచుకోవటానికి కాబోలు వోర్పుగా కండ్లు మూసుకుంది తనను ఈ విధంగా కట్టడిలో పెట్టున్నందుకు నిరసనగా — అతని వీపుమీద వేసిన చేయి తీసి వేసింది.

— అర్థం చేసుకున్నాడు ' సుమీ ! ' అని పిల్చాడు

ఆమె పలకలేదు మీదికి వంగి — ' నీవు మాట్లాడితే నాకు సంతోషం గాదా చెప్పు ? ఇదివరకటిలా నీవు సంతోషంగా కళకళ లాడుతూ తిరిగేందుకేగా నాయీ శ్రమంతా నీ చక్కని నవ్వుతో— కొన్నేళ్ల నుంచి శోకంతో నిండిన ఈ ఇంటిని మళ్లీ పువ్వుల మయం చేస్తావనేగా నాఆశ ! కొద్ది రోజులు వోపిక పడ్తే చాలు ఇదివరకటిలా హాయిగా '' అన్నాడు గడిచి పోయిన కొద్ది సుఖాన్ని జ్ఞప్తికి తెచ్చి ఆమెకువూరట కల్పించాలని అతని సంకల్పం — అనుభవించిన ఆకొద్ది సుఖమూ ఇప్పుడు అందని పండు ! మళ్లీ రాదేమోనని భయం ! భవిష్యత్తే ఏ ప్రశ్నార్థపు గుర్తుతో భయంకరంగా నిల్చుంది. వర్తమానం గబగబా గడుస్తే బాగు — లోతుగా — జాడ తెలియనంత లోతుగా వున్న అగాధపు భవిష్యత్తుతో తన జీవితం ఎలా ముడిపడి వున్నది, తెల్సుకోవచ్చు !

అతని మాటలు ఆమె చెవులకు మధురంగా వినిపించాయి కాబోలు బ్రతుకు మీద ' ఆశ 'ను పెంచుకుంటున్న ఆమెను క్రమక్రమంగా నిద్రా దేవత తనలో ఇముడ్చుకుంది

టిక్కు టిక్కున గోడ గడియారం చప్పుడు మెల్లగా జారిపోతున్న కాలం మళ్లీ ముసురుకుంటున్న ఆలోచనలబారు గడిచి పోయిన జీవితాన్ని గురించి పదేపదే పర్యాయవలోకనం చేయకోటానికి అలవాటుపడ్డ అతని మెదడులో సంచలనం

క్రమంగా గతంలోకి అతను జారి పొయ్యాడు.

* * *

నీవు సుమిత్రను పెండ్లి చేసుకోటానికి వీల్లేదు ' ఆరోజు — తను సుమిత్రను పెండ్లి చేసుకుంటానని అడిగిన రోజు నాన్న కోపంతో వణికి పోతూ ఆమాట అన్నాడు

' కోపా'నికి పర్యాయపదం నాన్న ! అంత ధైర్యం అంతకు ముందెన్నడూ నాన్న ముందు తను ప్రదర్శించ లేదు — అదే మొదటిసారి — చివరిసారి గూడా !

' జీవితంలో నాకు పెండ్లి అనేది వుంటె ఆ అమ్మాయితోనే నాన్నా ! ' తన జవాబుకు ఇంట్లో వాళ్ళందరూ వణికిపోయారు అమ్మ ఆశ్చర్యపోయింది ! ' నాన్న బిస్కెట్లు పెడ్తారు తెచ్చుకోరా ! ' అంటే ' అమ్మో — నాకు భయం ! నీవే తెచ్చివ్వు ' అని చిన్నతనంలో అన్న సుందరం వీడేనా ? అని కండ్లు నులుముకొని మరీ చూసింది — ఒక్కొకప్పుడు అతి పిరికివాడే మరీ మొండి ధైర్యస్థుడిగా మారిపోతాడన్న సంగతి పాపం అమ్మకు తెలియదు ! నాన్న కోపం పిరయింది ఆ జవాబుతో !

మూడు పువ్వులు ఆరు కాయలతో సుఖంగా కొడుకు జీవితం గడిచిపోతుందనుకున్న అంచనా తప్పినందుకు కాబోలు ! — తనని పొదివి పట్టుకొని ' నాన్నా ! నామాట విను బాబూ ! ' అని అన్నాడు

నాన్న తనను ' నాన్నా ! ' అని చాలా తక్కువసార్లు పిల్చేవాడు తను పదేండ్లు కుర్రాడుగా వున్నప్పుడు — చెరువులో ఈత లాడటానికి వెళ్లి ప్రమాదవశాత్తు మడి గుండంలో చిక్కుకొని — అదృష్టవశాత్తు బయటపడిన రోజు, నాన్న తడిసి వణుకుతున్న తనను

ఓడిపోయిన మానవుడు


దగ్గరకు తీసుకొని — ' నాన్నా ! బతికావు గదా అంతే చాలు ! ' అన్నాడు నుదుటిమీద ముద్దు పెట్టుకుంటూ లెక్కపెట్టటానికి వీలున్నన్ని తక్కువ సార్లు ఆయన ' నాన్నా ! ' అని పిల్చేవాడు

తన మీదున్న ప్రేమకు ప్రాణం పోసేది ఆపిలుపు ఆ పలుకు తనకు అమృతప్రాయంలా వుండేది !

— కానీ ఆరోజు తను కరగలేదు తన గుండె చెదర లేదు మాట మారలేదు ! కన్న కడుపు కోసం నాన్న కరగక తప్పలేదు లోకం అంతా కోడై కూస్తున్నప్పటికిని, కొడుకు సుఖం కోసం, తక్కువ కులపు అమ్మాయితో పెండ్లి చేయటానికి అంగీకరించాడు — సుమిత్రకు తను చేసిన బాసలు అడియాసలవుకుండా నిజంగా కారణభూతుడైన నాన్న ఒక విధంగా కుటుంబపు భవిష్యత్తును గూడా లెక్క చేయలేదు — తన కోసం — కేవలం తన కోసం — కుటుంబాన్ని బలి ఇచ్చాడు !

చెల్లెలు రాధ పెండ్లికోసం కాలికి బలపాలు కట్టుకొని తిరిగి — వేసారి — బంధువుల ఛీత్కారాన్నీ — ఈసడింపునూ కడుపులో దాచుకొని నాన్న నిరాశతో వెనక్కి తిరిగి వచ్చినప్పుడు తను ఏం జవాబు చెప్పాడు ?

' రాధ 'కు పెండ్లి కాలేదని అమ్మ దిగులుతో కృంగి కృశించి మంచం పట్టి చివరకు తీరని కోరికను మాత్రం మిగుల్చుకొని శాశ్వతంగా ఈ లోకంతో బంధాలు తెంచివేసుకున్నప్పుడు — తను — గుండె



బద్దలయ్యేలా ఏడవటం తప్ప ఏం చేశాడు ?

' కోరికలు ' భయంకరంగా దహించేస్తుంటే — అదుపులో పెట్టుకోలేక శాశ్వతంగా మచ్చను మాత్రం మిగిల్చి — రాధ మలినమై, జాడ తెలియకుండా వెళ్లిపోయినప్పుడు, తను సిగ్గుతో తలవంచుకోవటం తప్ప ఏం చేస్తాడు ?

కొడకు చేసిన 'సాహసం' ఇన్ని అనర్థాలకు దారితీస్తుందని తెలియని నాన్న పిచ్చెక్కి దేశాల మీద పడ్డప్పుడు — తనకు ఏరి, కోరి చేసుకున్న సుమిత్ర ఎదురుదెబ్బలు తింటూ, కష్టాల కెరటాలను చీల్చుకుంటూ — గడవబోతున్న జీవితం మీద ఆశలు పెంచుకుంటూ — చేరువులో వున్న దరికి చేరబోతున్న సమయంలో మళ్లీ ఇంకో పెద్ద కెరటం !...

.. సుమిత్రకు క్షయ !

* * *

బయట సవ్వడి — జరిగి పోయిన జీవితపు ' రివ్యూ 'ను మూసి వేసింది డాక్టరు వచ్చాడు !

' ఇవ్వాళ కొంచెం ఆలస్యమయింది సుమిత్రకు నిద్ర పట్టిందా ? ' అడిగాడు సుందరం తలూపి ఆయన్ను అనుసరించాడు

సుమిత్ర ఉఛ్వాస నిశ్వాసాలతో గది నిండి పోయింది డాక్టర్ సవ్వడికి ఆమె లేవలేదు సుఖంగా నిద్ర పోతున్నది !

' నిన్నటినుంచి కొంచెం ఉధృతం తగ్గింది ' — సుందరం చెప్పాడు డాక్టర్ ఆమెను పరీక్షించాడు — సిరంజీలోకి మందు ఎక్కించి ఇంజక్షన్ ఇచ్చాడు — బాధతో కొద్దిగా కదిలి డాక్టర్‌ను చూసింది సుమిత్ర!

' ఏలాగుందమ్మా ? ' ఆయన ఆప్యాయత నిండిన కంఠంతో అడిగాడు డాక్టర్లకు పోర్పు వెన్నతో బెట్టిన విద్య కాబోలు !

' కొంచెం దగ్గు తగ్గింది ' ఆయాస పడుతూ చెప్పింది సుందరం — ' చెప్పింది చాలు ! ఇహ మాట్లాడొద్దు అన్నట్లుగా సైగ చేశాడు

— ఇద్దరూ గదిలోంచి బయటకు వచ్చారు.

' సుందరం ! మీరు చాలా శ్రమపడుతున్నారు ' డాక్టర్ కంఠంలో మెచ్చుకోలు ధ్వనించింది

' ఎవరి కోసం ? ' పేవలంగా నవ్వి ప్రశ్నించాడు డాక్టరు సుందరం

' ప్రమాదం రెండు రోజుల్నుంచి తగ్గుముఖం పట్టింది — సుమిత్ర తప్పకుండా బ్రతుకుతుందనే నమ్మకముంది '

' కృతజ్ఞుడ్ని డాక్టర్ ! రోజు రోజుకూ నిరాశను పెంచుకుంటున్న నాకు మీ మాటలతో ఎందుకనో ధైర్యం కలుగుతున్నది, — గొణిగినట్లుగా అన్నాడు సుందరం

' గుడ్‌నైట్ — ' డాక్టర్ వెళ్లిపోయాడు

— తలుపు గడియ వేసి సుందరం లోపలికి వచ్చాడు సుమిత్ర చప్పుడుకు ప్రక్కకు తిరిగింది ప్రక్కనే కూర్చుంటూ ఎండిపోయిన ఆమె జుట్టులోకి వేళ్లు దూర్చి — ' ఫర్వాలేదు సుమీ నీకు నయమవుతుంది ' అన్నాడు

ఆమె పొడి దగ్గును కొంచెం అణుచుకొని — 'ఊ ! ' అంది ఆశగా

' డాక్టరు చెప్పాడు '

' మీరు నాకోసం ' తను మాట్లాడు తుంటే, సుందరం ముఖంలో ప్రస్ఫుటించిన విసుగును కనిపెట్టి, ఆమె ఇహ మాట్లాడలేదు

సుందరం మెల్లగా లేచి వాలు కుర్చీలో కూర్చొని

నేతలో, మన్నికలో పనితనంలో

కొఠారీ మల్లులు

విశిష్టమైనవి లాంగ్‌క్లాత్‌లు కూడా!

...ఎందుకంటే


- కొఠారీ మల్లులు మరియు లాంగ్‌క్లాత్ బట్టల తయారీలో ఉపయోగింపబడిన నూలు ఉత్తమ రకపు కొఠారీ నూలు.
- వాటంతటవే తిరిగే ఆటోమాటిక్ లూములమీద వేసిన బట్ట నేత బాగా ఉంటుంది.


ఎప్పుడూ కొఠారీ మల్లు M-7 మరియు అదే పేరుతో లాంగ్‌క్లాత్ L-1 లేక L-2 అడగండి.


ఈ ట్రేడ్ మార్కుని గమనించండి



తయారుచేసినవారు
కొఠారీ టెక్స్టైల్స్ లిమిటెడ్
పింగనల్లూరు, కోయంబత్తూరు
భారతీయ మానక్ సంస్థ సర్టిఫైయింగ్ మెంబర్లు.
మేనేజింగ్ ఏజెంట్లు
కొఠారీ & సన్స్, ఓరియంటల్ బిల్డింగ్స్, అర్మేనియన్ స్ట్రీటు, మద్రాసు-1.



అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో


కండ్ల రక్షణకు, అందానికి
దర్బార్ కాటుక

రాంబీర్ కంపెనీ, బొంబాయి-4.

శిరోజాలురాలుచున్నవా?
శిరోజాలు కురచగా బిరుసుగా నున్నవా?

వాడండి
ఝరన్
అది ఎట్లు చర్యజరుపునో చూడండి!
మీ కిష్టమైన ఏనూనెలోనైనా దానిని కలపండి! అది ఎంత త్వరగా శిరోజాలు రాలుటను ఆపి సొగసైన పొడవగు శిరోజాలను ఎట్లుపెంచునో మీకు ఆశ్చర్యమగును.
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు సుగంధ ఘర్ అహమ్మదాబాద్-1
ఏజెంట్లు. సి నరోత్తమ్ అండ్ కం., బొంబాయి-2
MPS TEL
స్టాకిస్టులు
మెస్సర్స్ జె. బలాబాయ్ & కం॥ 260, చైనాబజార్, మద్రాసు-1

ఓడిపోయిన మానవుడు

గడియారం వైపు చూశాడు ఒంటి గంటకు అయిదు నిముషాలు తక్కువ

అలసటగా కండ్లు మూసుకొని డాక్టర్ అన్న మాటలను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోసాగాడు

ఎందుకనో మనసులో అకస్మాత్తుగా ఉదయించిన తృప్తి రేఖ! తన శ్రమకు ఫలితం లభిస్తే చాలు! భగవంతుడు తన పాలిట చాలా నిర్దయగా ప్రవర్తిస్తున్నాడు కుటుంబాన్ని సహితం పణంగా ఒడ్డిన తను 'సుమిత్రను బ్రతికించుకో గలడనే పిచ్చి ధైర్యంతో విధికి ఎదురీటం లేదుకదా ?— ఆమె తనకు కావాలి! ఆమెను తను మిగుల్చుకోవాలి!

డాక్టర్ స్వాంత వచనాలతో అతని హృదయంలో సుమిత్ర తప్పకుండా బ్రతుకుతుందనే పిచ్చినమ్మకం! 'కష్టాలు కలకాలం ఉండవనే' సూక్తి జ్ఞాపకానికి వచ్చి మనసులో మెదలిన ధైర్యం ఆశా— నిరాశల మధ్య కొట్టు మిట్టాడు తున్న మస్తిష్కం!

సుమిత్రకు శరీరం నిండా దుప్పటికప్పి, పక్క మీదకు చేరి సిగరెట్టు ముట్టించాడు —అలసటతో నిండిన దగ్గు అతని గుండెల్లోంచి ఉబికి వచ్చింది.

అలసటగా తెల్లవారింది ఆ రాత్రి.

* * *

దాదాపు ఇంకో నెల రోజులు అలాగే తెల్లవారాయి— దిగులుగా, బరువుగా— క్రమక్రమంగా విచ్చుకుంటున్న ఆశ— పెద్దదిగా, మరింత పెద్దదిగా అప్పుడప్పుడూ, ముందు ఏమవుతుందో దేమోనని మనసులో తొంగి చూసే భయం ఇంజక్షన్లు, మదులు — జబ్బు. సుమిత్ర. పాలిపోయిన సుమిత్ర చెక్కిళ్లల్లోకి కొత్త నెత్తురు కన్నులలో వింతకాంతి సుందరం సుమిత్ర బ్రతికింది!

కంటి మీద కునుకు లేకుండా అతను పడిన శ్రమ ఫలించింది

—నవ్వుల పువ్వులు ఇంటినిండా విరజిమ్ముతూ మళ్లీ సుమిత్ర తిరగటం మొదలెట్టింది.. ఇప్పుడు ఆమెది పుంజుకుంటున్న అందం— కోలు కుంటున్న ఆరోగ్యం— దిగులుగా దిగులు ఆ ఇంట్లోంచి బయటికి పోదామా, వద్దా అని ఆలోచి స్తున్న సమయం కొత్త నెత్తురు కొత్త ప్రపంచం సుందరానికి చిగురించిన కొత్త ఆశ!

—బిల్లు చెల్లిస్తూ అన్నాడు డాక్టరుతో

'కృతజ్ఞుడ్ని డాక్టర్! సుమిత్ర బ్రతకదను కున్నాను ఈ పాడు లోకానికి దూరంగా — నా నుంచి దూరంగా వెళ్లిపోతుందనుకున్నాను! చీకటితో నిండిపోయిన నా జీవితానికి వెలుతురు లేదనుకున్నాను కానీ కానీ' ఖంగుఖంగున దగ్గు ఉప్పెనలా వచ్చింది మాట పూర్తిగాకుండానే

డాక్టర్ కంగారు పడ్డాడు!

—అతి కష్టం మీద అణచుకొని. నిస్సహాయంగా డాక్టర్ను చూసాడు

—యాంత్రికంగా సుందరాన్ని పరీక్షించిన నివ్వెర పోయాడు డాక్టర్

'ఏమిటి డాక్టర్?'. బలహీనంగా అడిగాడు సుందరం

'సారీ! మీకు క్షయ!' డాక్టరు నెమ్మదిగా... సాధ్యమైనంత నెమ్మదిగా అన్నాడు! ★

కూలిన గోడలు

19 వ పేజీ తరువాయి

ధర్మాలకేముంది? ఎప్పుడూ మీ మామగారు ఇస్తూనే ఉంటారుగా?"

"అలాగే ఇప్పుడు ఇవ్వటంలేదు మరి"

"చిన్న నిమ్మకాయకే?"

సావిత్రి అందుకుంది— "ఇవ్వాళ నిమ్మకాయి, రేపు దబ్బకాయి ఇక పూళ్లో ఎవళ్లకేది కావలసినా మనమే మహారాజులం అలాగే ఉంది చూస్తే"

కోడళ్ల గడుసుదనానికి సుందరమ్మగారు నిర్ఘాంత పోయింది వాళ్లని ధిక్కరించి మాట్లాడలేని దానిలా ఉండిపోయింది నిమ్మకాయకోసం వచ్చిన మనిషి పరాసరి రాజయ్యగారి దగ్గరకే వెళ్లి ఫిర్యాదు చేశాడు "ఏమర్రా? నిమ్మకాయలు లేవన్నారట?" పొలికేక పెట్టారాయన

భార్యామణి భోధతో విశ్వనాథం లేచి వెళ్లాడు— "నిమ్మకాయలు బజార్లో లేవా?" అన్నాడు తండ్రిని ఉద్దేశించి— రాజయ్యగారు ఆశ్చర్యంగా కొడుకు మొహంలోకి చూశారు— "ఏమిటి విశ్వం? కొత్తగా మాట్లాడుతున్నావు?"

"కాకపోతే ఏమిటి? ఇలా అప్పనంగా ఎన్నాళ్ళు పంచి పెడతాం?"

రాజయ్యగారికేమీ అంతు పట్టలేదు

"మీకేమీ తెలీదునాన్నా! బజార్లో నిమ్మకాయలూ ఉన్నాయి, వీళ్లకు కొనుక్కోగల శక్తి ఉంది అయినా ఇక్కడికే వస్తారు ఏమిటిది?"

కొడుకు అధికారానికి రాజయ్యగారు నిర్ఘాంత పోయారు. కొడుకుతో మరి ఘర్షణ పడటం ఆయన కెంతమాత్రం ఇష్టం లేదు. నెమ్మదిగా వీధి గుమ్మం దగ్గరికి నడిచి నిమ్మకాయకోసం ఎదురు చూస్తున్న మనిషితో— "నిమ్మకాయ బజార్లో కొనుక్కో బాబూ! వెళ్లు" అనేసి గిరున వెనక్కి తిరిగాడు


తండ్రి వెనక విశ్వనాథం— "పోనీ ఈసారి ఇవ్వమంటాను కాని మరెప్పుడూ రావద్దని చెప్పండి" అన్నాడు

రాజయ్యగారు అడ్డంగా తల తాటించాడు— "వద్దు వద్దు విశ్వం! ఇప్పుడే పొమ్మంటే తప్ప కుండా బజార్లో కొనుక్కోవటం నేర్చుకుంటారు. లేకపోతే నిమ్మకాయ పాడేటున్నా మానుకోం టారు" ఆయన కళ్ళ చెమరించబోతే అతి కష్టంమీద తమాయించుకుని వాలు కుర్చీలో కూలబడిపోయారు

కొద్ది రోజులలోనే రాజయ్యగారికి తోట ఉందన్న సంగతి అంతా మర్చిపోయారు రాజయ్యగారి మర ణంతో అప్పుడో రాజయ్యగారికి తోట ఉండేదన్న జ్ఞాపకాలు కూడా మాసిపోయాయి

కాసే పూసే తోట సమ్మె చేసింది రాజయ్య గారి తదనంతరం తోటలో ఒక పిందె వెయ్యలేదు ఒక్క పువ్వు పుయ్యలేదు చెట్లన్నీ మోళ్లై నిలబడ్డాయి

తోటను పునరుద్ధరించే భారం సీతాపతి మీద వేశాడు విశ్వనాథం ఆ రోజు సాయంత్రమే సీతాపతి పిల్లలందర్నీ దగ్గరికి పిల్చాడు—"రేపటినుంచీ మనం తోటపని ప్రారంభించాల్రా!" అన్నాడు క్లుప్తంగా పిల్లలకేమీ అర్థం కాలేదు— మధు అడిగేశాడు.





పంటినొప్పి వలన గణపతి పనికి ఆలస్యమాయెను,



నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 'సారిడన్' నొప్పినుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా, ఉపశమనము కలిగించును. పంటినొప్పి, తలనొప్పి, ఒంటినొప్పి, జ్వరచిహ్నములు మరియు జలుబుకు ఎల్లప్పుడూ. సారిడన్‌ను అందుబాటులో పెట్టుకోండి. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తియైన మోతాదు, పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు చాలును.

ఒకే సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

ఒకే ఒక **సారిడన్** 'రోష్'
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు· వాల్టాస్ లిమిటెడ్

JWT VT 1847 A

"తోట పనేవిటి మామయ్యా?"

సీతాపతి నెమ్మదిగా చెప్పాడు— "మీరు చిన్న పిల్లలప్పుడు మన పెరటి తోట కన్నుల పండువుగా ఉండేదిరా! నాన్న పోయాక దాని గొడవే పట్టించుకో లేదు రేపటినుంచి మళ్లా బాగుచెయ్యటం మొదలు పెడితే కొన్నాళ్ళకి కాస్త దారిలో పడుతుంది"

"అయితే మనం ఏమేం చెయ్యాలి బాబాయ్" ఉత్సాహంగా అడిగాడు మదన్

"మీరంతా రోజూ చీకటితోనే లేస్తార్రా,"

"ఓ అర్ధ రాత్రయినా లేచిపోతాం నాన్నా!" కుతూహల పడ్డాడు కృష్ణుడు

"మీరంతా ప్రతీ రోజూ కష్టపడి పనిచేస్తే ఈ వర్షాకాలం వెళ్లేసరికి చూడండి మనతోట ఎలా ఉంటుందో!— తోటపని మొదలుపెడితే ఎంత సర్దాగా ఉంటుందనుకున్నారేమిటి? చెట్లకన్నిటికీ మొదళ్లు గుల్ల చెయ్యాలి మంచి ఎరువు వేసుకోవాలి చక్కగా ఎరువు మనమే తయారు చేసుకోవాలి"

"ఎలా మామయ్యా ?"

"నే చెప్తాగా ? తర్వాత పుల్లు విరిగిపోయిన కొమ్మలన్నీ కొట్టి పారెయ్యాలి— దక్షిణంవేపున నీళ్లు జల్లి నేల తవ్వాలి అక్కడ కూరపాదులు పెడదాం."

"రాత్రికి వర్షం వస్తుంది మామయ్యా! బాగా మబ్బులు పట్టాయిగా ?" అన్నాడు సూర్యం

"వర్షం వస్తే శ్రమే లేదు నేల తేలిగ్గా తెగుతుంది రాళ్లవీ ఏరి పారేసి విత్తనాలు నాటాలి"

"అవును మామయ్యా! మొక్కలన్నీ పెద్దవై పోతే బోలెడు కూరగాయలు కాస్తాయిగదూ ? నేను జమీందారుగారి తోటలో చూశాను ఆ తోట ఎంత బావుంటుందనీ!"

"మన తోటని కూడా అంత బాగా తయారు చెయ్యాలి మీరు"

మదన్ అడిగాడు—"ఏం విత్తనాలు నాటుదాం బాబాయ్ ?"

"నీకు ఏం కూరలు యిష్టమో చెప్పు!"

"వీడు వంకాయకూర తెగ తింటాడు మామయ్యా ! సత్యన్నారాయణకేమో టమోటాలు బాగా యిష్టం పచ్చివి కూడా తినేస్తాడు"

"మరి నీకు ?"

"నాకు అన్నీ యిష్టమే"

"బాగా యిష్టమయ్యేదే చెబుదూ !"

"కొబ్బరికాయి మా అన్నయ్య చెప్పడుగానీ వాడికి బీరకాయలంటే బాగా యిష్టం"

సీతాపతి నవ్వాడు— "ఒరేయ్ ! కొబ్బరిచెట్లు అన్నీ నువ్వే శ్రద్ధగా చూడాలి"

"నాకు చిలకడదుంపలు యిష్టం నాన్నా !" అడగకుండానే చెప్పాడు కృష్ణుడు

"అవి ఎలా పండుతా యేమిటి ?"

"మనకి శ్రద్ధ ఉంటే అన్నీ పండించ వచ్చురా ! ఈ సంవత్సరానికి దుంపల సంగతి వది లేద్దాం"

కృష్ణుడి మొహం అర్ధణా కాసులా తయారైంది మధుకి జాలివేసింది —"పాపం బావకి ఎలా మామయ్యా ?"

"బజార్లో కొనుక్కుంటాం కదురా ! ఏం నీకు కోపం వచ్చిందా ?" సీతాపతి కొడుకుని బుజ్జగించాడు

"మరి పూలమొక్కలన్నీ ఎండిపోయాయికదూ

కూలిన గోడలు

బాబాయ్ ?"

"పువ్వు లెందుకు నాన్నా ? మనం పెట్టుకోంగా ?"

"చిన్నత్త, పెద్దత్త, సుధా, సుశీలా వాళ్లంతా లేరేమిటి ?"

"అసలు అన్నిటికన్నా ముందు పూల మొక్కల పనే చూడాలర్రా ! గులాబిచెట్లు ఎండిపోతున్నాయి. మల్లె మొక్కలన్నీ మరుగుజ్జువాటిలా తయారయ్యాయి"

"ఆకు దూసెయ్యాలి మామయ్యా ! నాకు తెలుసు"

"అవును ఆకు దూస్తే బాగా ఎదుగుతాయి"

"మామయ్యా ! అక్కడ జమీందారుగారి తోటలో తెల్ల గులాబీలు ఎంతో చక్కగా ఉంటాయి అలాంటి మొక్కలు మనమూ వేద్దామా ?"

"తెల్ల గులాబీ మనకు ఉండనే ఉందిరా ! సపోటా చెట్లకి వెనకవేపు మడిలో అన్నీ తెల్ల గులాబీలే తోటంతా ఎందుకో పాడైపోయింది. రోజూ ఉదయం, సాయంత్రం మీరంతా ఒళ్లు వంచి పనిచేశారంటే మనకు కాయలూ, పళ్లూ, పువ్వులూ కొల్లలే కదూ ?" — పిల్లలందరూ ఉత్సాహంతో గంతులేశారు "ఎప్పుడు లేపినా లేచిపోతాం"

"అసలు నాకు నిద్రే పట్టదు"

"నేను గునపంతో బాగా తవ్వగలను"

"బాబాయి ఏపని చెప్పినా చేసిపారేస్తాను"

ఆ క్షణాన్న వదిలేత్తే తోటంతా తవ్విపారేశేలా ఉన్నారు పిల్లలు మధూకైతే ఆ రాత్రి నిద్ర పట్టలేదు పట్టిన కాసేపూ తోటలో చెట్ల మీద గంతులేస్తూనే ఉన్నాడు—మధుకి చక్కటి కల కూడా వచ్చింది తోటంతా అచ్చం పద్మావతీ వాళ్ల తోటలాగే ఉంది —తను దర్జాగా పళ్లు కోసి స్నేహితు లందరికీ పంచిపెట్టేస్తున్నాడు పువ్వులు తీసికెళ్లి కనపడిన ఆడవాళ్లందరికీ యిచ్చేస్తున్నాడు సుధ కూడా తన పక్కనే ఉంది—"ఇదిగో సుధా ! నీకు ఈ పువ్వు" అంటూ నాగరం వంటి తెల్ల గులాబీ యిచ్చాడు సుధ నవ్వింది

మధుకి చల్లటి గాలికొట్టి మెలుకువ వచ్చింది మండువాలోంచి వర్షం దబదబా పడుతోంది

"నిజంగా వాన వచ్చేసిందే !" అనుకొంటూ అమ్మమ్మ వంచె కప్పుకొని చూస్తూ పడుకున్నాడు. మదనగోపాలం గుర్రు కొడుతున్నాడు. సత్తిగాడూ, కిష్టిగాడూ ఖద్దరు దుప్పట్లో ఉండల్లా చుట్టుకు పడుకున్నారు మధుకి ఎంత కళ్లు మూసుకున్నా నిద్ర రాలేదు దొడ్లోంచి కోడి కూత వినిపించింది కప్పుకున్న వంచె విసిరి పారేసి లేచి కూర్చున్నాడు నెమ్మదిగా చిన్నత్త గది ముందుకు వెళ్లి నించున్నాడు "బొత్తిగా చీకటిగా ఉంది అత్త తిడుతుందేమో !"— పిల్లిలా వెనక్కి తిరిగి అమ్మమ్మ పక్కలో దూరి పోయాడు

"లేవవేంరా ? అసలు నిద్రే పోనన్నావ్ ?" మదనుడు రెక్క పట్టుకు ఊపి లేవదీసాడు. మధు కళ్లు నులుముకొని చూశాడు—తెలతెలవారుతోంది అమ్మమ్మ మజ్జిగ చేస్తూన్న చప్పుడు వినిపిస్తోంది సన్న సన్నగా తుంపర్లు పడుతూనే ఉన్నాయి ఈదురుగాలి వీస్తూ చలిచలిగా ఉంది.

"మరి మామయ్య ఏడి ?"

"ఇంకా లేవలేదు గుమ్మం దగ్గరికి వెళ్లి నువ్వు పిలు లేస్తాడు"

మధు తలుపులమీద కొడుతూ— "మామయ్యా తెల్లారిపోతోంది తోటపని చేద్దాం అన్నావుగా ?" అన్నాడు గట్టిగా

మెలుకువగానే పడుకునిఉన్న సీతాపతి బిగ్గ కంగా ఒత్తిగిలాడు—"మీ రందరూ లేవండ్రా ! నే నెంతసేపు ? వచ్చేస్తాను"

మధు హుషారుగా మంచాలకేసి పరుగెత్తాడు

"ఒరేయ్ ! లేవవేంరా ?" దుప్పటి లాగటంతోనే సత్యన్నారాయణ లేచిపోయాడు— మధు హడావుడికి సూర్యం లేచి పక్కసర్ది కూర్చున్నాడు జారిన దుప్పటి నెమ్మదిగా పైకి లాక్కోబోతున్న కృష్ణుణ్ణి కనిపెట్టి గట్టిగా అరిచాడు మధు— "అమ్మ దొంగా లేవకుండా ఇంకా పడుకొంటున్నావా ?"

కృష్ణుడు విన్పించుకోకుండా ముసుగు తన్నాడు చిలకడ దుంపలు వెయ్యటం నీలుకాదన్నప్పుడే వాడిలో ఉత్సాహ మంతా చచ్చిపోయింది

"లేవవేంరా ? మళ్లా పడుకున్నావ్ ?"

కృష్ణుడు ముసుగులోంచే జవాబిచ్చాడు— "నేను రాను నా చిలకడ దుంపలు కాస్తాయా ఏమిటి ?"

"అయితే ? మరి నువ్వు ఇంకేమీ తినవా ?"

"నాకేం అక్కర్లేదు"

"నీ మాటలన్నీ ఉత్తదేగాని లేవరా ?" మళ్లా





కేశవర్ధని



వాడి నల్లని, నిడుపు వెంట్రుకలను
పెంచుకోండి

కేశవర్ధని ప్రొడక్ట్స్,
జైల్ రోడ్, కోయంబత్తూరు-1

ఉభయ గోదావరి, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు
మెస్సర్స్ ఓమ్ ఏజన్సీస్, 45, మహాత్మా గాంధీ రోడ్, సికిందరాబాద్.

వాస్తవిక కథ

విజయనగరం
5—5—1963

ప్రియమైన రఘు,

నాన్న వ్రాసిన ఉత్తరం నిన్ననే చేరింది చాల బాధపడ్డారు నీవు వేళకు ఇంటికి రావటం మానేశావని చెప్పి సినిమాలకు వెళతావట ప్రొద్దెక్కిన తరువాత కాని నిద్ర లేవ వట అమ్మా నాన్నలపై ఏమాత్రం గౌరవం లేదట మాడు రఘు, నీవు పెద్దవాడివి ఒకప్పుడు డాక్టర్, ఇంజనీర్ కావాలని, విదేశాలకు వెళ్లిరావాలని ఎన్నో చెప్పేవాడివి ఇప్పుడు ఇలా ఎందుకు మారిపోయావో అర్థం కావటంలేదు డబ్బు దుబారా చేసి, మంచి వేషం వేసుకొని, వేళకు తిండి, నిద్ర లేక ఆరోగ్యం, అర్థం, విలువైన కాలాన్ని వృధా చేసుకుంటే ఉన్నతి ఎలా ? తల్లిదండ్రుల గతి ఏమిటి ? ఆలోచించు కాలం గడిచిన తర్వాత, వయస్సు మళ్ళిన తరువాత, డబ్బంతా కరిగిపోయిన తర్వాత, తల్లిదండ్రులు దిక్కులేని వారైన తరువాత ఆలోచించి, పశ్చాత్తాపపడి ప్రయోజనం ఏమిటి ? ఇప్పుడే ఒక్కసారి ఆలోచించు నీకు నచ్చితే నాది ఒక సలహా నీవు గుంటూరు వెళ్లి రవి ట్యుటోరియల్ కాలేజీలో, హాస్టలులోను చేరు ఇక్కడ మా యింటి ప్రక్కన యున్నవారబ్బాయి నీలాగే తిరుగుతుంటే అక్కడికి వెళ్లి ఒక్క ఏడాదిలోనే మెట్రిక్ పాసయినాడు కనుక నువుగూడా అలాగే చేయగలవని ఆశిస్తున్నాను

ఇట్లు,
నీ, అక్క

వివేకపురం,
20—5—1964

ప్రియమైన సోదరికి,

నమస్కారములు అంతా కులాసాగా యున్నాము నీ సలహా ఎంత అమూల్యమైనదో, అనుభవంలో గ్రహించాను 'రవి' లో చేరిన మొదట్లో ఏదో కష్టమనిపించింది ఎందుకో తెలిసేదికాదు ఏపని చేసినా మా మాస్టర్లేమనుకుంటారో అనే బాధ వారు మాత్రం ఏమనేవారు కాదు వ్యక్తి స్వాతంత్ర్యం, ఆత్మగౌరవం అంటే చెప్పకుండా నేర్చుకున్నాను అక్కడి వాతావరణం అటువంటిది ప్రతి నెలా పెట్టిన పరీక్షలలోని మార్కుల పట్టిక నీకందే యుంటుంది దానినిబట్టి నీవు నా విద్యాభివృద్ధిని గ్రహించియుండవచ్చు అందుకు అక్కడి అధ్యాపకుల సామర్థ్యం, లాబొరేటరీ వసతులు, క్రమశిక్షణే కారణమని వేరే చెప్ప నక్కరలేదు నన్ను చూసిన తర్వాత, మన గ్రామంలోనివారెందరో చేరాలనుకొంటున్నారు రిజల్ట్సు వచ్చిన తర్వాత గుంటూరు వెళ్లి మా స్నేహితులను, అధ్యాపకులను కలుసుకున్నాను గుంటూరు వెళ్లిన తరువాత రవి ట్యుటోరియల్ కాలేజీకి వెళ్లకుండా రావటం ఎలా ? దీనంతకూ కారణం నీ సలహాయే గదా ! నమస్కారం అక్కా,

ఇట్లు,
తమ్ముడు

కూలిన గోడలు

దుప్పటి లాగి పారేశాడు మధు

కృష్ణుడు ఒక్క పొలికేక వేశాడు— "అమ్మా! వీడు చూడమ్మా ! నన్ను పడుకోనివ్వటంలేదు"

గుమ్మంలో నిలబడిన సీతాపతి— "ఇంకా పడుకోవటం ఏమిట్రా ? అందరూ లేశారు. నువ్వూలే" అన్నాడు చావిట్లోకొస్తూ

కొడుకు ఫిర్యాదు విన్న సావిత్రి పొయ్యి దగ్గిర ఉండి అంది— "వాడికసలే రొంపగా ఉంది. వర్షంలో తడుస్తూ ఏం పనిచేస్తాడు ? కావాలంటే సాయంత్రం వస్తాడు ఇప్పుడు వాణ్ణి పడుకోనివ్వండి"

దొడ్లోకి వెళ్తూ మరదలి మాటలు విన్న విశ్వనాథం వెనక్కి తిరిగి చావిట్లోకి నాలుగడుగులు వేశాడు— "పోనీ వాణ్ణి లేపకండి !"

"ఉత్తది మామయ్యా ! వాడికి రొంపాలేదు. ఏమీ లేదు పూరికినే పడుకున్నాడు" ధైర్యంగా అనేశాడు మధు

"నోరు మూసుకు నువ్వు వెళ్ళవోయ్ వాడే వస్తాడు సాయంత్రం" విశ్వనాథం దొడ్డివేపు వెళ్లిపోయాడు

మధు పళ్లు నూరుకున్నాడు— "కిష్టిగాడెందుకు రాడు ? దర్జాగా పడుకుంటాడా ? అయితే మనం కూడా వెళ్లద్దురా గోపాలం" అన్నాడుకసిగా.

"వాడు సాయంత్రం వస్తాడటగా ?"

"మనమూ సాయంత్రమే వెళ్దాంలే"

"పెదనాన్న తిడతాడురా !"

సూర్యం విన్నిచిన్ని గునపాలూ పారలూ మోసుకు వచ్చాడు వాటిని చూస్తూనే మధుకి సరదా వేసింది

"పోనీ రండ్రా ! మనమే పోదాం— దొంగ కిష్టిగాడు చూడు ఎత్తువేసి పడుకున్నాడు"

తీరా బయల్దేరబోయేటప్పటికి పార్వతి రానేవచ్చింది

"— ఒరే ! సత్యం ! నువ్వెక్కడికిరా ? అసలే అర్భకం వెధవ్వి నువ్వేం పని చేస్తావురా ?" అంది పిల్లిగా జారుకోవాలని ప్రయత్నిస్తున్న సత్యన్నారాయణ గతుక్కుమన్నాడు రాత్రి పార్వతి వాడికి చెప్పనే చెప్పింది పనీగినీ ఏమీ ముట్టుకోవద్దని— అది వాడికేం నచ్చలేదు చక్కగా అందరితో కలిసి, తోటలో మట్టిలో మొక్కల పని చెయ్యాలని మహా సరదాగా ఉంది అందుకే తను వెళ్తున్నట్టు పిన్ని గ్రహించుతుందేమోనని లేచింది మొదలు మవునవ్రతం సాగిస్తూ నించున్నాడు. తీరా బయల్దేరబోయే ముందే పిన్ని ఆటంక పెడితే వాడికి ఏడుపు వచ్చినంత పనైంది

"ఫర్వాలేదు పిన్నీ ! నేనూ వెళ్తాను" సత్తిగాడు పార్వతి ఒప్పుకోలేదు— "ఒద్దు బాబూ ! ఏం చెయ్యో కాలో విరగొట్టుకుంటే మీ అమ్మ నాకు బడి దేవుళ్లాడుతుంది చదువుకుంటాడని పంపింది గానీ, మాకు చాకిరీ చెయ్యమనా ఏమిటి ?"

సత్యన్నారాయణ కర్రలా బిగిసి నిలబడిపోయాడు

"సరే ! పదండి." అంటూ సూర్యం బయల్దేరటంతో మధు గట్టిగా అన్నాడు— "పదరా గోపాలం ! అన్నయ్యా నువ్వూ నేనూ చాలమా ? ఈ దొంగవెధవలు అసలు రానేవద్దు"

సత్యన్నారాయణ బాధగా చూశాడు

కిష్టిగాడు దుప్పటి కదపలేదు (సశేషం)

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వేళ్లు సొతుకుపోయి; పాదము నేలపై బెట్టలేక రాళ్లు తగిలిన త్రుళ్ళిపడు వారు పైపూతగా వాడిన వెళతో సహా మాయంచేయగల సంజీవి. వెల పోస్టు ఖర్చులతో రు. 4–25 న. పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1-50

దాంపత్య రహస్యములు ... రు. 3-00

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.

3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1.



స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

విజయవాడ సికిందరాబాదు మధుర బరహంపురం బెంగుళూరు

మీ కృషియే దేశానికి సౌభాగ్యం
మీ పొదుపే రక్షణనిధికి మదుపు



మీ పాపకు సక్రమంగా

గ్రైమిక్స్ యివ్వండి

అతడు ఆరోగ్యంగా ఆనందంగా వుండేలా చూడండి

గ్రైమిక్స్ మీ పాప అవసరాలను దృష్టిలో పెట్టుకుని సున్నితమైన అతడి జీర్ణకోశాన్ని సరిగా వుంచుటకు, వాతము, శూలనొప్పి, అజీర్ణ వ్యాధులనుండి త్వరగా ఉపశమనము కలిగించుటకు ప్రత్యేకముగా తయారు చేయబడినది. పాలపళ్ల రోజుల్లోను, చనుపాలు మాన్పించే రోజుల్లోను కూడా మీ పాపను గ్రైమిక్స్ చిరునవ్వుతో ఉల్లాసంగా ఉంచుతుంది.

జ్ఞాపకముంచుకోండి — మీ పాప ఆరోగ్యం కొరకు సక్రమంగా గ్రైమిక్స్ యివ్వండి

గ్రైమిక్స్

బూట్స్ (Boots) వారిచే తయారుచేయబడింది మరియు లక్షలాది తల్లులచే నమ్మబడింది

మాతృమూర్తిలా లాలించి పితృసమానుడై



మోతీలాల్ గారనే లాయర్ గారి యింట 1889 నవంబర్ 14న ఈ బాలభాను డుదయించాడు.



స్వాతంత్ర్య సమర యోధుడు, స్వతంత్ర భారత సౌభాగ్యరథ సారథి చిన్నప్పుడు సైకిల్ తొక్కుతున్నప్పుడు. . .



'పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది' దేశరక్షణకై పుట్టి పెద్దవాడైన యీ బాలుడు ప్రపంచాని కిచ్చినది శాంతిశిక్షణ!



మోతీలాల్ స్వరూపరాణి దంపతులు కాశ్మీర్ బ్రాహ్మణ వంశస్థులు.
తన హృదిలో ప్రపంచానికే చోటు చేసిన జవహర్ బాలునిగా తల్లి ఒడిలో.



వైభవంగా 'జవహర్' కి ఉపనయనం చేశారు.

పాలించిన నవభారత నిర్మాత జవహర్‌లాల్



చెల్లెలు విజయలక్ష్మిలో చిన్నప్పుడు. పదకొండో ఏటనించీ ఇంగ్లాండులోనే చిన్న బడి, పెద్ద బడి అన్నీ చదువుకుని 21 వ ఏట బారిష్టర్‌గా తిరిగి వచ్చాడు. "కాని అతను పూర్తిగా భారతీయుడు" భారత దేశమే అతడు. 14 సం. లు జైల్లోను, 17 సం. లు భారత ప్రధానిగాను, 50 సం లు భారతమాత ఉత్తమ పుత్రునిగాను అతను తన సుఖ స్వార్థాలను త్యాగం చేశాడు!

*

మోతీలాల్‌కన్నా గొప్పవాడైనాడు కొడుకు జవహర్‌లాల్. విలాయతీ దుస్తులాయన 1920లో పూర్తిగా మానేశాడు. 1921 డిసెంబర్‌లో గాంధిజీ యొక్క తొలి సత్యాగ్రహోద్యమంలోనే ఆయన అరెస్టయ్యాడు!



మోతీలాల్ నెహ్రూ మరణించిన కొంతకాలం తర్వాత జవహర్‌లాల్‌కి ఒక ఉత్తరం వచ్చింది. కవరుమీద దస్తూరి తండ్రిదిగా గుర్తించిన జవహర్‌లాల్ నెహ్రూ ఆశ్చర్యంతో దానిని చింపి చూశాడు, అది **28-2-1926** న మోతీలాల్ వ్రాసిన ఉత్తరం. **1931** చివరిలో జవహర్‌లాల్‌కి అందింది. భార్య కమలతో యూరప్ ప్రయాణమవుతున్న కొడుకుకి స్టీమర్ కంపెనీ 'కేరాఫ్'గా వ్రాశాడు మోతీలాల్. ఎక్కడెక్కడికో ప్రయాణంచేసి 5 సంవత్సరాల తర్వాత అందింది ఆ లేఖ............

(స్వీయచరిత్రనుంచి.)



"నిర్మలమయిన దృష్టి ... కల ప్రపంచనాయకుడు...."

—పట్టాభి.

17 సం. ల 'కమల'ను ఢిల్లీలోనే నెహ్రూకిచ్చి 1916 లో వివాహం వైభవంగా చేశారు. ఆదర్శ దంపతులతో సగర్వంగా కూచున్న నెహ్రూగారి తల్లిదండ్రులు.

"..ఆమెని (కమలా నెహ్రూని) అరెస్టు చేసినప్పుడు ఒక విలేఖరి సందేశం కోసం అడిగాడు, గబుక్కున, ఇంచుమించు అనాలోచితంగా, ఆమె ఒక చిన్న సందేశం ఇచ్చింది— ఈ సందేశం ఆమె స్వభావాన్ని సూచిస్తుంది 'నా భర్త అడుగుజాడల్లో అనుసరించగలిగినందుకు చెప్పలేనంత ఆనందంగా, గర్వంగా ఉంది...' ఇంకొంచెం ఆలోచించి ఉంటే ఆమె ఇలా అనేదికాదేమో, ఎందుకంటే ఆమె పురుషుని నియంతృత్వం నుంచి స్త్రీల హక్కులు సంరక్షిస్తున్నాననుకుంటుంది. కాని ఆక్షణంలో హైందవసతి గుణమే పైకి వచ్చింది—పురుషుని నియంతృత్వం సంగతి మరిచిపోయింది."

(జవహర్‌లాల్ నెహ్రూ స్వీయచరిత్ర.)



1936 లో అతని హృదయాన్ని శాశ్వతంగా గాయంచేసి కనుమూసిన సతీమణి 1917 లోనే ప్రియదర్శిని ఇందిరను అతనికి ప్రసాదించింది.



శ్రీనెహ్రూ కుమార్తె 'ఇందిర'కు రాసిన ఉత్తరాలేసాహిత్యంలో ఒక మంచిస్థానం పొందాయి. ఆమెతో విదేశాలలో యిలా పర్యటించాడు చాచా నెహ్రూ.

"మహాత్మాగాంధీ పండిట్ నెహ్రూని తమ వారసుడుగా ఎన్నుకున్నారు; సరి అయిన వ్యక్తినే ఎన్నుకున్నారని (మనం మన కృతజ్ఞతలు) అర్పించుకొనాలి."

—సర్దార్ పటేల్: (1948)



గాంధీజీ వారసుడు నవభారత నిర్మాత ప్రపంచ శాంతిజ్యోతి అంతర్జాతీయ - సత్సంబంధాల సూత్రధారి రాట్నధారి అయిన అమరజీవి నెహ్రూజీ గాంధీజీ తరాన్ని చరిత్రలో మహా అధ్యాయంగాశాశ్వతంచేశాడు.



భారత భాగ్యవిధాతతో భారత భాగ్యనిర్మాత
ఒక కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ జవహర్‌లాల్‌లు.



1947 లో స్వతంత్రం వచ్చిన భారత దేశో వికీ— ప్రగతికీ— ప్రధాని ఐనాడు. ప్రపంచానికి ఒక సందేశమై ప్రజలకు ఏకైక నేతయై ప్రకాశించాడు. 'ప్రధాని'కి వ్యతిరేకులున్నారు. భారత్‌కు 'చైనా పాక్‌లు'న్నాయిగాని నెహ్రూజీకి అందరూమిత్రులే. ఆయన ప్రపంచమిత్రుడు...




'ఉక్కు—మనిషి' శ్రీ పటేల్‌తో శ్రీ నెహ్రూ

"కార్య నిర్వహణలో తల వంచని బలశాలి... వల్లభ్ భాయ్ ... ..."

—(స్వీయ చరిత్రలో జవహర్‌లాల్.)

రష్యా ప్రధానితో శాంతి కపోతాలను భవిష్యత్ ప్రపంచాని కని ఎగురవేస్తూ ... ప్రాక్పశ్చిమ దేశాల సత్సంబంధాలకు ఉత్తమ కృషిచేసిన శాంతి కాముకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.





ఆ యిద్దరూ తూర్పు పడమరల కధిపతులు. శాంతిపథ రథసారథులు దేన్ని చూస్తున్నారు? ప్రపంచ ప్రజల మనుగడను — వాళ్ళ భవిష్యత్‌ను — కాని ప్రపంచ దురదృష్టం ఎంతని చెప్పగలం? ఆ యిద్దర్నీ యీ అత్యవసర సమయంలో దూరం చేసుకున్నది.

మేనెల 27 వ తేదీన ప్రపంచనాయకుని అంతిమయాత్ర



ఎక్కడున్నాడా చైతన్యమూర్తి? శూన్యంగా చుట్టూచూసె కోట్లకొలది
భారతీయుల హృదయాల్లోనే ఆ చైతన్యమూర్తి ఉనికి!

పొదుపులోనే భద్రత మందిది
మీదీ, మీ దేశానిదీ కూడా!

ఉత్తమ చికిత్స



ఏ కారణముల చేతనైనా ధాతునష్టం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 నయాపైసల స్టాంపుతో సంప్రదించండి:

డా. ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F-U. (Ceylon)

సెక్సు స్పెషలిస్టు,

నాగేశ్వరరావు పంతులు రోడ్, పూర్ణాపిక్చర్సువద్ద, గాంధినగరం, విజయవాడ-3

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిశ్రమ బి. పి., మెగ్నీసియా మాగ్మ యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు కూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి విశ్వాసనీయతను గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటముగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రై॥లి॥

రిజిస్టర్డ్ ఆఫీసు : మర్కెంటైల్ బిల్డింగ్సు, లాల్‌బజారు, కలకత్తా-1

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

ఓజోటోన్

మకరధ్వజ చేరినది

నీరసము, బలహీనత, ధాతునష్టము, సుఖవ్యాధులచేతను, దీర్ఘవ్యాధులచేతను శరీరము కృశించుట, రక్తహీనత, దగ్గు, పాలుమాలిక, రక్తపోటు, మతిస్థిమితము లేకుండుట హరించి బలము, రక్తవృద్ధి, ధాతుపుష్టి, జీర్ణశక్తి కలిగించు శాస్త్రీయ ఆయుర్వేద రసాయనము

8 ఔన్సుల సీసా రు. 6-50 పోస్టేజి రు 2/-

చరకాశ్రమం ఫార్మసి (ఫోన్:-240)

తాలూకా ఆఫీసు ఎదుట విజయవాడ-3.

RATNAM'S N-OIL

(పై పూతకు మాత్రమే)

అంగనరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయిపూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ 10/-లు వి. పి. 1-50. కావలసినవారు ఎడ్రస్సు పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ. 25-00 లు వి. పి. రూ. 2-00.

డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)

ఫలకపేట బిల్డింగ్, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

ది సివిల్ ఇంజనీరింగు కాలేజీ

స్థాపితము : 1955

మచిలీపట్టణము (రిజిస్టర్డు)

A M I.E., పరీక్షలకు దేశమున కెంతయు పేర్వడసిన శిక్షణాకేంద్రము

A.M.I.E స్టూడెంటుషిప్పు, సెక్షను ఎ. సెక్షను బి, సివిల్, మెకానికల్ కోర్సులకు పగటి కాలేజీ. గవర్నమెంటుచే బి.ఇ., డిగ్రీకి సమంగా గుర్తింపబడి, ప్యాసైనవారికి నెలకు రు 325/- అంతకు మించిన జీతముపై ఉద్యోగాలు లభ్యమగుచున్నవి.

P. U. C, H. S. C, B Sc., (ప్యాసు అయినవారు, చదివినవారు) ప్రవేశార్హులు. బహు ప్రావీణ్యముగల అధ్యాపక బృందము—ప్యాసులు, అత్యధిక శాతము; హాస్టలు వసతిగలదు. పునఃప్రారంభం 22-6-64 ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు, ప్రిన్సిపాలుకు రు. 1. 25 లు పంపవలెను.

ఎన్ టి జ్ఞానప్రకాశం M E, A.M.I.E.

తరచుగా మూత్రవిసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈ వ్యాధి, తన బంధంలో చిక్కినవారిని ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో, శారీరక, మానసిక శ్రమలకు ఋచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో ఈ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, ఆకలి, గొంతు, నోరు ఎండుట, దురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళనొప్పులు, కంటిపొరలు క్షయు, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు ఎన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమ బాధలనుండి నివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్య విధానం ప్రకారం అమూల్య ఔషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహము, మూత్రంలో చక్కెర తగ్గి పలుమారు మూత్ర విసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలా భాగము నివారణ యగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా, సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యములేదు. నిరాహారముతోనుండే అవసరంలేదు. రోగులు పుష్టి కరమైన ఆహారము తినేందు_ ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహార పదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినవారికి ఉచితముగా పంపబడును. 50 బిళ్ళల ఖరీదు రు. 8—75 న. పై. మాత్రమే. పోస్టేజి నిమిత్తం రు. 1—20 న. పై. అదనం. (ఒకేసారి ండు) అంతకుపైగా సీసాలు తీసికొన్నచో పోస్టేజి ఉచితం.

VENUS LABORATORIES (PWA)
P.O. BOX 587, CALCUTTA-1

ఆనందం కావాలా?

అద్భుత హాస్యకధలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకదలున్నగొప్పపుస్తకం వెల రూ3 50
చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు వివిద మందులు, ఎన్నోరకాలు, సులభంగాచేసే మార్గాలు రూ3 50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ3·50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాబాలతో దనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6 00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి పి పోష్టులో పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర.

పుస్తకములు


5 పుస్తకముల సెట్టు రు. 3-50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్‌రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆశనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

PRADEEP BOOK DEPOT,
(ASPM) 26, Aligarh (U.P.)

ఏర్ కింగ్ ట్రాన్‌సిస్టర్

జపాన్‌లోతయారైన పాకెట్ రేడియో పెద్దరేడియో వలె పనిచేయును. అన్ని ట్రాన్‌సిస్టర్లు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీగలవి జపానులోతయారైనవి.



మీరు కోరిన చోట సంగీతం, వార్తలు వినవచ్చును. స్థానికంగా ప్రపంచంలోని ప్రతి స్టేషను వినవచ్చు. వినుటకు సిద్ధంగా పంపబడును. టార్చిసెల్‌తో పనిచేయును అనువైనది అందమైనది. తేలికైనది. సోపుకేసువలెచిన్నది 3 సం|| గ్యారంటీ డీలక్స్‌రకంవెం. Am55ధర రు. 45/50 VPPచార్జీలు రు 4/—రేడియో తోలుకేసురు 5/—

ADD · INDUSCO (APT-49)
P. O. Box 1858-DELHI-6.

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!


పెరిగే
పిల్లలకు
కావాలి

KALZANA



GRKD 61

మీ వ్రాతకు ప్రత్యేకత నిచ్చుటకు
కృష్ణవేణి
"సూపర్-ట్రయో"



హోల్ సెల్లింగ్ ఏజంట్లు:
నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్
292, టి. హెచ్ రోడ్, మద్రాసు-21
ఫోన్: 51569



పండుగలలో
మరియు
ఉత్సవ సందర్భములలో
బెంగాల్ కెమికల్స్
రోజ్ వాటర్
ఉపయోగించండి.

Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Stree
Madras-1. Phone: 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



నటి వాసంతి

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



అందమైన ముఖ వర్చస్సునకు
ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

టాల్కమ్ పౌడరు

CRITERION RP 331